WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, ఏప్రిల్ 22, 2024 | సంపుటి - 20 | సంచిక 221 | వెల - 6 | పేజీలు - 12

Mahabubnagar. Rangareddy, Medak, Adilabad, Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal

## చరిష్మా చెలిమెలదే

### పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన ఏకైక మహిళ

**తెదేపా నుంచి పోటీ చేసి రెండుసార్లు విజయం**

**62 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇతర మహిళలకు దక్కని అవకాశం**



**గోదావరి, మానేరు నదులు. దట్టమైన అడవులు, ఎన్టీపీసీ వెలుగులు, బొగ్గునిక్షేపాలకు నిలయం. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు.. ఇలా ప్రత్యేకతలతో నిలిచిన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో మహిళా చైతన్యం వెనుకబడింది. 62 ఏళ్ల రాజకీయ చరిత్రలో 15 సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఒకే మహిళ మూడు సార్లు పోటీలో నిలిచింది. రెండుసార్లు విజయం సాధించింది. పెద్దపల్లి.ఎస్సీ రిజర్వుడ్ స్థానం కాగా ఇక్కడ సుగుణ కుమారి తప్ప ఇతర మహిళలకు పోటీ చేసే అవకాశం దక్కలేదు. పోటీ చేసేందుకు స్థానికులు, స్థానికేతర అభ్యర్థులు కూడా పోటీకి ఆసక్తి చూపలేదు. ప్రధాన పార్టీలు పురుషులకే అవకాశాలు ఇస్తూ వస్తున్నాయి.**

పెద్దపల్లి ప్రతినిధి (నినాదం న్యూస్) :

పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు మరోసారి ఎన్నిక జరగబోతుంది. కాగా 1998 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున చెలిమెల సుగుణ కుమారి తొలిసారి బరిలో నిలిచింది. వృత్తిరీత్యా వైద్యురాలైన సుగుణ కుమారి తెలుగు దేశం పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తొలి పోరులోనే కాకాలు తీరిన కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి పై సంచలన విజయం సాధించారు. అలాగే 1999లో మళ్లీ పోటీలో నిలిచిన సుగుణ కుమారి రెండోసారి వెంకట్ స్వామి పై గెలుపొందారు. 2004 లో మూడోసారి మాత్రం కాకా చేతిలో ఓడిపోయారు. తర్వాత మెల్ల మెల్లగా రాజకీయాలకు దూరమై వైద్య వృత్తిలో నిమగ్నమయ్యారు. సుదీర్ఘకాలం రాజకీయాలకు దూరంగా ఉన్న సుగుణ కుమారి ఈసారి ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపి కాంగ్రెస్ టికెట్ ఆశించారు. దరఖాస్తు కూడా చేసుకున్నారు. మిగతా 2లో

## కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం



### కార్మికుల కోసం పోరాడే యూనియన్ ఐఎన్‌టియుసి మాత్రమే.

### రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు

గోదావరిఖని ఏప్రిల్ 21(నినాదం న్యూస్):

సింగరేణికార్మికుల సొంతింటికల ఖచ్చితంగా నెరవేరుస్తామని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖనిలో నిర్వహించిన పెద్దపల్లి పార్లమెంట్ సన్నాహక సభకు ఆయన ముఖ్యాతిధిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ఇతర అతిథులగా హాజరైన ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ , నగర మేయర్ భంగి అనిల్ కుమార్ లు మాట్లాడుతూ కోల్ బెల్ట్ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక లోకం టిఆర్ఎస్‌కి బుద్ధి చెప్పి 2లో..

# చిట్టీల పెద్దసారు..

# లెవలే వేరు

### కానుక ఇస్తే తప్ప పానుపు దిగడు

### ఈ రామరాజు లంచాల రాజు

### విలాసాలకు రారాజు

### ప్రతి రోజూ హాజరు

### ఆఫీసుకు మాత్రం రారు

### ఆయన సీట్లో డూప్ సార్

### బిల్డింగ్ పైన స్విమ్మింగ్ పూల్

### ఆదిలాబాద్ చిట్స్ రిజిస్ట్రార్ లీలలు

**రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించే శాఖలో అదొక ముఖ్య శాఖ. ఆ శాఖలో చిట్ ఫండ్స్ రిజిస్ట్రార్ గా ఉద్యోగం వెలగబెడుతున్న ఓ ఉన్నతాధికారి లీలలు ఒక్కొక్కటి బయటకు వస్తుంటే నోరెళ్లపెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఆఫీసుకే రాకుండా రోజు హాజరు వేసుకుంటాడు. అధునాతన భవంతిలో శేషశయన తల్పం పై సేద తీరుతూ కానుకలు వచ్చాయని చెబితే గాని ఆ పానుపు దిగని ఘనుడాయన. ఏకంగా ఉమ్మడి జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో తనకుర్చీలో మరో వ్యక్తిని తన డూపుగా కూర్చోబెట్టి విధులు చేయిస్తున్న ఘనపాటి ఆయన. ఇంత జరుగుతున్నా జిల్లా ఉన్నతాధికారులకు తెలియడం లేదట. నినాదం అన్వేషణలో నిజాలన్నీ బయటికి వస్తున్నాయి. ప్రశ్నించిన వాళ్లను డబ్బులతో కొనగలిగే స్థితిలో ఉండి, అవసరమైతే ఉద్యోగం ఊడబెరికినా సరే నాకు పోయేదేమీ లేదు అనే స్థాయిలో పాతుకు పోయాడాయన. శ్రీరామరాజు అని పిలవబడే ఉమ్మడి జిల్లా చిట్స్ రిజిస్ట్రార్ వ్యవహారంపై నినాదం ప్రత్యేక కథనం.**



**నిబంధనలు ఇవీ..**

చిట్‌ఫండ్ సంస్థలు చందాదారులకు పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వానికి ప్రతి చిట్ ఫండ్ సంస్థ లావాదేవీలు తెలిసేలా చందాదారుల భద్రత దృష్ట్యా, ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేలా (టీ - చిట్స్) ఆన్ లైన్ వ్యవస్థను రూపొందించింది . (టీ - చిట్స్) లో ప్రతి చిట్స్ సంస్థ ప్రతి నెల మినట్స్ నమోదు చేయాల్సి ఉంటుంది . నమోదు చేసిన వివరాలు సరి చూడాల్సిన భాద్యత చిట్స్ సబ్ రిజిస్ట్రార్ ల పని . కానీ కొందరు చిట్స్ సబ్ రిజిస్ట్రార్ లకు (టీ - చిట్స్) కాసుల వర్షం కురిపిస్తుంది . టీ చిట్స్ లోని నిబంధనలు సాకుగా వాడుకొని అనుమతుల కొరకు చిట్స్ సంస్థల నుండి భారీగా కాసులు దండుకుంటున్నారు.

**సల్ల నరేష్, ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, (నినాదం న్యూస్) :**

సాక్షాత్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం లో నకిలీ సబ్ రిజిస్ట్రార్ పని స్తున్నాడు అంటే జిల్లా రిజిస్ట్రార్ కి తెలియకుండా ఉంటుందా. ఓ అధికారి స్థానంలో డూప్ వచ్చి ప్రతిరోజు విధులు నిర్వహిస్తుంటే నిజంగానే అధికారులకు తెలియదా. ఎంతో ఆదాయం కలిగి, లంచాలు కూడా భారీ ఎత్తున పోగేసుకోగలిగే ఈ శాఖ పై అందరూ కూడా మామూళ్లకు అలవాటు పడ్డట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పది రోజులుగా 'నినాదం' ప్రతినిధులు చేస్తున్న ఆపరేషన్ కి ఎన్నో ఆధారాలు దొరికాయి. అలాంటిది ఈ విషయం జిల్లా ఉన్నతాధికారులకు ఎందుకు తెలియడం లేదనేది అందర్నీ తొలుస్తున్న ప్రశ్న.

**రామరాజు కథ..**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కి ఒక్కటే చిట్స్ సబ్ రిజిస్ట్రార్ వ్యవస్థ . జిల్లాలో లోని అన్ని చిట్ ఫండ్ సంస్థలకు నియంత్రణ అధికారి చెన్నమాధవుని శ్రీ రామరాజు . ఇప్పటికే నిర్మల్ లో ఫేక్ చలాన్ కేసులో ఒకసారి , భైంసా లో అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసిన కేసులో రెండో సారి సస్పెండ్ అయిన వ్యక్తికి చిట్స్ రిజిస్ట్రార్ గా ఉన్నత అధికారులు బాధ్యతలు అప్పజెప్పారు. జిల్లాల నుండి చిట్స్ సంస్థ నిర్వాహకులు ఆర్జీల కోసం నిత్యం జిల్లా చిట్స్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వస్తుంటారు . కానీ అక్కడ ఖాళీ కుర్చీ మాత్రమే దర్శనం ఇస్తుంటుంది. సారు కార్యాలయానికి రారు. ఏమైనా పని ఉంటే ఆయన అసిస్టెంట్లే చేసి పెడతారు. లంచాలు, కానుకల విషయం అక్కడ ఆయన చెవికి చేరితేనే ఇక్కడ అసిస్టెంట్లు పనిచేస్తారు. ఆయన కుర్చీలో నకిలీ అధికారిని కూర్చోబెట్టి పనిచేస్తుంటాడని అందరూ చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ అధికారి కార్యాల యానికి ఎనిమిది కిలోమీటర్ల దూరం లోనే నివాసం ఉండాలన్న నిబంధనని బెఖతారు చేస్తూ ఆదిలాబాద్ కి సుమారు డెబ్బై కిలోమీటర్ల దూరం లో ఉన్న నిర్మల్ జిల్లాలో కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన విలాసంతమైన సొంత భవంతి లో సేదతీరుతుంటారు. ఇంత ఖరీదైన విలాసంత మైన భవంతి పైన ఈత కొలను కూడా నిర్మించారు . ఇంత విలాసమైన భవంతిని మనం సినిమాలో మాత్రమే 2లో..

## కాంగ్రెస్‌కు 300 స్థానాల్లో పోటీ చేసే సత్తా లేదు

### జలోర్ ఎన్నికల సభలో ప్రధాని మోదీ



జైపూర్ : కాంగ్రెస్ పార్టీ పరిస్థితి నానాటికీ దిగజారుతోందని, గతంలో 400 స్థానాల్లో గెలిచిన ఆపార్టీకి ప్రస్తుతం 300 స్థానాల్లో పోటీ చేసే సత్తా కూడా లేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అస్థిరతకు మారుపేరని వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లోని జలోర్‌లో ఆదివారం జరిగిన ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ 2లో..

## తెలంగాణలో నాలుగు రోజులు వానలు

### ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ..!



హైదరాబాద్ : తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మిగతా 2లో

## బీసీలను నిండా ముంచిన

# అరుణను ఓడించండి

### గద్వాల్ జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



గత ఎమ్మెల్యే ఎన్నికల్లో బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించి తన సొంత అల్లుడి గెలుపు కోసం వెనక ఉండి కృషిచేసిన డీకే అరుణకు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఈ ఎంపీ ఎలక్షన్లో ఆమెను ఓడించాలని గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య పిలుపునిచ్చారు.

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 21(నినాదం న్యూస్) :**

ఆదివారం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ లో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీసీ లు చట్టసభలకు రావడం డీకే అరుణకు ఇష్టం లేదని అందువల్లే తన ఓటమికి కారణమైందని ఆమె విమర్శించారు. బీసీలు అధికంగా ఉండే గద్వాల నియోజకవర్గంలో తన గెలుపు సునాయాసంగా ఉండేదని, ఎన్నికలు దగ్గరపడే సమయంలో తన అల్లుడు కృష్ణమోహన్ రెడ్డికి పరోక్షంగా సహకరించి గద్వాల ఎమ్మెల్యేగా కృష్ణమోహన్ రెడ్డి గెలిచేలా అరుణమ్మ కృషి చేసిందని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా కురవ యాదవులు ఏకమై మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణను చిత్తుచిత్తుగా ఓడించి కురుమ యాదవుల సత్తా ఏంటో నిరూపించాలని పిలుపునిచ్చారు. 2లో..

## సీడ్ కంపెనీల తనిఖీలపై

# అనుమానాలు

### గోప్యంగా వ్యవసాయాధికారుల తనిఖీలు ?

### మార్చిలో పూర్తి కావాల్సిన తనిఖీలు ఆలస్యం ?

### మీడియాకు సమాచారం నిల్ ?

### బీజీ 3 విత్తనాల నాణ్యతపై అనుమానాలు ?



**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో,ఏప్రిల్ 20(నినాదం న్యూస్) :**

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి సీడ్ కంపెనీల్లో వ్యవసాయాధికారుల టీం సభ్యులు శుక్రవారం నిర్వహించిన తనఖీలపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మార్చి నెలల్లో చేపట్టాల్సిన తనిఖీలను అధికారులు రెండు నెలల తరువాత ఆలస్యంగా చేయడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా పత్తి సీడ్ కంపెనీలు ఫిబ్రవరి, మార్చి నెలల్లో రైతుల నుంచి వచ్చిన విత్తన సీడ్ విత్తనాలను ప్రాసెసింగ్ చేయడంతోపాటు జర్మినేషన్ టెస్టులు చేసి ప్యాకింగ్‌కు సిద్దంగా ఉంచుతారు. దీంతో ఇలా ప్యాకింగ్‌కు సిద్దంగా ఉన్న విత్తనాలకు సీడ్ క్వాలీటీని పరిశీలించడంతోపాటు వ్యవసాయాధికారులు పలు రకాల టెస్టులు నిర్వహించి విత్తనాల నాణ్యతను నిర్ధారిస్తుంటారు. దీంతో వ్యవసాయాధికారుల టీం సభ్యులు ఫిబ్రవరి, మార్చి నెలల్లో విత్తనాల ప్రమాణాలపై తనీఖీలు చేపట్టాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా వ్యవసాయాధికారుల టీం సభ్యులు మాత్రం గడువు ముగిసిన తరువాత రెండు నెలలకు హడహుడిగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు లేక పోలేదు. దీంతో మార్చి నెల నుంచే సీడ్ కంపెనీలు విత్తనాల ప్యాకింగ్ ప్రక్రియను ప్రారంభించి ఏప్రిల్ మొదటి వారం నుంచే రైతులకు చేర వేసేందుకు ఇతర రాష్ట్రాలు, మిగతా 2లో

# చరిష్మా చెలిమెలదే

కానీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి మనవడికే టికెట్ ఖరారు చేసింది. ఇప్పటి వరకు పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గంలో ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే మహిళలకు అవకాశం కల్పించింది. మిగతా పార్టీలు పురుషులకే ప్రాధాన్యమిస్తూ వస్తున్నాయి.

### నియోజకవర్గంలో మహిళలే అధికం..

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 15,92,996 మంది ఓటర్లున్నారు. ఇందులో 787140 మంది పురుషులు, 805755 మంది మహిళలున్నారు. ఈ లెక్కన పురుషుల కంటే మహిళలే 18615 మంది అధికం. అయితే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు పురుషులకే పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నాయి. ఎస్సీ వర్గానికి చెందిన మహిళలకు రాజకీయ పార్టీలు భవిష్యత్తులోనైనా అవకాశాలు కల్పిస్తాయో వేచి చూడాల్సిందే మరి.

# బీసీలను నిండా ముంచిన అరుణను ఓడించండి

డీకే అరుణ ఎంపీగా గెలిచినా బీసీల అభివృద్ధికి ఏమాత్రం సహకరించదని బీసీలను మరింత పాతాళంలోకి తొక్కుతుందని ఆమె విమర్శించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని కురుమ యాదవులు ఏకమై అరుణమ్మకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలని, ఎన్నికల్లో ఓడించాలని సరిత తిరుపతయ్యే పిలుపునిచ్చారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో కూడా కురువ యాదవులకు వ్యతిరేక కార్యకలాపాల పాల్పడుతూ కురుమ యాదవులను ఎదగకుండా చేస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కురుమ యాదవులు ఐక్యతగా ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కురుమ యాదవుల సత్తా ఏమిటో నిరూపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్, మట్టి ఆనంద్, శివరాములు,పవన్ కుమార్, డోకుర్ శేఖర్, దుబాయ్ కృష్ణయ్య, రేకులపాడు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ కంపెనీల తనిఖీలపై అనుమానాలు

ఇతర ప్రాంతాలకు విత్తనాలను చేరవేస్తుంటారు. అధికారులు సకాలంలో తనిఖీలు చేయ్యకపోవడంతో ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయ్యిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్యాకింగ్‌కు ముందు తనిఖీ చేసి విత్తనాల నాణ్యతపై అధికారులు సకాలంలో నిర్ణయం తీసుకుంటే నాణ్యమైన విత్తనాలు రైతులకు చేరే అవకాశం ఉంటుంది. అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆలస్యంగా తనిఖీలు చేయడంతో నాసిరకం విత్తనాలు రైతులకు చేరే ప్రమాదం ఉంటుంది.

### గోప్యత పాటించడం వెనక ఉన్న రహస్యం ?

మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న కాటన్ సీడ్ కంపెనీలపై తనిఖీలు నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయాధికారి వెంకటేష్ జిల్లా వ్యాప్తంగా 6 టీంలను ఏర్పాటు చేశారు.ఈ టీం సభ్యులు తమకు అప్పగించిన కంపెనీల్లో తనిఖీలు చేయడంతోపాటు పలు రకాల టెస్టులు చేసి విత్తనాల నాణ్యతపై ఉన్నతాధికారులకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. అలాగే అధికారులు జరిపిన టెస్టులో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా విత్తనాలు లేకుంటే ప్యాకింగ్ చేసేందుకు నిరాకరిస్తారు. ఒకవేళ ప్యాకింగ్ చేసినా కూడా విత్తనాలు నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నట్లు తెలితే ప్యాకింగ్ చేసిన విత్తనాలను మార్కెట్‌లోకి వెళ్లకుండా అడ్డుకుంటారు. ఇప్పటికే పత్తి విత్తన కంపెనీలు విత్తనాల ప్రాసెసింగ్‌తోపాటు జర్మినేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు చూపి పెద్ద ఎత్తున ప్యాకింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేసినట్లు తెలుస్తోంది. దీంతో రెండు నెలల తరువాత తనిఖీలు చేపట్టడంతో ఎక్కడ అధికారుల చేసిన తప్పిదాలు బయటపడతాయనే ఉద్దేశ్యంతో అధికారులు తనిఖీలు ముగిసే వరకు మీడియాకు సమాచారం ఇవ్వలేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తనిఖీలు ముగిసిన తరువాత శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఆయా కంపెనీల్లో 36లాట్‌లకు హెచ్‌టీ టెస్టులు నిర్వహించామని ఎలాంటి బీటీ 3 విత్తనాలను గుర్తించలేదని స్థానిక మండల వ్యవసాయాధికారి మురళీధర్ ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్‌లో స్థానిక భూతూర్పర్ మండలంలోని మీడీయా రిపోర్టర్లకు సమాచారం అందించారు.దీంతో మీడీయాకు అధికారుల చేసినా తనిఖీల విషయంపై గోప్యత పాటించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైన అధికారులు పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.
ఆకస్మిక తనిఖీలు చేయాలని చెప్పలేకపోయ్యాం

### వెంకటేష్, జిల్లా వ్యవసాయాధికారి

ఆకస్మిక తనిఖీలు చేయాలని మీడియాకు తెలుపలేదు. మా అధికారుల టీంలు 36లాట్‌లకు పరీక్షలు నిర్వహించారు. ఎలాంటి బీటీ 3 విత్తనాలు ఉన్నట్లు గుర్తించలేదు.

# ఇండియా కూటమి ప్రభుత్వం వస్తే సిఏఏ రద్దు: చిదంబరం

తిరువనంతపురం: ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత పార్లమెంట్ తొలి సెషన్‌లోనే వివాదాస్పద సిఏఏను రద్దు చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం ఆదివారం చెప్పారు. చిదంబరం తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ మేనిఫెస్టోలో సిఏఏ రద్దు ప్రస్తావన లేకపోయినప్పటికీ పార్టీ ఉద్దేశం ఆ చట్టం రద్దేనని స్పష్టం చేశారు. పార్టీ మేనిఫెస్టోలో సిఏఏ గురించిన ప్రస్తావన లేనందుకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నుంచి, సిపిఐ(ఎం) నుంచి కాంగ్రెస్ విమర్శలు ఎదుర్కొంటున్నది. 'మేనిఫెస్టో సుదీర్ఘంగా ఉన్నందున' సిఏఏ గురించి ప్రస్తావించలేదని చిదంబరం వివరించారు. పది సంవత్సరాల బిజెపి పాలన దేశానికి అపార నష్టం కలిగించిందని, పార్లమెంట్‌లో 'దారుణ ఆధిక్యాన్ని' ఆ పార్టీ దుర్వినియోగం చేసిందని ఆయన ఆరోపించారు. 'చట్టాల సుదీర్ఘ జాబితా ఉంది. వాటిలో ఐదు చట్టాలను పూర్తిగా రద్దు చేస్తాం. నేను మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌ను. దానిలో ప్రతి పదాన్నీ రాశాను. ఉద్దేశం ఏమిటీ నాకు తెలుసు. సిఏఏ సవరణ కాకుండా రద్దు జరుగుతుంది. మేము ఆ విషయం స్పష్టం చేశాం' అని చిదంబరం చెప్పారు. ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు పార్లమెంట్ తొలి సెషన్‌లోనే సిఏఏను రద్దు చేస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ఆ చట్టాన్ని వ్యతిరేకించలేదన్న విజయన్ వ్యాఖ్యలను చిదంబరం తోసిపుచ్చుతూ, తిరువనంతపురం ఎంపి శశి థరూర్ పార్లమెంట్‌లో సిఏఏకు వ్యతిరేకంగా మాట్లాడారని తెలియజేశారు. అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ అంశం ఎన్నికల్లో ప్రభావం చూపుతుందా అన్న ప్రశ్నకు లేదని తాను ఆశిస్తున్నట్లు చిదంబరం సమాధానం ఇచ్చారు. 'అయోధ్యలో ఇప్పుడు ఒక ఆలయం ఉంది. మేము ఆనందించాం. జనం గుడి కోరుకున్నారు. గుడి వచ్చింది. అంతటితో ఆ కథ ముగిసింది. అయోధ్యలో ఆలయం రాజకీయాల్లో లేదా ఎన్నికల్లో ఎందుకు పాత్ర పోషించాలి? దేశాన్ని ఎవరు పాలించాలో అన్నది ఎందుకు తేల్చాలి? దానికి అసలు ఏ పాత్రా లేదు' అని చిదంబరం అన్నారు. దేశ సరిహద్దు భద్రత అంశంపై చిదంబరం మాట్లాడుతూ.. 'వేలాది చదరపు కిలో మీటర్ల భారత భూభాగాన్ని చైనా దళాలు ఆక్రమించుకున్నాయన్న' నిజాన్ని దేశ ప్రజల నుంచి బిజెపి ప్రభుత్వం దాస్తోందని ఆరోపించారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని కూడా చిదంబరం దుయ్యబట్టుతూ.. అది ఇక ఎంత మాత్రం జాతీయ పార్టీ కాదని, కాని ప్రధాని నరేంద్ర మోడీని ఆరాధించే ఒక తెగగా మారిందని ఆరోపించారు.

# చిట్టీల పెద్దసారు.. లెవలే వేరు

చూడగలుగుతామేమో. సుందరమైన భవంతిని విడిచి పెట్టి రావాలంటే ఎవరికైనా ఇబ్బందే కదా మరి. అందుకే ఆయన అక్కడి నుండే డ్యూటీ చేస్తారట. ఎవరైనా సారెక్కడ అని అడిగితే ఇన్స్పెక్షన్ కి వెళ్లారని చెప్తారు. మరి నిత్యం రామరాజు పని లో ఉన్నట్టు పై అధికారులకు తెలియడానికి సబ్ రిజిస్ట్రార్ చేసే పనుల కోసం నిహాల్ అనే వ్యక్తిని నకిలీ సబ్ రిజిస్ట్రార్ గా నియమించారు రామరాజు. ఇంకేముంది రామరాజు సారూ ఇంట్లో సకల సౌకర్యాల మంచం లో సేద తీరుతుంటే ఎవరికీ అనుమానం రాకుండా నిహాల్ కార్యాలయ సేవలు చేస్తుంటారు.

### ఇదీ తంతు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు నూట అరవై చిట్ సంస్థలు ఉన్నాయి . ప్రతి చిట్ సంస్థ సబ్ రిజిస్ట్రార్ ( చిట్స్ ) పరిధి లోనే పని చేయాల్సి ఉంటుంది . ప్రతి నెల చిట్ సంస్థ లో జరిగే కార్యకలాపాలకు చిట్స్ సబ్ రిజిస్ట్రార్ ఆన్ లైన్ లో అనుమతి కావాలి. వీటిని ఆసరాగా తీసుకొని రామరాజు చిట్స్ సంస్థలను పీడిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ప్రతి సంస్థ ప్రతి నెల వెయ్యి రూపాయలు కట్టాలని, ప్రతి పనికి పర్సెంటేజ్ ఇవ్వాలని నిబంధన పెట్టినట్లు సమాచారం. నిహాల్ నకిలీ సబ్ రిజిస్ట్రార్ గా కొనసాగుతుంటే . జూనియర్ అసిస్టెంట్ సచిన్ మాత్రం కాసులు ఎలా రాబట్టలో చూస్తారు. చిట్ సంస్థ పెట్టుకున్న అర్జీలను బూతద్దం లో చూపిస్తూ . సరైయినా పత్రాలు ఎన్ని చూపించినా అవి సరిగా లేవంటూ తిప్పి పంపిస్తుంటారు . వారం లో వచ్చిన అర్జీలను సబ్ రిజిస్ట్రార్ పరిశీలిస్తూ,ప్రతి అర్జీకి ఖరీదు కడతారు. డూప్లికేట్ సబ్ రిజిస్ట్రార్ నిహాల్ చిట్ సంస్థలతో బేరసారాలు సాగిస్తుంటారు. బేరం కుదిరితేనే సారు అనుమతులు మంజూరు చేస్తారు. సుదూర ప్రాంతాల నుండి ఆదిలాబాద్ మళ్లీ మళ్లీ రావాలంటే దూర భారం ఎక్కువగా ఉండడం వల్ల సంస్థ నిర్వాహకులు అడిగినంత ఇస్తున్నారని సమాచారం . ఈ తంతు జరుగున్నది మాత్రం సాక్షాత్తు జిల్లా రెజిస్ట్రార్ కార్యాలయం లోనే . ఇంత జరుగుతున్న జిల్లా రిజిస్ట్రార్ కి తెలియకుండా ఉంటుందా...? ఎవరికి ఎంత వాటా అందుతుందో నంటూ పలు అనుమానాలకు తావిస్తోంది రిజిస్ట్రార్ వ్యవస్థ. ఏదేమైనా రాజుగారి లీలలపై రాష్ట్ర ఉన్నతాధికారులు సరైన దర్యాప్తు చేస్తే మరిన్ని సంచలనాలు బయటపడే అవకాశం ఉంది. ఇదే విషయమై 'నినాదం' కూడా మరింత లోతుగా అన్వేషణ కొనసాగిస్తున్నది.

# తెలంగాణలో నాలుగు రోజులు వానలు

ఆదివారం నుంచి సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. సోమవారం నుంచి మంగళవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డిలో వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం నుంచి గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌తో పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# హామీలను మరిచి తిట్ల పురాణం..

## సీఎం రేవంత్‌పై కేపీ వివేకానంద ఆగ్రహం



హైదరాబాద్ : బహిరంగ సభల్లో సీఎం రేవంత్ అభ్యంతరకర భాష వాడుతున్నారని.. సీఎం అని, ఇచ్చిన హామీలను మరిచి తిట్ల పురాణం అందుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలకే రేవంత్ ప్రజల విశ్వాసం కోల్పోయారన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఉనికి కోల్పోయిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని.. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు ప్రజలకు అఫిడవిట్లు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ స్థానాలు గెలవకపోతే సీఎం కుర్చీ పోతుందని రేవంత్ రెడ్డి భయపడుతున్నారని విమర్శించారు. ఆగస్టు నెలలో రైతు రుణమాఫీ చేస్తామని మహబూబాబాద్, మెదక్ సభల్లో రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణం చేశారని.. దేవుడిపై ప్రమాణం చేసి ఓట్లు అడగడం అంటే ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. 420హామీలు నెరవేర్చడానికి రేవంత్ రెడ్డి ఎంతమంది దేవుళ్లపై ప్రమాణం చేస్తారని ప్రశ్నించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని తొక్కి రేవంత్ సీఎం అయ్యారన్నారు. రేవంత్ నాయకత్వాన్ని వీహెచ్, సర్వే సత్యనారాయణ, మోత్కుపల్లి నర్సింహులు వ్యతిరేకిస్తున్నారన్నారు. రేవంత్ కరెంటు తీగ అయితే ఫ్యూజులు ఎగిరిపోతాయన్నారు. ప్రజలు సంతోషంగా ఉంటే జనజాతర.. రేవంత్ చేసేది ఓట్ల జాతర అని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు సాగు, తాగునీరు, కరెంటు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పవర్ మినిస్టర్ భట్టి సీపీఐ ఆఫీస్‌కు వెళ్తే అక్కడ అరగంటపాటు కరెంటు పోయిందన్నారు. విద్యుత్ శాఖ మంత్రికే ఈ పరిస్థితి ఎదురైతే.. సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రేవంత్ బీజేపీలో చేరుతారని ఎంపీ ధర్మపురి అరవింద్ అంటున్నారని.. పార్టీ కార్యకర్తలను కాపాడుకునే ప్రయత్నం రేవంత్ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలను రక్షించుకునేందుకు రేవంత్ తాపత్రయపడుతున్నారని.. గాంధీ భవన్‌కు తాళం వేసి ఇంటి నుంచే అన్ని వ్యవహారాలు నడుపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి హోల్‌సేల్‌గా అమ్మేస్తారని ఆరోపించారు. ప్రజా సమస్యల పేరుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పిలిపించుకుని కాంగ్రెస్ కండువా కప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, గడ్డం రంజిత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ క్యాడర్ తిరుగుబాటు చేస్తోందన్నారు. హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ కుదేలైందని.. బిల్డర్లకు పర్మిషన్లు ఎందుకు ఆపుతున్నారని ప్రశ్నించారు. సెక్రటేరియట్, ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యమంత్రి నివాసం పైరవీలకు అడ్డాగా మారిందన్నారు. బీబిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలు లేవని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి నియంత్రించలేకపోతున్నారన్నారు. ముదిరాజ్ ఎమ్మెల్యే మీ పార్టీలో ఉన్నారని.. ఇప్పటి వరకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్లు వేస్తేనే ఆ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తారా? అని నిలదీశారు. కేసీఆర్ బస్సు యాత్రతో మంచి ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్ నగరంలో కేటీఆర్ రోడ్ షోలు ఉంటాయని తెలిపారు.

## నన్ను, నా మేనల్లుడిని టార్గెట్ చేసిన బీజేపీ : మమతా బెనర్జీ

న్యూఢిల్లీ : నన్ను, నా మేనల్లుడు, టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీని బీజేపీ టార్గెట్ చేసిందని, తాము సురక్షితంగా లేమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆదివారం ఆరోపించారు. అసెంబ్లీలో విపక్ష నాయకుడైన సువేందు అధికారి సోమవారం పెద్ద విస్ఫోటనం జరుగుతుందని, అది టిఎంసిని , దాని అగ్రనేతలను ఊపేస్తుందని ఆరోపించిన మరునాడు మమతా బెనర్జీ దానికి దీటుగా స్పందించారు. బీజేపీ మమ్మల్ని టార్గెట్ చేసినా, కాషాయం పార్టీ కుట్రకు తాము భయపడబోమని ఆమె దీటుగా జవాబిచ్చారు. టిఎంసి నాయకులకు, పశ్చిమబెంగాల్ ప్రజలకు వ్యతిరేకంగా జరుగుతున్న కు ట్రను ఎదుర్కోడానికి ప్రతి ఒక్కరూ రక్షణగా ఉండాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బలూర్‌ఘాట్ లోక్‌సభ స్థానం టిఎంసి అభ్యర్థి, రాష్ట్ర మంత్రి బిప్లాబ్ మిత్రాకు మద్దతుగా కుమార్‌గంజ్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడారు. ఒక ద్రోహి తన కుటుంబాన్ని, అక్రమ సంపాదనను కాపాడుకోడానికి బీజేపిలో చేరాడని, చాక్లెట్ బాంబు పేలుతుందని అతడుచేసిన బెదిరింపును గట్టిగా తాము ఎదుర్కొంటామని హెచ్చరించారు. పటాకులు పేల్చి అతణ్ని ఎదుర్కొంటామని, పటాకులు అంటే పిఎం కేర్‌ఫండ్ కేటాయింపులో పక్షపాతం, ప్రతిపౌరుని బ్యాంకు అకౌంట్‌లో రూ. 15 లక్షలు జమ చేస్తామని 'జుమ్లా ' హామీ ఇవే పటాకులుగా ఆమె వ్యాఖ్యానించారు. దూరదర్శన్ లోగో రంగు మార్పు గురించి విమర్శిస్తూ ఆ లోగోకు కాషాయం రంగు వేయడం, కొన్ని తరాలుగా దేశంలో త్యాగాలు చేసిన మహర్షులు, ఆధ్యాత్మిక వేత్తలను అవమానించడమేనని ఎద్దేవా చేశారు. ఎన్నికల సందర్భంగా దూరదర్శన్ లోగోను కాషాయం రంగుగా మార్చడం బీజేపీ మత ఆధార ఓటుబ్యాంకు రాజకీయాలకు, ఎజెండాకు సరిపోతుందని వ్యాఖ్యానించారు. డిడిలోగో అకస్మాత్తుగా ఎందుకు కాషాయం రంగుగా మార్చారు? ఆర్మీ అధికారుల నివాసాలకు కాషాయం రంగు వేయించారు? కాశీ లోని పోలీస్‌ల యూనిఫాంను కాషాయం రంగుతో ఎందుకు మార్చారుబీ అని మమత ప్రశ్నించారు. దూరదర్శన్ లోగో రంగు మార్పును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, బీజేపీ నిరంకుశ పాలనకు ఇది మరో ఉదాహరణ అని బెనర్జీ తీవ్రంగా ధ్వజమెత్తారు. బీజేపీ మళ్లీ అధికారం లోకి వస్తే భవిష్యత్తులో రాజకీయాలే ఉండబోవని, ఒకే నాయకుడు, ఒకే పార్టీ పాలనే ఉంటుందని, వివిధ సమాజాల మతపరమైన హక్కులు ప్రమాదంలో పడతాయని మమతా బెనర్జీ హెచ్చరించారు.

# కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం

కాంగ్రెస్ పార్టీనీ భారీ మెజారిటీ తో గెలిపించారన్నారు. అదే విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశిని భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. స్థానికుడైన గడ్డం వంశీ కృష్ణ కాక ఆశయాలతో వస్తున్నారని వారిని ఆదరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని కావాలని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే సింగరేణికి కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేశామని అనేక రోజులుగా పెండింగ్ లో ఉన్న 35-40 వయోపరిమితి సమస్య పరిష్కరించామని, రామగుండం లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కోసం కృషి చేశామని, కార్మికులు చెల్లించే పిఈఆర్‌కెఎస్ మీద ఐటీ యాజమాన్యమే భరించేలా కృషి చేస్తామన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ వేతనాల అమలు, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదల కోసం కృషి వంటి అనేక కార్యక్రమాలు చేస్తామని. కార్మికుల కోసం నిరంతరం పోరాడే యూనియన్ కేవలం ఐ ఎన్ టి యు సి మాత్రమే అని గుర్తుచేసారు. కార్యక్రమానికి సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ నాయకులు, అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు సింగరేణివ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు.. తక్కువ ధరకు అమ్ముకోవద్దు

## మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట : రైతులు అధైర్యపడొద్దని.. ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను తక్కువ ధరకు అమ్ముకోవద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే మంత్రి హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట నియోజకవర్గం పెద్ద కోడూర్ గ్రామ పరిధిలోని మెట్టుబండల వద్ద కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రూ.2,203 మద్దతు ధర ఇప్పిస్తానని.. తక్కువ ధరకు అమ్ముకోవద్దన్నారు. అధికారులతో మాట్లాడి అండగా ఉంటానన్నారు. రైతులు అధైర్య పడొద్దన్నారు. అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, డీఎం సివిల్ సప్లయ్ ఐకేపీ అధికారులతో మాట్లాడారు. వెంటనే వడ్ల కొనుగోలు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. 15 రోజుల నుండి వడ్లు పెట్టుకొని ఇక్కడే ఉంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 15 రోజులుగా కేంద్రంలో ధాన్యం ఉంచినా ప్రభుత్వం కొనడం లేదని.. వర్షంతో ధాన్యం తడిచిందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు ధాన్యం కొని రైతులను ఆదుకోవాలన్నారు. కేసీఆర్ హయాంలో ఇలాంటి కష్టాలు లేవని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. మోటార్లు కాలిపోతున్నాయని.. రైతుబంధు పడడం లేదని ఆరోపించారు.

# కాంగ్రెస్‌కు 300 స్థానాల్లో పోటీ చేసే సత్తా లేదు

కాంగ్రెస్ చేసిన పాపాలకు దేశ ప్రజలు ఆ పార్టీని శిక్షిస్తున్నారని అన్నారు. మీరు ప్రతిసారీ బీజేపీకి ఆశీస్సులు ఇచ్చిన మాదిరిగా ఈ ఎన్నికల్లోని కాషాయ పార్టీకి అండగా నిలవాలని కోరారు. తొలి దశ పోలింగ్‌లో రాజస్థాన్‌లోని పలు నియోజకవర్గాలు కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాయని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ స్థిరమైన ప్రభుత్వాన్ని అందించలేదని రాజస్థాన్ ప్రజలకు తెలుసునని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్‌తో నడిచేదని, 2014కు ముందున్న పరిస్థితులు తిరిగి రావాలని దేశం కోరుకోవడం లేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డిని మెదక్‌కు రప్పించిన ఘనత కేసీఆర్‌ది



హైదరాబాద్ : మెదక్‌ను జిల్లా చేస్తామని చెప్పి ఇందిరా గాంధీ మోసం చేస్తే ఆ కలను కేసీఆర్ నెరవేర్చారని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పవన్నీ అబద్ధాలే అని విమర్శించారు. మెదక్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. మెదక్ రాందాస్ చౌరస్తా మీదుగా నామినేషన్‌కు వెళ్లావ్ కదా.. అక్కడ అభివృద్ధి కనిపించలేదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నువ్వు నామినేషన్‌కు వెళ్లిన కలెక్టరేట్ కట్టింది కేసీఆర్.. నిన్ను మెదక్‌కు రప్పించిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు. మెదక్‌కు రైలు తెచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. వంద కోట్లు ఖర్చు చేసి రైల్వే లైన్ తీసుకొచ్చారని.. మూడు జిల్లాలు చేసి, మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. చిట్టచివరి ఆయకట్టుకు నీళ్లిచ్చారని.. ఇంత చేసినా కేసీఆర్ ఏమీ చేయలేదంటున్నావని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడుపాయల అమ్మవారికి కేసీఆర్ వందకోట్లు ఇస్తే వాపసు తీసుకున్నాడని.. రేవంత్ రెడ్డికి అమ్మవారి ఉసురు తగులుతుందని మండిపడ్డారు. అబద్ధాలు ఆడడంలో రేవంత్‌కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని హరీశ్‌రావు అన్నారు. ఉరికిచ్చి కొడ్తా, పేగులు మెడలే వేసుకుంటా, బొందపెడ్తా, మానవ బాంబునవుతా అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని.. ఒక సీఎం ఇలాగేనా మాట్లాడాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల గురించి అడిగితే హెచ్చరిస్తున్నారని.. కేసులు పెడుతున్నారని విమర్శించారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని వందరోజులు దాటినా చేయనందుకు చెంపలేసుకుని 60 లక్షల మంది రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాట తప్పడం, అబద్ధాలు ఆడటం రేవంత్ నైజం అని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని లోకల్ కాదని రేవంత్ చేసి వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు. ఆయన ఇక్కడే స్థిరపడిన ఓటర్ అని స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఓడిపోయి మల్కాజ్‌గిరికి పోయింది నువ్వు అని విమర్శించారు. నా ఎత్తుతో రేవంత్‌రెడ్డికి ఏం పని అని ప్రశ్నించారు. రైతుల గురించి ఆలోంచి, సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అహంకారంతో గాల్లో తేలుతున్న కాంగ్రెస్ భూమ్మీదకు రావాలంటే వెంకట్రామిరెడ్డిని పార్లమెంటుకు పంపించాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు 18 రోజులుగా వేచిచూస్తున్నా ప్రభుత్వం కొనడం లేదని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తడిచి మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొన్నామని గుర్తు చేశారు. కష్టాల పాలైన రైతులను పరామర్శించడానికి నీకు ఒక్క నిమిషం టైమ్ దొరకడం లేదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మీ పార్టీ నేతలు వీహెచ్, మోత్కుపల్లినే నువ్వు కలవడం లేదు. ఇదేనా ప్రజా పాలన? అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను లాక్కునే బదులు ప్రజల కష్టాలు తీర్చాలని హితవు పలికారు. కేసీఆర్‌ను తిడుతూ కాలక్షేపం చేయడం కాదు హామీలను నెరవేర్చాలన్నారు. హామీలు కోసం బాండు రాసిచ్చి బాండ్ల విలువ కూడా తీశావని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్‌లో గెలిచేది బీఆర్ఎస్సే అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఇచ్చింది మేం, గోదావరి నీళ్లు తెచ్చింది మేం, లక్షల ఉద్యోగాలు ఇచ్చింది మేం. విజ్ఞులైన మెదక్ ఓటర్లు మమ్మల్నే ఆదరిస్తారని పేర్కొన్నారు.

## సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదు

**మంచిర్యాల్ టౌన్ ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది మరియు అధికారులు విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ల వ్యవస్థను రద్దు చేసింది దానిలో భాగంగా మంచిర్యాల కార్యాలయంలో వేరే ప్రాంతానికి చెందిన వీఆర్ఏలకు జూనియర్ అసిస్టెంట్ మంచిర్యాల కార్యాలయానికి పదోన్నతి పై బదిలీ చేసింది ఆరుగురు జూనియర్ అసిస్టెంట్ గా విధులు వివిధ సెక్షన్లలో నిర్వర్తిస్తున్నారు వీరికి జూనియర్ అసిస్టెంట్ ల యొక్క విధులు తెలియకపోవడంతో సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదు సరైన సమయంలో కార్యాలయంలోని వివిధ పనులు జరగడం లేదు కార్యాలయంలో దాదాపు పది సంవత్సరాల కాలంగా సీనియర్ జూనియర్ అసిస్టెంట్ అయిన అంజయ్య విధులు నిర్వర్తిస్తున్నాడు ఈయన ఇష్టరాజ్యంగా తనకు నచ్చిన సమయంలో కార్యాలయానికి వచ్చి విధులు నిర్వర్తించి వెళ్తాడు అంతేకాకుండా కార్యాలయానికి వచ్చే ప్రజలతో వెకిలిగా మాట్లాడుతూ వింత చేష్టలతో భయభ్రాంతులకు గురిచేస్తాడు . మిగతా జూనియర్ అసిస్టెంట్ లను తన మాటే వేదంగా ఆయన నిర్వర్తించే విధులు నిర్వర్తించని విధులు వీరికి బదిలీ చేస్తున్నాడు. మంచిర్యాల పట్టణంలోని నివసించే ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం స్థానిక తహసీల్దార్ ర్యాలయంలో వివిధ ధ్రువీకరణాలు పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటారు ఉదాహరణకు కుల దృవీకరణ పత్రము నివాస ధ్రువీకరణ పత్రము ఆదాయ ధ్రువీకరణ పత్రము కుటుంబ ధ్రువీకరణ పత్రము దరఖాస్తు చేసుకుంటారు కానీ ప్రజలకు సరైన సమయంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్లు మరియు తహసీల్దార్ నాయబ్ తహసీల్దార్ వివిధ కొర్రీలు పెడుతూ సరైన సమయంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు మరియు పాలనాధికారి చొరవ చూపి కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా మహావీరుని జయంతి ఉత్సవాలు!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున మార్వాడి సమాజ్ మహావీర జయంతి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహావీరుని విగ్రహాన్ని జైనులు,మార్వాడీలు పట్టణ వీధుల గుండా శోభాయాత్ర ఊరగింపును నిర్వహించారు. అంతకుముందు జైన్ మందిరంలో మహావీరుని తత్వాలు, సిద్ధాంతాలను,శాంతి సందేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్వాడి సమాజ్ అధ్యక్షుడు అజిత్ లోడ, సలహాదారు ఫారస్ తాటియా, వైబావ్ తాటియా,మూల్చంద్ లోడా నవీన్ లోడా మార్వాడి సమాజ్ మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హరిహర నందన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట



**సిర్పూర్,ఏప్రిల్21(నినాదం న్యూస్):** సిర్పూర్ మండలం రుద్రారం గ్రామం లో ఆదివారం శ్రీ హరిహర నందన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పూర్ణాహుతిలో పాల్గొన్నారు. సిర్పూర్ నియోజ కవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో బాగుండాలని స్వామి వారిని వేడుకు న్నట్లు ఆయన తెలిపారు. ఆయనతోపాటు పలువురు భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీరు ఏం చేశారో చెప్పి ఓట్లు అడగండి

### బండి సంజయ్‌కు రవిశంకర్ డిమాండ్



**మల్యాల ఏప్రిల్ 21(నినాదం న్యూస్)** కేంద్రంలో బిజెపి 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి ఏం చేసిందో చెప్పి ఓట్లు అడగాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బిజెపి కరీంనగర్ పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి బండి సంజయ్ ని ప్రశ్నించారు. మల్యాల మండల కేంద్రంలో ఆదివారం టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకే. రవిశంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి గడ్డం వినోద్ కుమార్ సోమవారం మల్యాల మండలంలో చేసే ప్రచారాన్ని విజయవంతం చేయాల్సిందిగా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాల బిజెపి పాలనలో ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉన్న బండి సంజయ్ హిందువుల పేరు చెప్పుకొని గెలిచి హిందూ దేవుళ్లకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలయినా వేములవాడ, నల్లగొండ, కొండగట్టు ఆలయాల అభివృద్ధికి బండి సంజయ్ ఎన్ని నిధులు తీసుకువచ్చారు అతనికి ఓటు వేసిన నియోజకవర్గ ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో జాతీయ రహదారులు, రైల్వే లైన్ తీసుకువచ్చింది వినోద్ కుమార్ అనే విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరని, పోరాటంలో ఆరితేరిన మీరు ఎవరికి భయపడాల్సిన పనిలేదని ఈ సందర్భంగా కార్యకర్తలు ఉద్దేశించి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఇన్చార్జి పడాల భూపతిరెడ్డి, డాక్టర్ అమిత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగం శ్రీనివాస్ రామ్ మోహన్ రావు, సాగర్ రావు, మధుసూదన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పోతరాజు శ్రీనివాస్, గడ్డం రాజేశ్వర్తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ధృవపత్రాలు సృష్టించిన ఇద్దరి వ్యక్తులు అరెస్ట్



**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** నకిలీ ధృవపత్రాలు సృష్టించి, ఇదివరకే విక్రయించిన భూమిని తిరిగి ఆక్రమించినందుకు గాను నలుగురు వ్యక్తులపై కేసు నమోదు.అందులో ఇద్దరు పరారిలో ఉండగా,మిగిలిన ఇద్దరిని అరెస్టు చేసి జైలుకు తరలించిన కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్.కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన తెల్ల రాజయ్య 54, తండ్రి బక్కయ్య, పవర్ లూమ్ నందు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కరీంనగర్ తీగలగుట్టపల్లి లోని సర్వేనెంబర్ 233/ఈ, నందు గల ప్లాట్ నెంబర్ 16, తూర్పు ముఖముగా 50 ఫీట్ల వెడల్పు రోడ్డు కలిగిన 293.33 చదరపు గజాల స్థలాన్ని 2003 సంవత్సరంలో మూల గౌరా రెడ్డి వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకొని వున్నాడు. ఇదిలా ఉండగా మూల గౌరా రెడ్డి మరణానంతరం అతని కొడుకైన ఏ1.మూల తిరుమలరెడ్డిగతంలో తమకు విక్రయించిన తమ ప్లాట్లకు గల 50 ఫీట్ల రోడ్డు వారికి చెందిందేనని, దానిని ఆక్రమించి రెండు ప్లాట్లుగా విభజించి తిరుమల రెడ్డి తల్లి అయిన ఏ 4 మూల వీరమ్మ మూల గౌరా రెడ్డి భార్య పేరిట తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి దానిని ఏ 3 మూల సూర్య ప్రకాష్ రెడ్డి, తండ్రి మూల తిరుమల రెడ్డి ఏ 2లంక శేఖర్ లకు విక్రయించినట్లుగా తప్పుడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సృష్టించడమే గాక వాటి ఆధారంగా గోడను సైతం సృష్టించారని విచారణ జరిపి న్యాయం చేయాలనీ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కరీంనగర్ రూరల్ పోలీసులు, బాధితుడు ఫిర్యాదులో తెలిపిన విషయాలు నిజమేనని తేలినందున నలుగురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, అందులో ఎ 1,ఎ 2 గా ఉన్న మూల తిరుమలరెడ్డి 53, తండ్రి మూల గౌరా రెడ్డి, లంక శేఖర్ 52 తండ్రి పోచయ్య లను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచగా కేసును పరిశీలించిన, మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా ని కరీంనగర్ ఏ ప్రదీప్ కుమార్ నిందితులిద్దరినీ కరీంనగర్ జైలుకు తరలించారు.

# బదిలీలు ఉండవా ?

## రాజస్వ మండల అధికారి కార్యాలయంలో వివిధ సెక్షన్లలో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అధికారులు



**మంచిర్యాల టౌన్ ఏప్రిల్ 21( నినాదం న్యూస్)** మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో వివిధ సెక్షన్లలో సంవత్సరాలుగా పాతుకుపోయిన అధికారులు వీరికి ఉన్నత అధికారుల అండదండలు రాజకీయప్రముఖుల సహాయ సహకారాలతో మంచిర్యాల జిల్లాలోని విధులు నిర్వహిస్తున్నారు కార్యాలయంలో భూసేకరణ సెక్షన్లో మంచిర్యాల స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్గా అంజలి నాలుగు సంవత్సరాలు విధులు నిర్వర్తించారు 2023 అసెంబ్లీ ఎలక్షన్లో విధులు నిర్వర్తించారు పార్లమెంట్ బదిలీలో భాగంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో భూ సేకరణ సెక్షన్ లో అధికారిగా విధులను నిర్వర్తిస్తున్నారు. అలాగే కార్యాలయంలో అపర్ణ సెక్షన్ అధికారిగా దాదాపు 15 సంవత్సరాల కాలంగా విధులు నిర్వహిస్తున్నారు వీరికి కూడా ఉన్నతాధికారుల రాజకీయ ప్రముఖుల సహకారాలతో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా కార్యాలయంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అయినా గడియారం శ్రీహరి మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో విలేజ్ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వర్తించి మళ్లీ అదే కార్యాలయంలో పదోన్నతి పై రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించారు కొంతకాలానికి మళ్లీ మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలోనే పదోన్నతి పై ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించారు అసెంబ్లీ ఎలక్షన్ లో 2023 లో భాగంగా డిప్యూటీ తహసిల్దార్ పదోన్నతి పొంది రాజస్వ మండల అధికారి కార్యాలయానికి బదిలీ అయ్యారు ప్రస్తుతం 2024 పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎలక్షన్లో భాగంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులను ఎన్నికల కమిషన్ ఆదేశాల అనుగుణంగా అలాగే కొంత భిన్నంగా ఇష్ట రాజ్యాంగ జిల్లాపాలనాధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని అధికారులను వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారు అంతేకాకుండా 2024 పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా కొంతమంది అధికారులను భిన్నంగా అధికారులను జిల్లా పాలనాధికారి వేరే ప్రాంతాలకు బదిలీ చేశారు. కానీ ఈ ముగ్గురు అధికారులను ఇదే ప్రాంతంలో స్థానికంగా విధులు నిర్వహిస్తున్న పట్టించుకునే అధికారులు లేరు బదిలీ చేసే అధికారి లేరు వీరు స్థానికంగా విధులు నిర్వహించడం వలన ఎలక్షన్లలో వీరికున్న పరిచయాలతో రాజకీయ నాయకులకు సహాయం చేసే అవకాశం ఉంది ఈ విషయం దృష్టిలో ఉంచుకొని వీరిని వేరే ప్రాంతానికి బదిలీ చేయవలసిందిగా ఎలక్షన్ కమిషన్ ను వివిధ వివిధ రాజకీయ పార్టీల నిపుణులు డిమాండ్ చేయడం జరుగుతుంది.

## వయోజన విద్య శిక్షణ కార్యక్రమం ఏర్పాటు అభినందనీయం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** వృద్ధులకు, నిరక్షరాస్యులకు వయోజన విద్య శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యను అందజేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలందిస్తున్న బెల్లంపల్లి వాచ్ మినిస్ట్రీస్ ట్రస్ట్ నిర్వాహకులకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లిటరసీ ఇండియా ట్రస్టు చెన్నై పోషక సంస్థ, బెల్లంపల్లి వాచ్ మినిస్ట్రీస్ ట్రస్టు నిర్వాహకులు కె సుదర్శన్ జోసెఫ్, కమలా గ్రేస్‌ల ఆధ్వర్యంలో ఆదివారం అడల్ట్ లిటరసి ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వయోజన విద్య కోసం 15మంది ఉపాధ్యాయులతో, 15సెంటర్లలో వృద్ధులకు, నిరక్షరాస్యులకు చదువు నేర్పడం కోసం ఉపాధ్యాయులకు పుస్తకాలు,పలకలు,సోలార్ లైట్లు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా బండి ప్రభాకర్ మాట్లాడుతు వయోజన విద్య ద్వారా నిరక్షరాస్యులకు,వృద్ధులకు ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకొని విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నిరక్షరాస్యులు,వృద్ధుల కొరకు వయోజన విద్యా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, వృద్ధులు, నిరక్షరాస్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ క్రీడాకారులకు ఫుట్ బాల్‌ల పంపిణీ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సంజయ్ కుమార్ సాహు, జిఎం విజయ్ కుమార్,ఫుట్ బాల్ ఫార్మర్ ఇంటర్నేషనల్ కోచ్ శ్యాం ల ఆధ్వర్యంలో మందమర్రి చుట్టుపక్కల ప్రాంతాల ఫుట్ బాల్ క్రీడాకారులకు ఆదివారం ఫుట్ బాల్ బంతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మందమర్రి, మంచిర్యాల, రామకృష్ణాపూర్, సోమగూడెం, చింతగూడ, బెల్లంపల్లి పట్టణాలలో నిత్యం ఫుట్ బాల్ క్రీడను అభ్యసించే క్రీడాకారులకు క్రీడా పరికరాలు అందజేయడంలో తాము ఎప్పుడు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు. ఫుట్ బాల్ క్రీడా నేర్చుకోవడం వల్ల శరీర దారుఢ్యం మెరుగుపడడమే,ఆరోగ్యపరంగా అన్ని రంగాల్లో రాణించడానికి ఈ క్రీడా ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. వేసవికాలంలో విద్యార్థులు సమయం వృధా చేయకుండా చదువుల్లోను,క్రీడల్లోను రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కోచ్ లు గాలిపెల్లి సురేందర్,కర్ణాకర్,శేఖర్,రవి,కృష్ణ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా హనుమాన్ శోభ యాత్ర



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పంచముఖి ఆలయం నుండి సుమారు 300మంది హనుమాన్ భక్తులతో శనివారం రాత్రి హనుమాన్ మాల ధార భక్తులు వైభవోపేతంగా శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు ఆట పాటలతో శంషీర్ నగర్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా తరలివెళ్లి కోదండ రామాలయం వరకు ఉరేగింపుగా చేరుకొని కోదండ రామాలయంలో పెద్దఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్య,ఎస్ఐ రమేష్ తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచముఖి ఆలయ కమిటీ సభ్యులు పిన్నిరెడ్డి లక్ష్మణ్ రావు,ఇందురి ప్రభాకర్,కైలాష్ జోషి,దెబ్బటి రమేష్,కుంభాల రాజేష్,కోయిల్ కార్ గోవర్ధన్, ఇందూరి శ్రీరాములు, నక్క సంతోష్,ఇందూరి శివ,కొట్టె రమేష్,పలువురు మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలి : డివైఎఫ్ఐ



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన ఆసిఫాబాద్ వాంకిడి మండలాల మీదుగా జాతీయ రహదారి 363 నిర్మాణం 2019 సంవత్సరం నుండి జరుగుతున్నది. రెబ్బెన మండలం తక్కలపల్లి నుండి వాంకిడి మండలం గోయగాం వరకు నాలుగు వరుసల రహదారి మంజూరు కాగా అది 2024 సంవత్సరం వరకు పూర్తికానున్నది. పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడానికి మరి కొంత సమయం అవసరం ఉన్నది. రహదారి నిర్మాణం కు పూర్తికాకముందే టోల్ ప్లాజాలను ఏర్పాటు చేసి వాహనదారుల నుండి టోల్ ఫీజులు వసూలు చేస్తున్నారు. రహదారి నిర్మాణంలో ఆయా గ్రామాల మీదుగా వెళ్లేచోట బస్సు షెల్టర్లను నిర్మించలేదు. ఈ రహదారి నిర్మాణాన్ని దిలీప్ బిల్డ్ కాన్ లిమిటెడ్ కంపెనీ నిర్మిస్తున్నది. రహదారి నిర్మాణాన్ని పూర్తి పూర్తి చేస్తున్న అవసరం ఉన్న చోట బస్సు షెల్టర్లు నిర్మించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెబ్బెన మండలంలోని తక్కలపల్లి,పులికుంట, గోలేటి ఎక్స్ రోడ్, పుంజుమెరగూడ, నక్కలగుంట ఇంద్రానగర్ కాగజ్నగర్ ఎక్స్ రోడ్, నేరుపల్లి, కొండపల్లి. ఆసిఫాబాద్ మండలంలో మోతుగూడ, బూరుగుడా,రాహపల్లి రోడ్డు, ఇప్పల్ నావేగామ్,సాలెగూడా, వాంకిడి మండలంలో జైపూర్ రోడ్, ఇందాని ఎక్స్ రోడ్, బెండరా, కమన ఎక్స్ రోడ్, వాంకిడి, బంబారా, రాజీవ్ నగర్, గణేష్‌పూర్, రాజులగూడ, గ్రామాల మీదుగా ఈ నాలుగు వరుసల రహదారి వెళుతున్నది. ఆయా గ్రామాల బస్ స్టాప్ ల వద్ద బస్ షెల్టర్ మంచినీటి కోసం బోరుబావి ఏర్పాటు చేయాల్సి ఉంది.

కానీ ఇవేమీ తమ పట్టానట్లు డిబిఎల్ కంపెనీ వ్యవ హ రిస్తు న్నది. జాతీయ రహదారి నిర్మాణంలో చాలా వరకు చెట్లను కూల్చివేశారు. దానితో ప్రయా ణికులకు నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టోల్ ఫీజు పట్ల వసూలు చేస్తున్న శ్రద్ధ కాస్త ప్రయాణికుల సౌకర్యాల ఏర్పాట్లపై చూపించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. డిబిఎల్ కంపెనీ వెంటనే బస్సు షెల్టర్లను చేతిపంపులను ఏర్పాటు చేయాలని ప్రజాతంత్ర యువజన సమాఖ్య, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. లేనియెడల ఆయా గ్రామాల ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, జిల్లా అధ్యక్షుడు టికానంద్, నాయకులు దుర్గం నిఖిల్ చాపటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### మామూళ్ల మత్తులో జోగుతున్న

# తాండూరు పోలీసులు

**మామూళ్ళు ఇవ్వనందుకే వేదిస్తున్నారని రేషన్ బియ్యం స్మగ్లర్ల ఆరోపణలు - పట్టించుకోని సబ్ డివిజన్ పోలీస్ అధికారి**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లాలోని తాండూరు పోలీసులు మామూళ్ళు ఇవ్వలేదంటు తమ ఆటోలను పట్టుకుని వేదింపులకు గురి చేస్తున్నారని పిడిఎస్ రైస్ అక్రమంగా సరఫరా చేసే స్మగ్లర్లు కొంతమంది మహిళలతో సహా పోలీస్ స్టేషన్ ముందు శనివారం ఆందోళనకు దిగారు. నెల నెల తాము తాండూరు ఎస్సై,ఓ కానిస్టేబుల్‌కు మామూలు ఇస్తున్నామని ఈ నెల మామూలు ఇవ్వనందుకే ఉద్దేశ్యపూర్వకంగా తమ ఆటోలను పట్టుకొని పోలీస్ స్టేషన్ లో పెట్టారంటు బెల్లంపల్లికి చెందిన ఫజానా కుటుంబీకులు పోలీస్ స్టేషన్ ఎదుట సెల్ ఫోన్లతో వీడియోలు తీస్తు హల్ చల్ చేశారు. అక్రమంగా రేషన్ బియ్యం సరఫరా చేసే వారిని కట్టడి చేయాల్సిన పోలీసులే వారి వద్ద నెల నెల మామూళ్ళు తీసుకుంటు వారికి వత్తాసు పలుకుతున్న వైనం స్మగ్లర్ల వైఖరితో బయటపడింది. ప్రతినెల టంచన్ గా మామూళ్ళు అందుకునే తాండూరు పోలీసులు ఒక నెల ఆలస్యం కావడంతో అక్రమ రేషన్ బియ్యం దారుల ఆట కట్టించినట్లు నటిస్తు వారి ఆటోలను పట్టుకొని పోలీస్ స్టేషన్ లో పెట్టడంతో స్థానిక పోలీసుల పనితీరు తేటతెల్లమైంది,దీంతో వారు పెద్ద ఎత్తున మహిళలతో పోలీస్ స్టేషన్ లోకి చొచ్చుకొని పోయి మరీ ఆందోళనకు దిగడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. పోలీస్ స్టేషన్ లో అక్రమరేషన్ బియ్యం సరఫరా దారుల కుటుంబీకులు అంతా వీడియోలు తీస్తు పోలీస్ స్టేషన్ లోకి చొచ్చుకొని పోయి మరి ఎస్సై ని,కానిస్టేబుల్ లను గట్టిగా ప్రశ్నించడం చర్చనీయాశమైంది. అక్రమ రేషన్ బియ్యం సరఫరాదారుల ఆటకిట్టించాల్సిన పోలీసులే మామూళ్ల మత్తులో జోగుతున్నారంటే సబ్ డివిజన్ పరిధిలోని మిగతా పోలీస్ స్టేషన్లలోను పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయలో బెల్లంపల్లి ఎసిపి కి చెప్పుకున్నా తమకేమీ కాదంటు రేషన్ బియ్యం స్మగ్లర్లు వ్యాఖ్యానించడం పలు విమర్శలకు తావిస్తోంది. తాండూర్ పోలీస్ స్టేషన్ లో జరిగిన ఈ ఘటనకు బెల్లంపల్లి ఎసిపి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. కాగా రేషన్ బియ్యం దందా నిర్వాహకులు పోలీస్ స్టేషన్ లోకి అక్రమంగా చొరబడడమే కాకుండా పోలీస్ విధులకు ఆటంకం కల్పించారని తాండూర్ పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. అక్రమ రేషన్ బియ్యం సరఫరాదారుల నుండి మామూలు వసూలు చేస్తున్న తాండూర్ పోలీసులపై పోలీసు ఉన్నతాధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారోనని స్థానిక ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## నరేంద్రమోదీని మూడవ సారి ప్రధాని చేయటమే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలి



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది (నినాదం):** దేశ అభ్యున్నతే సర్వస్వంగా, నిర్విరామంగా పనిచేస్తు, అత్యున్నత పాలనను అందిస్తున్న టువంటి నరేంద్రమోదీ గారిని మరోసారి ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్.. తిర్యాని మండలం రాళ్లకన్నపల్లి గ్రామాంలో జరిగిన మండల బూత్ కమిటీల సభ్యులతో సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన గోడం నగేష్ గారు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు..సమిష్టిగా అందరు కృషి విజయ పతాకాన్ని ఎగరవేయాలని పిలుపునిచ్చారు..స్థానికంగా ఉన్న సమస్యలపై అవగాహన ఉందని, ప్రధానంగా రహదారుల నిర్మాణం కొరకు అటవీ అనుమతులకు సంబంధించిన సమస్యను ఎంపీగా గెలిచిననంతరం పరిష్కరించుకుందామని హామి ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జెడ్పీటీసి అరిగెల నాగేశ్వరరావు, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట్నాక్ విజయ్, పార్లమెంట్ కో కన్వీనర్ కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మీ, మండల అధ్యక్షులు, వివిధ పదాధికారులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# సంపాదకీయం

## సల్లవడ్డ ప్రభుత్వం.. తల్లడిల్లె రైతు

ఇబ్బందుల్లో ఉన్నవారికి తక్షణమే కాస్తయినా సాయం అందితే వారికి ఎంతో సంతృప్తిగా ఉంటుంది. కష్ట సమయాల్లో కాకుండా ఆ తర్వాత చాలా రోజులకు అంతకన్నా ఎక్కువ సాయం చేసినా అది వారికి ఊరట కలిగించదు. అంతగా ఉపయోగపడదు కూడా. రాష్ట్రంలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఇలాంటిదే. యాసంగి పంటలు ఎండిపోవడంతో నష్టాలపాలైన రైతన్నలకు ప్రభుత్వ చేయూత కరవైంది. కరవు నెలకొన్నా ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అందడం లేదన్నది వారి ఆవేదన. మిగిలిన వాటి మాట ఎలా ఉన్నా కనీసం రైతుబంధు అందినా ఎంతో కొంత ఆసరాగా ఉంటుందని అన్నదాతలు ఆశిస్తున్నారు. ప్రభుత్వం కేవలం ఐదెకరాలలోపు భూములున్న వారికే రైతుబంధు ఇచ్చి చేతులు దులుపుకొన్నది. మిగిలినవారికి మొండిచెయ్యి చూపింది. కనీసం పదెకరాలు ఉన్నవారికైనా పెట్టుబడి సాయం అందించి ఉంటే ఎక్కువమంది అన్నదాతల కష్టం తీరేది. యాసంగి పంటలు ఎండిపోయిన రైతన్నలకు ఇది కొంతమేరకు ఉపశమనంలా ఉండేది. ప్రస్తుతం పల్లెల్లో ఎక్కడ చూసినా ఈ అంశం గురించే చర్చ నడుస్తోంది. రైతుబంధు అవసరం గురించి అన్నదాతలు ఇంతగా మాట్లాడుకుంటున్నారంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వారి దుస్థితికి గల కారణాలపై కూడా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. గత తొమ్మిదేండ్లుగా లేనిది ఈ ఏడాదే కరవు ఎందుకు వచ్చిందన్న దానిపై పరిశీలన జరిపితే.. అసలు రాష్ట్రంలో ప్రకృతి కారణంగానే కరవు వచ్చిందా? అన్న సందేహం కలుగకమానదు. రాష్ట్ర వ్యవసాయ శాఖ లెక్కలు చూస్తే అలా అనిపించడం లేదు. తగినంతగా వర్షాలు కురిసినా నీటి నిర్వహణలో లోపాల కారణంగానే నేడు రాష్ట్రంలో దుర్భర పరిస్థితి సంభవించిందని చెప్పవచ్చు. గత 30-35 ఏండ్ల సగటు వర్షపాతాన్ని గమనిస్తే.. రాష్ట్రంలో 866.40 మిల్లీమీటర్ల వర్షం కురిస్తే దాన్ని సాధారణ వర్షపాతంగానే భావించాలి. 2023-24లో 914.90 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. చాలా ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం కన్నా 5.4 శాతం అధికంగా వర్షాలు కురిసినట్టు లెక్కలు చెప్తున్నాయి. ఈ వర్షాలు పంటల సాగుకు సరిపోతాయి. అంతకుముందు రెండేండ్లలో భారీగా వర్షాలు కురిసిన మాట వాస్తవమే. గతంతో పోల్చి చూసుకొని వానలు తగ్గాయని రైతులు అనుకోవడం సహజమే. సాధారణంగా తెలంగాణలో ఏడాదిలో 120 రోజుల పాటు వర్షాలు పడతాయి. గతేడాది మాత్రం కొద్ది అటూఇటుగా తక్కువ రోజుల పాటు వర్షాలు కురిశాయి. ఆగస్టులో కూడా కొద్ది రోజుల పాటే వానలు పడ్డాయి. అయినప్పటికీ వానలు పడ్డ రోజు భారీగా వర్షపాతం నమోదవడంతో నీటి లభ్యతకు ఇబ్బంది లేకుండాపోయింది. మొత్తం 33 జిల్లాలకు గాను 6 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం, 25 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, కేవలం రెండు జిల్లాల్లోనే లోటు నమోదైంది. నీటి వనరుల నిర్వహణ బాగుండటంతో చాలా ప్రాంతాల్లో వానకాలం పంటలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. మరి యాసంగి పంటలకు వచ్చేసరికి ఎందుకు పరిస్థితి మారిపోయింది? కొత్త ప్రభుత్వం రావడమే అందుకు కారణమా? ఈ విషయాన్ని కూడా రైతులు చర్చించుకుంటున్నారు. నీటి వనరుల నిర్వహణ సరిగ్గా లేకపోవడం తమ దుస్థితికి ప్రధాన కారణమని అన్నదాతలు అనుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం నుంచి తగిన సూచనలు, సలహాలు అందకపోవడమే కారణమని వారు భావిస్తున్నారు. గతేడాది యాసంగితో పోల్చితే ఈ ఏడాది వరి సాగు విస్తీర్ణం కనీసం 15-20 శాతం మేర తగ్గిపోయింది. మొత్తంగా చూస్తే సాధారణ వర్షపాతం నమోదై, భూగర్భ జలాలు ఉండి, కరెంటు ఉండి ఎందుకు ఇంత కరవు వచ్చిందన్నదే రైతుల ప్రశ్న. ప్రభుత్వం తగిన విధంగా స్పందించలేదని అన్నదాతలు ఇప్పుడు గ్రహిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా ఊరూరా తిరిగిన నాయకులందరూ క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించినవారే. సమస్యను అవగాహన చేసుకున్నవారే. మరి కరవును అంచనా వేసి తక్షణ సాయాన్ని ఎందుకు ఇవ్వలేకపోయారన్నది అసలు ప్రశ్న. గతంలో తక్కువ వర్షపాతం నమోదైనా కరవును ఎదుర్కొంటున్నామన్న భావన రైతుల్లో కలగలేదు. 2018-19లో 722.6 మిల్లీమీటర్లు, 2017-18లో 814.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అయినా పంటలు ఎండిపోవడం గానీ, రైతులు ఆర్థికంగా నష్టపోవడం గానీ జరగలేదు. కరవు అనే మాటే లేదు. ఇందుకు కారణం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవడమే. అందుకే 'తెలంగాణ మాడల్' అన్నమాట దేశం దృష్టిని ఆకర్షించింది. వ్యవసాయ దిగుబడుల్లో రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో భూములు బీడుగా ఉండటానికి కారణం గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోకపోవడమే. కాళేశ్వరం ప్రాజెక్టులోని కొన్ని లోపాలను బూచిగా చూపించి గోదావరి నీటిని కిందికి వదిలేశారు. కాళేశ్వరం అన్నది ఎత్తిపోతల ప్రాజెక్టు. ఆనకట్ట అవసరం లేకుండానే నదిలోని నీటిని పంపుల ద్వారా నేరుగా ఎత్తిపోసే అవకాశం ఉంది. కొన్ని మోటర్ల ద్వారా అయిన నీటిని నేరుగా ఎత్తిపోసి ఉంటే ఎంతో కొంత పంటకు నీరందేది. ఎంతో సాంకేతిక విజ్ఞానంతో, కోట్లాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మోటర్లను వృథాగా ఉంచే బదులు కొన్నింటినైనా నడిపి ఉంటే కనీసం కొన్ని చెరువులైనా నిండేవి. గోదావరి జలాలను వృథా చేయడంతో జరగాల్సిన అనర్థం జరిగిపోయింది. కొన్ని ప్రాంతాల్లో యాసంగి పంట సాగు చేయనేలేదు. ఇదంతా చూస్తుంటే నీటి నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని అర్థమవుతున్నది. రైతుల ఆవేదనకు మరో కారణం మార్కెటింగ్‌లో నెలకొన్న లోపాలు. కాయకష్టం చేసి ధాన్యం పండించిన రైతన్న దాన్ని అమ్ముకోవడానికి నానా తంటాలు పడాల్సి వస్తోంది. మద్దతు ధర ఎంత? ఎప్పుడు కొంటారు? కొన్న తర్వాత సొమ్ము ఎప్పుడిస్తారు? తరుగు, తేమ కింద ఎంత తగ్గిస్తారు? ఇలా ఏ విషయంలోనూ రైతులకు స్పష్టత లేదు. చెప్పేవారు లేరు. వరి సాధారణ రకానికి మద్దతు ధర క్వింటాలుకు రూ.2,183గా ఉంది. అదే ఏ గ్రేడు రకానికి క్వింటాలుకు రూ.2,203గా ప్రభుత్వం ప్రకటించింది. దీనికి తోడు ప్రతి క్వింటాలుకు రూ.500 బోనస్‌గా ఇస్తామని మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించింది. దీనిపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం దాని ఊసే ఎత్తడం లేదు. రైతుల ఆవేదనకు మరో కారణం మార్కెటింగ్‌లో నెలకొన్న లోపాలు. కాయకష్టం చేసి ధాన్యం పండించిన రైతన్న దాన్ని అమ్ముకోవడానికి నానా తంటాలు పడాల్సి వస్తోంది. మద్దతు ధర ఎంత? ఎప్పుడు కొంటారు? కొన్న తర్వాత సొమ్ము ఎప్పుడిస్తారు? తరుగు, తేమ కింద ఎంత తగ్గిస్తారు? ఇలా ఏ విషయంలోనూ రైతులకు స్పష్టత లేదు. చెప్పేవారు లేరు. వరి సాధారణ రకానికి మద్దతు ధర క్వింటాలుకు రూ.2,183గా ఉంది. అదే ఏ గ్రేడు రకానికి క్వింటాలుకు రూ.2,203గా ప్రభుత్వం ప్రకటించింది. దీనికి తోడు ప్రతి క్వింటాలుకు రూ.500 బోనస్‌గా ఇస్తామని మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించింది. దీనిపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం దాని ఊసే ఎత్తడం లేదు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈ ధర చెల్లించడం లేదు. ఓపెన్ మార్కెట్లో కొన్నిచోట్ల సాధారణ రకం ధాన్యం క్వింటాలుకు రూ.2,200-2,600 వరకు పలుకుతున్నా తగిన సౌకర్యాలు లేకపోవడంతో అమ్ముకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా హామీ ఇచ్చినట్టుగా బోనస్ ఎప్పటి నుంచి ఇస్తారని రైతన్నలు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారు. నిజామాబాద్, నల్గొండ జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్లు కొంతవరకు జరుగుతున్నా మిగిలిన జిల్లాల్లో మాత్రం అంతంతమాత్రంగానే కొనుగోళ్లు సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు పడిగాపులు తప్పడం లేదు. ఎన్నికల ప్రచారాల్లో తలమునకలైన ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి రైతుల గోసను పట్టించుకోవడం లేదు. కనీసం ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు ఇచ్చే పాపాన కూడా పోవడం లేదు. ఒకవేళ ఆదేశాలు ఇచ్చినా అవి అమలయ్యే వరకు నమ్మకం లేని పరిస్థితి నెలకొన్నది. అందుకే చాలాచోట్ల అన్నదాతలు ఆందోళనకు దిగుతున్నారు. కాంగ్రెస్ హామీలను గుర్తుచేస్తూ హరీశ్‌రావు ఆధ్వర్యంలో సిద్దిపేట రైతులు పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. సిద్దిపేట రైతులను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలందరూ పోస్టుకార్డు ఉద్యమంలో పాల్గొనాలని సంగారెడ్డి ప్రజాసభ వేదికగా ప్రజా నేత కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలయ్యేలా ఉద్యమం చేయాలని రైతులను కోరారు. రుణమాఫీ, రైతు కూలీలకు సాయం వంటి హామీల గురించి ప్రస్తుతం ప్రస్తావించాల్సిన అవసరం లేదు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వం ఇప్పుడే వాటి జోలికి పోదని కూడా రైతులకు తెలుసు. ఇన్ని సమస్యలతో రైతులు సమమతం అవుతున్నప్పుడు పదెకరాలు భూములున్న రైతులకు కూడా రైతుబంధు ఇచ్చి ఉంటే ఎంతో ఊరట కలిగి ఉండేది. కౌలు రైతులకు రైతుబంధు వర్తింపజేయడంపైనా నిర్ణయం తీసుకొని ఉంటే బాగుండేది. గతంలో పెద్ద రైతుల నుంచి చిన్న రైతులు భూములను కౌలుకు తీసుకునే వారు. ఇప్పుడు చిన్న రైతులే తోటి రైతులకు భూములను కౌలుకు ఇచ్చి పట్టణాలకు వలస వెళ్తున్నారు. భూమి యజమానిది, కౌలు రైతుది ఒకటే పరిస్థితి. ఇద్దరిలో ఎవరికీ నష్టం కలగకుండా ఉభయులకూ లాభం చేకూరేలా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపై ఇప్పటికే రైతులను సంప్రదించి వారి అభిప్రాయాలను తెలుసుకొని మంచిచెడులపై సమీక్ష జరిపి ఉంటే రైతులకు కొంత భరోసా కలిగి ఉండేది. కౌలు రైతులకు రైతుబంధు వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అభిప్రాయం కలిగి ఉండేది. కష్టకాలంలో నాలుగు మంచి మాటలు చెవినపడితే బతుకుకు నిబ్బరం కలుగుతుంది. ఇలాంటి తక్షణ సాయం లేకపోవడం వల్లనే రైతులు అసంతృప్తి చెందుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మరో పక్కన బ్యాంకు వాళ్లు చాలా గ్రామాల్లో రైతుల ఇంటికి వెళ్లి రుణాలు కట్టాలంటూ వేధిస్తున్నారు. ఇప్పటికే కేసీఆర్ రైతులకు భరోసా ఇస్తున్నారు. ఆత్మస్థైర్యం నింపుతున్నారు. 'మీ పంటను కొనిపించే బాధ్యత నాది. మీకు తాగు, సాగు నీరు ఇప్పించే బాధ్యత నాది. మీరు ధైర్యంగా ఉండండి' అని పొలంబాట పట్టి రైతులకు గుండె ధైర్యం ఇస్తున్నారు తెలంగాణ బాపు కేసీఆర్. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ మొద్దునిద్ర వీడాలి. లేకుంటే గ్రామీణులు, ముఖ్యంగా రైతులు తిరగబడటం ఖాయం. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహాన్ని తప్పక చవిచూస్తుంది. కాంగ్రెస్ నిజస్వరూపాన్ని గ్రహించిన తెలంగాణ ప్రజలు రేవంత్ సర్కార్‌కు కర్రు కాల్చి వాతపెట్టడం తథ్యం.

## మానవ మనుగడకు సవాలుగా మారిన కాలుష్యం

### ఏప్రిల్ 22... ప్రపంచ ధరిత్రి దినోత్సవం



సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా, కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవు తున్నాయి. ఈ క్రమంలోంచి వచ్చిందే 'ప్రపంచ ధరిత్రి దినోత్సవం'. ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 22న 'ధరిత్రి దినోత్సవం' జరుపు కుంటున్నారు. ... 1962లో అమెరికన్ సెనెటర్ నెల్సన్‌కి వచ్చి న ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. 1969లో నెల్సన్ మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ తన మిత్రులకు మరియు ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్స వం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించు కునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచ వ్యాపితమైంది. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు. అప్పటి నుంచీ సుస్థిర అభివృద్ధి కోసం ధరిత్రి దినోత్సవం జరుపుకుం టున్నాం.ప్రపంచ వ్యాప్తంగా 175 కంటే ఎక్కువ దేశాల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్దే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి.. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతున్నది. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఏదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## ఆకాశవాణి తొలి స్వరకర్త బాలాంత్రపు రజనీ కాంతరావు

### ఏప్రిల్ 22...బాలాంత్రపు రజనీ కాంతరావు వర్ధంతి

### బాలాంత్రపు రజనీ కాంతరావు



సుప్రసిద్ధ వాగ్గేయకారునిగా, స్వరకర్తగా, గీత రచయితగా, విజయవాడలోని ఆకాశవాణి సంచాలకులుగా రేడియో శ్రోతలకు చిరపరిచితులు. అయన తొలితరం సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటి. 1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన అర్ధరాత్రి భారత ప్రధాని సుప్రసిద్ధ ప్రసంగం పూర్తవగానే రజనీ రచించి, స్వరపరచిన 'మాదీ స్వతంత్రదేశం, మాదీ స్వతంత్ర జాతి' టంగుటూరి సూర్యకుమారి గానం ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది. తొలి స్వాంత్ర్య దినోత్సవం రోజున స్వయంగా రచించి స్వరపర్చిన "జయభేరి, వాయించు నగారా గీతం" మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి. ఆ తర్వాత అర్ధశతాబ్దం పైగా ఆయన తెలుగునాట లలిత సంగీతమనే ఒక నూతన గాన సంప్రదాయాన్ని సృష్టించి, పెంపొందించి, తానొక వాగ్గేయ కారుడిగా అవతరించడమే కాక, మరెందరో వాగ్గేయకారులకు మార్గదర్శకులుగా ఉన్నారు. 1920 జనవరి 29న పశ్చిమ గోదావరి జిల్లా నిడదోలులో రజనీకాంత రావు జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ధి చెందిన వేంకట పార్వతీశ కవుల్లో ఒకరు కావడం విశేషం. 1940-41 ప్రాంతంలో ఇరవయ్యేళ్ల నాడు ఆల్ ఇండియా రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరగా, నాటి నుండి రిటైరయ్యే వరకూ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని కేంద్రాల్లో పనిచేసి 1978లో రేడియో స్టేషన్ డైరెక్టరుగా రిటైరయ్యారు. ఆకాశవాణిలో తొలి స్వరకర్తగా శ్రోతలను అలరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో రజనీకాంతరావు కీలకమైన వారు. అలాగే తొలితరం సంగీత దర్శకుల్లోనూ బాలాంత్రపు కూడా ఒకరు. రజనీ" అని పిలుచుకునే బాలాంత్రపు రజనీ కాంతరావు ఒక వ్యక్తి కాదు, ఆయన ఏదో ఒక కళకే పరిమితం కాదు. ఆయన ఒక రచయిత, వాగ్గేయ కారుడు, రేడియో కళాకారుడు, సినీ పాటల - మాటల రచయిత, సంగీత దర్శకుడు. సంగీతంలో , సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో రజనీది ఒక ప్రత్యేక శైలి. సాధారణత్వం - సంక్లిష్టత, ప్రాచీనత - ఆధునికత, అచ్చ తెలుగు మాటలు - సంస్కృత భూయిష్ట సమాసాలు, అనేక పరస్పర విరుద్ధ విషయాలు అయన కవిత్వంలో పదబంధాల్లో చోటు చేసుకున్నాయి. ప్రయోగాలు - సంగీత రూపకాలు, యక్షగానాలు, నాటికలు, సంగీత శిక్షణ, ఉషశ్రీ గారి ధర్మ సందేహాలు, ఈ మాసపు పాట, బావగారి కబుర్లు, ఇంకా ఎన్నో కార్యక్రమాల రూపకర్త ఆయన. వీటికి సంబంధించిన రచనలు చేయడం, బాణీలు సమకూర్చడం ఒక ఎత్తు, వాటిని గాయనీ గాయకులతో, వాద్య బృందంతో నిర్వహించడం మరొక ఎత్తు, రేడియో కోసం రచయిత గుడిపాటి వెంకటాచలంను అయన చేసిన ఇంటర్వ్యూ ఈ నాటికి కూడా అపురూపమైనదిగా పరిగణిస్తారు. ఆలిండియా రేడియో లలిత సంగీత విభాగాన్ని తన ప్రతిభతో సుసంపన్నం చేశారు. రజనీ రచించి, స్వరపరిచిన అనేక కృతులు తెలుగు వారి సాంస్కృతిక, సంగీత రంగాల్లో నిలిచి పోయాయి. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన సంగీతంలో లిరిసిజం రజనీ ప్రభావమేనన్నారు. లలిత సంగీతానికి, తెలుగు సాహిత్యానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పి, దానికి రూపకల్పన చేసిన గొప్ప సంగీత కారులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరి రాజేశ్వరరావులతో పాటు రజనీకాంతరావు తెలుగు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. ఠాగూర్ అకాడమీ రత్న - రవీంద్రనాథ్ ఠాగూర్ 150 జయంతి సందర్భంగా సంగీత నాటక అకాడమీ ప్రదానం, కళాప్రపూర్ణ - ఆంధ్ర విశ్వ విద్యాలయం 1981 లో బహుకరించిన గౌరవ డాక్టరేట్, కళారత్న అవార్డు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 లో ఇచ్చిన పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం - 1961. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర ఉత్తమ పరిశోధనా గ్రంథానికి , ప్రతిభా మూర్తి జీవితకాల సాఫల్య బహుమతి - అమెరికాలోని అప్పజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి పురస్కారం, నాథ సుధార్ణవ - మదరాసు మురళీరవళి ఆర్ట్ అకాడమీ, పుంభావ సరస్వతి, నవీన వాగ్గేయకార, 2008లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారాలు ఆయనకు లభించాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, రజనీకాంతరావు 2018, ఏప్రిల్ 22 ఆదివారం రోజున మరణించాడు

## కేజ్రీవాల్‌ను అంతమొందించేందుకు కాషాయ పాలకుల కుట్ర

### సునీతా కేజ్రీవాల్

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తన భర్తను తీహార్ జైలులో అంతమొందించేందుకు కాషాయ పాలకులు కుట్ర పన్నారని ఆమె ఆదివారం సంచలన వ్యాక్యలు చేశారు. ఆప్ చీఫ్ తీసుకునే భోజనాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని అన్నారు. కేజ్రీవాల్ తీసుకునే ఆహారాన్ని పసిగట్టేందుకు కెమెరాలను ఏర్పాటు చేశారని ఢిల్లీ సీఎం కదలికలను అధికారులు పసిగడుతున్నారని ఆమె ఆరోపించారు. కేజ్రీవాల్ తీసుకునే ఆహారాన్ని పర్యవేక్షిస్తున్నారని, ఇది సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. మధుమేహంతో బాధపడుతూ 12 ఏండ్ల నుంచి రోజూ ఇన్సులిన్ తీసుకుంటున్న కేజ్రీవాల్‌కు జైల్లో ఇన్సులిన్‌ను నిరాకరిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ సీఎంను చంపేయాలని వారు కోరుకుంటున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాంచీలో జరిగిన విపక్ష ఇండియా కూటమి మెగా ర్యాలీని ఉద్దేశించి సునీతా కేజ్రీవాల్ మాట్లాడారు. ఢిల్లీ సీఎం, జార?ండ్ సీఎం హేమంత్ సొరెన్‌లను తప్పు చేశారని తేలకుండానే వారిని జైల్లో పెట్టడం నియంతృత్వాన్ని తలపిస్తోందని సునీతా కేజ్రీవాల్ విమర్శించారు. తన భర్త చేసిన తప్పేమిటని ఆమె నిలదీశారు.మెరుగైన విద్యా, వైద్య సౌకర్యాలు సమకూర్చడమే ఆయన చేసిన తప్పా అని సునీతా కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఢిల్లీ ప్రజల కోసం కేజ్రీవాల్ తన జీవితాన్ని పణంగా పెట్టారని, ఐఐటీ గ్రాడ్యుయేట్ అయిన కేజ్రీవాల్ తలుచుకుంటే విదేశాలకు వెళ్లారని, కానీ ఆయన దేశభక్తికే మొగ్గుచూపారని చెప్పారు.

## సేవ చేయడానికి అదే తొలిమెట్టు!

ఒకానొక గ్రామంలో ఓ స్థితిమంతుడైన వ్యాపారి ఉండేవాడు. అతను ఇక సంపాదించింది చాలనుకున్నాడు. తన శేష జీవితాన్ని మానవ సేవ చేయడానికి వినియోగించాలని భావించాడు. వృద్ధులకు, రోగులకు ఆశ్రయమిచ్చే ఓ ఆశ్రమానికి వెళ్లాడు. అక్కడి గురువుతో తన ఆలోచన గురించి చెప్పాడు. అతణ్ని గురువు అభినందించాడు. 'ఓ మూడు రోజులపాటు ఆశ్రమంలో ఉండి, ఆ తర్వాత సేవ చేసే నిర్ణయం తీసుకో'మన్నాడు. గురువు చెప్పినట్లే ఆ వ్యాపారి ఆశ్రమ వాతావరణాన్ని పరిశీలించాడు. సేవా బృందాలతో కలిసి మాట్లాడాడు. మూడోరోజు గురువు ఆ వ్యాపారిని పిలిచి 'సేవ చేయడానికి సిద్ధమా?' అని అడిగాడు. 'అంతకుమించిన భాగ్యమా!' అని బదులిచ్చాడు వ్యాపారి. తర్వాత వ్యాపారిని ఆశ్రమంలోని వేంకటేశ్వరస్వామి గుడి దగ్గరికి వెళ్లి స్వామివారి మూర్తి ముందు నిల్చుని ఫొటో తీసుకోమన్నాడు గురువు. గంట తర్వాత వ్యాపారికి ఫొటో ఇచ్చాడు గురువు. ఆ చిత్తరువును వ్యాపారి ఆసక్తిగా గమనించసాగాడు. కాసేపటికి గురువు 'స్వామితో దిగిన ఫొటోలో మీరు మొదటగా స్వామిని చూశారా, లేక మిమ్మల్ని మీరు చూసుకున్నారా?' అని వ్యాపారిని ప్రశ్నించాడు. 'నన్నే చూసుకున్నాను' అని అతను బదులి చ్చాడు. గురువు చిన్నగా నవ్వి.. 'అన్నీ వదిలేశావన్నావే! కానీ, నీపై నీకున్న వ్యామోహాన్ని ఇంకా వదులుకోలేదు. అందుకే ఆ బ్రహ్మాండనాయకుడైన శ్రీనివా సుడి పక్కన నిలబడి దిగిన ఫొటోలో.. ముందు స్వామిని కాకుండా, నిన్ను నువ్వు చూసుకున్నావు. సేవ చేయాలనే ఆసక్తి ఒక్కటీ ఉంటే సరిపోదు. ముందుగా వ్యామోహాన్ని త్యజించాలి. అదే సేవ చేయడానికి తొలిమెట్టు' అని చెప్పాడు. వ్యామోహాన్ని విసర్జిస్తే గానీ, పూర్తిగా సేవ చేయలేమని తెలుసుకున్నాడు వ్యాపారి.



ఆధ్యాత్మికం

## కలియుగ శ్రీనివాసుడి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలి

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై కలియుగ శ్రీనివాసుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలియుగ శ్రీనివాసుడి దయ, కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కౌన్సిలర్లు భరత్, నవనీత మల్లేష్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, బాలరాజు యాదవ్, కృష్ణ యాదవ్, నాయికోటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటుతో బాటసారులు, వాహనదారులకు ఎంతో దోహదం

- కార్పొరేటర్ రావుల శేషగిరి




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** వేసవి తాపానికి అల్లాడుతున్న బాటసారిలు వాహనదారుల దాహార్తి తీర్చుటకు రోడ్ల వెంబడి ఏర్పాటు చేసే చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. ఆదివారం గాజులరామారం డివిజన్ రవి నారాయణ రెడ్డి నగర్ ఈస్ట్ లో శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం వద్ద శ్రావణ్, రాంబాబు, సూర్య, సంతోష్, భాను, ఈశ్వర్, సతీష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, దయాగుణం కలిగిన ఎవరైనా ముందుకు వచ్చి రహదారుల వెంట మరిన్ని చలివేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నారాయణ, డివిజన్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత వాగ్దానాలు కాదు... ప్రజా సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** మోసపూరిత వాగ్దానాలు కాదు ప్రజా సంక్షేమం అభివృద్ధి ముఖ్యమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ టీఎస్ఐఐసి కాలనీలో ఏర్పాటుచేసిన చేరికల కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, టీఎస్ఐఐసి కాలనీ మాజీ అధ్యక్షులు నేతి రాజు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేతి రాజుకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హామీలను మించి అభివృద్ధి చేశామని, కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని కుంటు పరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు చెక్క సురేష్ బాబు, సాయిబాబా, రోషన్,రహమాన్,సాంబశివరావు, జనార్దన్ రెడ్డి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు నేతలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని వారి నివాసంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కలిసిన వారిలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, తలారి సాయి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, మహేందర్, సురేంద్ర కుమార్ యాదవ్, వెంకటేష్, గోల్కొండ శ్రీను, ఇతర ముఖ్య నాయకులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీ అనుభవాలు భావితరాలకు బంగారు బాటలు వేయాలి

- సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** సీనియర్ సిటిజన్స్ అనుభవాలు భావితరాలకు బంగారు బాటలు వేసేలా చూడాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. సూరారం డివిజన్ టీఎస్ఐఐసి కాలనీ సీనియర్ సిటిజన్స్ భవనంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సభ్యులను కుటుంబ సభ్యులు భారంగా కాకుండా వారితో సఖ్యతగా ప్రేమగా ఉన్నట్లయితే రేపు మన పిల్లలు కూడా మనతో ప్రేమగా ఉంటారన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను శాలువాతో ఘనంగా సత్కరించారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీ అధ్యక్షులుగా భాస్కర్ రాజు, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి సాగర్, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, కె.వి సుబ్బయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిల్లయ్య, జాయింట్ సెక్రెటరీ ఎస్.బసవ పున్నయ్య, సుజాత, కమిటీ సభ్యులు వీరాచారి, షేక్ అబ్దుల్ జబ్బర్, వెంకటేశ్వరరావు, గౌరవ సభ్యులు గిరిధర్, అమ్మాజీ, సుజాత, సలహాదారులు సురేష్ బాబు, కోటి నాగేశ్వరరావు, నర సింహాచార్యులు, వెంకట రమణారెడ్డిలు ఎన్నికైనారు. వీరందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు చెక్క సురేష్ బాబు, సాయిబాబా, రోషన్, రెహమాన్, సాంబశివరావు, జనార్దన్ రెడ్డి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.




## మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుటకు మహిళలు ముందుండాలి





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుటకు మహిళలు ముందుండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ మహిళలకు సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకర్గం గాజులారామారం డివిజన్ దేవేందర్ నగర్లో గంగుల అంజలి యాదవ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యాలయం ప్రారంభోత్సవానికి మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రడ్డి అతి భారీ మెజార్టీతో గెలిపించుటకు పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా ఉండి శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మి, జనరల్ సెక్రటరీ రఫియా బేగం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్ముని శ్రావణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి. లాయక్, 130 డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఆరిఫ్ భాయ్, రషీద్ బేగ్ , రెహానా బేగం, శ్రీలత, ఫరహీన్, గఫ్ఫార్ , రహీం, కలీం, అజయ్, అనిల్ రెడ్డి, అజీమ్, ఎన్ స్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ సేవ దళ్ మెంబెర్స్ , మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోలన్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జిల్లా కమిటీ మాజీ జాయింట్ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీలో చేరిక

- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మాజీ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ జాయింట్ సెక్రటరీ గుండు దుర్గా ప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బచ్చలకూరి వీరయ్యతో కలిసి ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లోవెలసిన శ్రీవరసిద్ధి వినాయక, రజకసంఘం కుటుంబ సభ్యులందరూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజల కోసం ఎంతో పరితపిస్తున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలనినిర్ణయించుకొని పార్టీలో చేస్తున్నట్లు గుడ్డు దుర్గాప్రసాద్ బచ్చలకూరి వీరయ్యలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కొలను శ్రీనివాసరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు గురుమూర్తి, అప్పారావు, శ్రీనివాసులు, అడ్డాల అప్పారావు, వెంకన్న, అడవి వెంకన్న, సూరిబాబు, సురేష్ తదితరులు పార్టీలో చేరారు.

## చోరీ విషయం చెప్పాడని బాలుడిని చంపాడు.. ఆ తర్వాత సెల్ టవర్ ఎక్కి..



**సంగారెడ్డి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేటలో దారుణం జరిగింది. ఓ రౌడీ షీటర్.. బాలుడిని చంపి సెల్టవర్పైనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేట పట్టణంలో ఓ దుకాణంలో నాగరాజు అనే రౌడీషీటర్ కేబుల్ వైర్లు చోరీ చేశాడు. అయితే, ఈ దొంగతనం విషయాన్ని వేఖర్ (13) అనే బాలుడు చెప్పాడు.. ఈ విషయాన్ని బయటకు చెప్పాడని శేఖర్ పై కక్ష పెంచుకున్నాడు నాగరాజు.. ఈ క్రమంలో.. శనివారం రాత్రి మాట్లాడాలని చెప్పి శేఖర్ ను పిలిచిన నాగరాజు.. గుట్టుచప్పుడు కాకుండా తీసుకెళ్లి దారుణంగా చంపేశాడు. అనంతరం బాలుడి మృతదేహం కనిపించకుండా బావిలో పడేశారు. ఈ క్రమంలోనే.. ఓ వ్యాపారిని డబ్బులు కావాలంటూ అడగ్గా.. అతను ఇచ్చేందుకు నిరాకరించాడు.. దీంతో డబ్బులు అడిగితే ఇవ్వలేదని ఆ వ్యాపారిపై కత్తితో దాడి చేశాడు. అతని నుంచి తప్పించుకున్న వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. దీంతో రౌడీషీటర్ నాగరాజును అరెస్టు చేసేందుకు ఆదివారం ఉదయం పోలీసులు గ్రామానికి వెళ్లారు. పోలీసులను చూసిన నాగరాజు భయపడి గ్రామంలోని సెల్టవర్ ఎక్కాడు. చోరీ విషయంలో తన పేరు చెప్పినందుకు బాలుడిని చంపి బావిలో పడేశానని.. పైనుంచి చెప్పాడు. దీంతో పోలీసులు బావిలోని బాలుడి మృత దేహాన్ని బయటకు తీశారు. అయితే, ఈ సమాచారం అందుకున్న బాలుడి బంధువులు పెద్ద ఎత్తున సెల్టవర్ వద్దకు చేరుకోవడంతో.. వారు దాడి చేస్తారని భయపడిన నాగరాజు.. సెల్ టవర్ పైనే.. అక్కడ ఉన్న వైర్లతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నాగరాజుపై గతంలో చాలా కేసులు ఉన్నాయని.. వ్యాపారులు, దుకాణదారులపై తరచూ దాడులకు పాల్పడుతూ డబ్బులు తీసుకునేవాడంటూ స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** కాప్రా సర్కిల్ నాచారంలోని ప్రధాన రహదారిపై పోలిమేరపై అంతస్తులో ఆదివారం సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ అత్యాధునిక పరికరాలతో కంటి ఆపరేషన్ లను కూడా చేసే సదుపాయాలు కలిగిన ఆస్పత్ని ఏర్పాటు చేయడం అభినం దనీయమని, హాస్పిటల్ నిర్వహకులు డాక్టర్ వరప్రసాద్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, కాలేరు జై నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా.. ఓట్లు అడగడం సమంజసం కాదు



**ఖమ్మం, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం ముందుకు వెళ్ళిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హత్యా రాజకీయం జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదా..? అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమ సమయంలో రక్తపు బొట్టు కిందపడకుండా రాష్ట్రాన్ని సాధించుకున్నామని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు వచ్చి ప్రజలను ఓట్లు అడగడం సమంజసం కాదన్నారు పువ్వాడ అజయ్ కుమార్. మీకు అనుకూలంగా ఉన్న ఛానెల్, పేపర్ లలో కథనాలు రాపిస్తే నిజాలు అయిపోవు అని గుర్తించాలన్నారు. సుపారి ఇచ్చాం అంటున్నారు.. మన జిల్లాకు, రాష్ట్రానికి సూపారి ఇచ్చే అలవాటు లేదు, ఇది తెలంగాణ.. బీహార్, రాయలసీమ ప్రాంతాలు కాదని, ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేశామే తప్పా, ఇటువంటి చర్యలకు మేము ఎప్పుడు పాల్పడలేదు.. పాల్పడం కూడా అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..'అప్పటి మాజీ మంత్రి మీద దాడికి కుట్ర చేశాం అంటున్నారు, ఆయనకు పేరు వస్తుంటే దాడి ఎందుకు చేస్తాం. పార్లమెంట్ ఎన్నికలు వస్తుంటే మీరు ఇచ్చిన హామీలు నేరవేర్చలేదు, ఇప్పుడు ఎలా ఓట్లు అడగాలో అర్థం కాక అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. నిజంగా మీకు దమ్ము ధైర్యం ఉంటే పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిజమని తేలితే చట్టరీత్య చర్యలు తీసుకోండి. ఇస్తామన్న హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు తూచ్ అనడం సరికాదు. నాపై, మా పార్టీ నాయకులపై చేసిన ఆరోపణలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే వ్యతిరేకత వచ్చి నామా నాగేశ్వరరావుకు అనుకూలంగా సర్వే లు వస్తున్నాయి.' అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అధికారంలోకి రాగానే 6 హామీలు నెరవేరుస్తామని మాట తప్పరు. కాంగ్రెస్ పార్టీ మీద అన్ని వర్గాల్లో ఉన్న ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, 10 ఏళ్లు సుభిక్షంగా ఉన్న రాష్ట్రాన్ని, పుష్కలంగా ఉన్న నీళ్లను ఎండబెట్టి కరువు తీసుకుని వచ్చారన్నారు. మన జిల్లాలో కూడా పంట నష్టం వచ్చింది, మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం.. పంట నష్టపోయిన వారికి నష్టపరిహారం ప్రకటించాలని కానీ ప్రభుత్వం పట్టించుకోలేదని, మేము రాష్ట్రంలో, కేంద్రంలో రాష్ట్రం తరపున పోరాడుతాం. నెల నుండి మేమంతా మొదటి విడతగా అన్ని మండలాల్లో ప్రచారం నిర్వహించామన్నారు పువ్వాడ అజయ్ కుమార్. జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఎన్నో సమస్యలు వచ్చాయి. రైతు బంధు కూడ ఇప్పటికీ రైతుల ఖాతాలో పడలేదని, తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో ఆశీర్వదిస్తారు. 17 వ లోక్ సభలో 4 బీజేపీ, 3 కాంగ్రెస్ వాళ్లు ఉన్నారు తెలంగాణ రాష్ట్రం గురించి లోక్ సభ లో ఏ ఒక్కరూ మాట్లాడలేదన్నారు. తెలంగాణ ప్రజల తరపున కొట్లడింది కేవలం బీఆర్ఎస్ పార్టీనే. ఇవన్నీ తెలంగాణ ప్రజలు గమనించాలని, మన తెలంగాణ గొంతుక పార్లమెంట్ లో వినిపించాలి అంటే బీఆర్ఎస్ ఎంపీ లను అధిక సంఖ్యలో గెలిపించాలి. ఈ నెల 29 న జిల్లాలో మన నాయకుడు జిల్లాకు రానున్నారు, భారీ రోడ్ షో ఉంటుంది, ఆ రోజు రాత్రి ఇక్కడే మన నాయకుడు బస చేస్తారని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యసభ సభ్యులు, ఎంపీ గాయత్రి రవి మాట్లాడుతూ.. గత 20 రోజులుగా నామా నాగేశ్వరరావు ప్రచారం నిర్వహిస్తున్నామని, ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసిన నాయకుడు, ఖమ్మం జిల్లాకు రహదారులు వచ్చేలా చేసిన నాయకుడు నామా నాగేశ్వరరావు అని ఆయన అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ బీజేపీ కి బి-టీం అంటారు. బీజేపీ ప్రవేశ పెట్టిన రైతుల చట్టాలను వ్యతిరేకించింది మేమే అని ఆయన అన్నారు. మళ్ళీ ఒకసారి ఖమ్మం జిల్లా అభివృద్ధి తో ముందుకు వెళ్ళాలి అంటే నామా నాగేశ్వరరావుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకుని అన్ని సంక్షేమ పథకాలతో రాష్ట్రం ముందుకు వెళ్ళిందని, రాష్ట్ర ప్రజలు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తా అంటే నమ్మి ఓటు వేస్తే మోసం చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొదలు పెట్టి ఖమ్మం కు కూడా తీసుకుని వచ్చారని ఆయన అన్నారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు



**కాప్రా, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ సాయి నగర్లోని మద్దోజు సందీప్ కుమార్, రేఖ ల కుమార్తె అక్షయ నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి తాతయ్య, నానమ్మ, బాబాయి, పెదనాన్నలతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిన్నారి అక్షయను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎం సంపత్, ఎం సంతు, బిఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారు

**చత్తీస్ఘఢ్, (నినాదం న్యూస్):** లోక్సభ ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ ముమ్మరం చేసింది. చత్తీస్ఘఢ్లోని రాజ్నంద్గావ్లో ఆదివారం జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కాషాయ పార్టీ లక్ష్యంగా విమర్శలతో విరుచుకుపడ్డారు. బీజేపీ నేతలు ప్రతిచోటా తమకు 400 స్థానాలు వస్తాయని చెబుతున్నారని, అదే జరిగితే వారు రాజ్యాంగాన్ని మార్చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యున్నత రాజ్యాంగం కోసం దేశంలో ఎంతోమంది గొప్ప వ్యక్తులు తమ జీవితాలను ధారబోశారని ఆమె పేర్కొన్నారు. రాజ్యాంగం మహిళలకు సమానత్వ హక్కు, ఆదివాసీలకు నీరు, అటవీ హక్కులను ప్రసాదించిందని చెప్పారు. అలాంటి రాజ్యాంగాన్ని కేవలం అధికారం కోసం పాకులాడే కాషాయ పార్టీ మార్చాలని కోరుకుంటోందని ప్రియాంక గాంధీ దుయ్యబట్టారు. కాషాయ పాలకులు ప్రజల హక్కులను నిర్వీర్యం చేయాలని, రిజర్వేషన్లను నిర్వీర్యం చేయాలని కోరుకుంటున్నారని విమర్శించారు.

## ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**- పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంబించిన ఎంపీలు వద్దిరాజు, నామ, మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాతా మధు.**



**ఖమ్మం ఏప్రిల్21, ( నినాదం న్యూస్):** ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 2లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతుబంధు రూ. 15వేలకు, పింఛన్ రూ. 4వేలకు పెంచుతామని, వరి క్వింటాలుకు రూ. 500 రూపాయలు బోనస్ గా చెల్లిస్తామన్న కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం తెలంగాణ భవన్‌లో శనివారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి తదితరులతో కలిసి పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రదర్శించి ప్రారంభించారు.

## ఖమ్మంలో హత్య రాజకీయాలకు తావులేదు

**- మంత్రి తుమ్మలపై దాడి చేయాలనుకోవడం నీచమైన చర్య**
**- విలేకరుల సమావేశంలో ఏలూరి, సైదులు**



**ఖమ్మం ఏప్రిల్21, ( నినాదం న్యూస్):** ఖమ్మంలో హత్య రాజకీయాలకు తావు లేదని, గత ఎన్నో సంవత్సరాలుగాప్రశాంతంగా ఉన్న ఖమ్మం వాతావరణని బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి భూ దందాలతో పాటు, హత్య రాజకీయాలు పెరిగాయని జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఏలూరు శ్రీనివాసరావు, కార్పొరేటర్లకావత్ సైదులు అన్నారు. ఖమ్మం నగర పరిధిలోని ఐదో డివిజన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి తెలంగాణ ప్రాంతంలో ప్రతిపక్ష నాయకులపై దాడులు పెరిగాయని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోమంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై దాడి చేయుటకు కుట్రలు పన్నారని వార్తలు వస్తున్నాయని, దీనిలో భాగంగా రిక్కీ సైతం నిర్వహించారని తెలుస్తుందని అన్నారు. ఈ కుట్ర పైరాష్ట్ర ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టాలని వారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బొందిలి నాగేంద్ర సింగ్, పల్లె పోయిన చంద్రం, ఎల్లంపల్లి హనుమంతరావు, తమ్మినేని వెంకటేశ్వర్లు, చల్లా రామకృష్ణ, కృష్ణవేణి, దానయ్య, బందు వెంకటేశ్వర్లు, తోట సైదులు సైదులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలపై హత్యకుట్ర హేయమైన చర్య

**- రఘునాధపాలెం మండల కాంగ్రెస్ నాయకులు**



**ఖమ్మం ఏప్రిల్21, ( నినాదం న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై దాడికి కుట్ర పనడం హేయమైన చర్యని రఘునాధపాలెం మండల కాంగ్రెస్ నాయకులుఅన్నారు. శనివారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాధపాలెం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులుమారం కరుణాకర్ రెడ్డి, బాలాజీ నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీల్లో విమర్శ చేసుకోవడం సర్వ సాధారణమని, కానీ ప్రత్యర్థి నాయకులను హతమార్చాలని కుట్రలు చేయటం సిగ్గు చేటుని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నలుగురు ముఖ్యమంత్రిల దగ్గర మంత్రిగా పనిచేసే జిల్లాను అగ్రభాగాన నిలిపిన తుమ్మలపై ఇలాంటి కుట్రలకు పాల్గొని విధంగా ప్రోత్సహించడంసరికాదని అన్నారు.కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన దగ్గర నుండిరాష్ట్రంలో దోచుకోవడం, దాచుకోవడంఅనే నినాదం తప్పఅభివృద్ధి చేసింది ఏమీ లేదని వారన్నారు. అనంతరం తుమ్మల హత్య కుట్రకు పనినా వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలనిస్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సొసైటీ చైర్మన్ తాత రఘురాం, వివి పాలెం ఎంపీటీసీ యర్రగర్ల హను మంతరావు, గుడిపూడి రామారావు, తమ్మిని నాగేశ్వరరావు, తక్కెలపాటి భద్రయ్య, బానోతు లాల్ సింగ్, తారా దేవి, బోయిన వెంకట్ నర్సయ్య, బండి వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలుజరుగుతున్న..పట్టించుకోనిఅధికారులు





**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి 7 వ కిలోమీటర్ రాయి రామకృష్ణా పురం స్టేజి పందిళ్ళ పల్లి రైల్వే స్టేషన్ 8వ కిలోమీటర్ మద్యలో మిర్చి గోడౌన్ దగ్గర కొన్ని నెలల క్రితం రోడ్ మరమ్మతులో భాగంగా కరెక్ట్ గా మోరీ మద్యలో రోడ్ కు ఇరువైపులా పెద్ద పెద్ద గుంటలు తీసి మరమ్మతులు చేయడం మర్చిపోయారు. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్ కు ఇరువైపులా గుంటలు తీసి మద్యలో రోడ్ వదిలి పెట్టారు. ఈ రోడ్ గుండా వందలాది వాహనాలు తిరుగుతుంటాయి, గత 2 నెలల నుంచి ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. రోడ్ కు ఇరువైపులా మోరీల వద్ద భయంకరమైన లోయ ఇరువైపులా ఉంది,కారులు, ద్విచక్ర వాహనాల వారు ఎక్కడ నుంచో రావడం రోడ్‌కు రెండు వైపులా గుంటలు ఉండటంతో వాటిని తప్పించబోయి ఎదురుగా వస్తున్న వారిని గుద్దటం దెబ్బలు తగిలి ఆస్పత్రుల పాలు కావడం, ఇదీ నిత్యం జరుగుతున్న వ్యవహారం. అయినా అదికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే అదికారులు స్పందించి రోడ్ మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

# ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త పాటించాలి




**ఖమ్మం, ఏప్రిల్ 21, ( నినాదం న్యూస్):** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగవద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆశ, ఎ.ఎన్.ఎం.ల వద్ద, అంగన్ వాడీలలో ఓ.అర్.ఎస్. ద్రావణం అందుబాటులో ఉంచినట్లు, పి.హెచ్.సి.ల యందు ఓ.ఆర్.ఎస్. ద్రావణం, ఐ.వి. ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను ధరించాలని, ద్విచక్ర వాహానాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు. వేడి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలనీ, వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి, వెలుతురు ఆడడానికి తలుపులు, కిటికీలను తెరవాలని, ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలని, ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు నొప్పికి దారి తీయవచ్చుని అన్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని, నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చుని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలతో ఉన్న ఇట్టి పోస్టర్లు ప్రదర్శించాలని, బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, ఎస్డీపివో నీలోహన, అధికారులు తదితరులు ఉన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా చందా లింగయ్య నామినేషన్

**- కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చిన గిరిజన సంఘాలు**



**మణుగూరు, ఏప్రిల్ 21( నినాదం న్యూస్):** మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో రాజకీయాలు పెను మార్పులకు తావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గిరిజన సంఘాల నేత మాజీ ఎమ్మెల్యే మాజీ జడ్పీ చైర్మన్ అనేక హోదాల్లో కొనసాగిన చందా లింగయ్య గత కొంతకాలం నుంచి ఇంటికే పరిమితం అవుతున్నారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ ఆయన్ను గుర్తించి రాజకీయాల్లోకి ఆహ్వానించింది. ఈ తరుణంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనయుడికి అసెంబ్లీ టికెట్ కావాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ పై ఒత్తిడి చేసిన పట్టించుకోలేదు. అయినా సర్దుకుపోయాడు ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటుకి పోటీ చేసే ఉద్దేశంతో గిరిజన సంఘాల ఐక్యత తో కాంగ్రెస్ హై కమాండ్ ఢిల్లీ స్థాయిలో లావింగ్ నడిపిన ఫలితం దక్కలేదు. దీంతో మనస్థాపానికి గురైన లింగయ్య కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా రేపు సోమవారం మహబూబాబాద్‌లో నామినేషన్ వేస్తున్నారు. చందా నామినేషన్ కోసం గిరిజన సంఘాలన్నీ ఐక్యతతో ముందుకు వచ్చినట్లు సమాచారం. తుడుం దెబ్బ పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. దీంతో మహబూబాబాద్ పార్లమెంటుకి ఇప్పటివరకు త్రిముక పోటీ అనుకున్న నేపథ్యంలో నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే స్థానిక పార్టీ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేలు ఎంపీ అభ్యర్థులు చందా లింగయ్యను శాంతింప చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. ఇదే విషయాన్ని స్థానిక నాయకులు రాష్ట్ర కమిటీకి కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు సమాచారం ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలా ద్వారా తెలుస్తుంది. చందా లింగయ్య దొర కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపులకు లొంగే పరిస్థితి లేనట్లు సమాచారం. లింగయ్య వెనకాల గిరిజన సంఘాలు తుడుం దెబ్బ నాయకులు అత్యంత బలంగా ఉన్నట్లు తెలుస్తుంది. నామినేషన్ విషయంలో చందా లింగయ్య నిర్ణయం వెనక్కి తీసుకునే అవకాశం లేనట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గిరిజన సంఘాల ఐక్యతతో ముందుకు వెళ్లిన లింగయ్య చివరి వరకు గిరిజన సంఘ నాయకులు సూచనల మేరకే నడిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పో రిక బలరాం నాయక్ గెలుపు ధీమాపై నీలి నీడలు కమ్ముకున్నట్లు తెలుస్తుంది. దీంతో గెలుపు ధీమాలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చందా లింగయ్య నిర్ణయం భారీ షాక్ ఇచ్చినట్లు అయింది. కాంగ్రెస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న గిరిజన సంఘ నేతలతో మంతనాలు జరపాల్సిందే తప్ప చందా లింగయ్య చేతిలో ఏమీ లేనట్లు తెలుస్తుంది. మహబూబాబాద్ పార్లమెంటు నిర్ణయంలో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ బంజారా జాతి అభ్యర్థులకి కొమ్ము కాస్తుంది తప్ప గిరిజనులకు ఎప్పుడు న్యాయం చేసిన దాఖలాలు లేవని గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న చందా లింగయ్య దొర ఎమ్మెల్యేగా జడ్పీ చైర్మన్గా రాష్ట్ర ట్రైకర్ చైర్మన్‌గా ఎన్నో పదవులు చేపట్టిన ఆయనను మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ కేటాయించ కపోవడంపై తుడుం దెబ్బ నాయకులు ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తుంది. గిరిజన సంఘాలను గిరిజన బిడ్డలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి చందా లింగయ్య నిర్ణయం పెద్ద షాక్ గానే చెప్పుకోవచ్చు. చందా లింగయ్య నిర్ణయంతో మహబూబాబాద్ పార్లమెంటు రాజకీయ పరిస్థితులు ఒక్కసారిగా తార్మర్ అయిపోయినట్లు సమాచారం. స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు గిరిజన సంఘాలు ప్రకటించేసాయి.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి...ఆల్ రౌండ్ స్పోర్ట్స్ స్టార్

**- క్రీడలకు పెద్దపీట, కోచ్ లకు ప్రోత్సాహం**
**- ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**



**ఖమ్మం ఏప్రిల్21, (నినాదం న్యూస్):** స్వతహాగా క్రీడాకారుడు అయిన ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఆదివారం నాడు సర్దార్ పటేల్ స్టేడియంలో సందడి చేశారు. మార్నింగ్ వాక్ లో భాగంగా అయన ఉదయాన్నే స్టేడియం చేరుకొని వాకింగ్ చేస్తూ వాకర్లను పలకరించారు. విద్యార్థి దశలో దాదాపు అన్ని ప్రధాన ఆటల్లో ప్రవేశం ఉన్న వినోద్ రావు గోల్ఫ్ లో జాతీయ స్థాయిలో అనేక టోర్నమెంట్‌లలో పాల్గొని ప్రతిభ చూపారు. వారి కుమారుడు వినయ్ రావు రాష్ట్ర స్థాయి అథ్లెట్ కూడా వినోద్ రావు ఆర్చరీ, బాస్కెట్ బాల్, టెన్నిస్, బాడ్మింటన్ కోర్టులలో దిగి కాసేపు ఆడి క్రీడాకారులతో, కోచ్‌లతో మాట్లాడారు. తనకు క్రీడల ప్రాముఖ్యం తెలుసునని, వాకర్స్‌కు, క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తాను ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆటగాళ్ల జీవితాల్లో కోచ్‌ల పాత్ర ఎంతో ఉందని, వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని చెప్పారు. పలువురు వాకర్లు తమకు మోడీ పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేయడం సంతోషం కలిగించిందని వినోద్ రావు తెలిపారు. వినోద్ రావు తో పాటు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, 2టౌన్ అధ్యక్షులు తాజ్నోత్ భద్రం, అర్బన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, భిక్షపతి చావా కిరణ్,రీగన్ ప్రతాప్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయురాలకు ఘన సన్మానం



**ఆళ్లపల్లి ఏప్రిల్ 21, (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని పునీత పౌలు పేతురు దేవాలయంలోనూ, శాంతి విద్యనికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని ప్రధానోపాధ్యాయురాలుగా గత 6 సంవత్సరాల నుండి అనేక ఆధ్యాత్మిక, సామాజిక సేవలను అందించిన తరుణంలో డిఎస్ఎస్ సభ ప్రవీణ్షనల్ సిస్టర్ శిల్ప ఆదేశాల మేరకు సారపాకలోని రెడ్డిపాలెం పాఠశాలకు బదిలీ అవుతున్న శుభ సందర్భంలో ఫాదర్ కూరపాటి యాకోబు ఆధ్వర్యంలో, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు కర్కపల్లి నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, సంఘ సభ్యుల సమక్షంలో ఘన సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. మనమందరం చాలా బాధపడాలి ఎందుకంటే మన ఆళ్లపల్లి స్కూల్లో విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉండేలా కృషి చేశారు. స్వర్ణ పేరులోనే స్వర్ణం మనసు బంగారం శాంతి విద్యానికేతనంలో ప్రశాంతంగా విద్యార్థులందరికీ అందించారు. మృదుస్వభావి కరుణామయురాలు నిరంతర శ్రమజీవి నిత్య కృషివలురు ఓర్పు కలవారు నేర్పరి మాటకారి పరోపకారి, అపరమేధావి, మార్గదర్శకురాలు మంచినిపంచేవారు, తేజోమయురాలు, మితభాషినణి, దర్శనీకురాలు విజయురాలు, స్నేహశీలి ,సంఘజీవి. 6సంవత్సరాల పాటు విద్యార్థుల జీవితాలు విజ్ఞాన దివ్య జ్యోతులు వెలిగించి శ్రీ విద్య శాంతి విద్య నికేతన్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు నిర్వహిస్తూ ఆదివారం రోజున బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారికి అభినందనల విద్యార్థుల జీవితాల్లో భవ్యదివ్య తేజోమయ వెలుగులు వెలుగులు నింపి పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మహా ఉపాధ్యాయురాలు. పాఠశాలలోని విద్యార్థులందరికీ వారి యొక్క శారీరక, మానసిక ఉల్లాసాన్నికీ క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులందరికీ మేడం నాయకత్వంలో మంచి విద్యను అందజేశారు. ఆదివారం చర్చిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, పిల్లలందరిని ప్రోత్సహించేలా బహుమతులు ప్రధానం చేశారు. మేడం ప్రధానోపాధ్యాయినిగా కాకుండానే సమాజ సేవలో ముందున్నారు. మన ఆళ్లపల్లి మండలం నుండి విడిచి వెళుతున్నందుకు మనం చాలా మంచి వ్యక్తిని దూరం అవుతున్నాం, మేడం గారు బదిలీపై వెళ్తున్న పాఠశాలను కూడా ప్రథమ స్థాయిలో నిలపాలని మనందరం కోరుకుందాం. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ చాంధాల్, దామరిస్, స్వర్ణ, జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, సంఘ నాయకులు కరకపల్లి నాగేష్, రాంబాబు, రామ్మూర్తి, కిరణ్, బన్నీ, సచిన్, నవీన్, సులోచన లక్ష్మి జయమ్మ, సుగుణ, రాజీ, మంగ, యేసుమని, తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తూ వ్యక్తికి తీవ్ర గాయాలు చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి..

**పెనుబల్లి ఏప్రియల్ 21( నినాదం న్యూస్):** పెనుబల్లి మండలంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం మేడిశెట్టి వారి పాలెం గ్రామానికి చెందిన పాశం వెంకటేశ్వరావు పెనుబల్లి మండలం అగ్రహారం గ్రామంలో బంధువుల ఇంట పెళ్ళికి హాజరై తిరుగు ప్రయాణంలో మోటార్ బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తలకి బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రుడి బంధువులు స్థానికుల సహాయంతో పెనుబల్లి ప్రభుత్వఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విఎం బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



# ఆమ్ బజార్ ట్రాఫిక్ కష్టాలు తీరేదెప్పుడో..

**- దశాబ్దాలుగా ఆమ్ బజార్ ను వెంటాడుతున్న సమస్య.. - ఎక్కడపడితే అక్కడ వాహనాల నిలుపుదల..**
**- రహదారికి ఇరువైపులా వ్యాపార వస్తువులు - ఇబ్బందులు పడుతున్న ప్రజలు.. - విస్తరణ జరిగి ఉంటే ఈ సమస్యలు ఉండేవి కావు - ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకునేనా..?**

**ఇల్లందు,ఏప్రిల్21(నినాదం న్యూస్):** పట్టణంలోని ఆమ్ బజార్‌లో ట్రాఫిక్ సమస్య సుదీర్ఘకాలంగా వేధిస్తోంది. ప్రధాన రహదారుల కన్న ఆమ్ బజార్ లో వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేయడంతో తరచుగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వాహనదారులు ఇష్టానుసారం వ్యవహరించడంతో ప్రయాణించాలంటే వాహనదారులు విసుకు చెందుతున్నారు. చుట్టూ పక్కల గ్రామాలకు ఇల్లందు కేంద్రం కావడంతో సుమారు అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజు ఆమ్ బజార్ వస్తుంటారు. వ్యాపార సముదాయాలకు వచ్చిన వినియోగదారులు,ఆటో డ్రైవర్లు తమ వాహనాలను రోడ్లపై నిలిపి వేయడంతో స్థానికులతో పాటుగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన లోడింగ్ అన్ లోడింగ్ వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఆమ్ బజార్ రోడ్డు వెడల్పు చేయాలని ప్రతిపాదనలు ఎప్పటినుంచో ఉన్నప్పటికి అప్పటి మంత్రి ఎమ్మెల్యే రాజకీయ స్వలాబంతో ఓటు బ్యాంకు కొరకు నిలిపివేశారు. కాగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రధాన కూడలిలో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పేలా చర్యలు తీసుకుంటారో లేదు వేచి చూడాలి. నాయకులు, అధికారులు స్పందించి ఆమ్ బజార్ ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని పట్టణస్థులు, వాహనదారులు కోరుతున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :**
పరకాల పురపాలక సంఘం వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. అదేవిధంగా పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఒంటేరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, మాజీ కౌన్సిలర్ బండారి కృష్ణ, సింగల్ విండో పరకాల మాజీ డైరెక్టర్ బండి శ్రీధర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 నినాదం న్యూస్ :**
మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో పోలారం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల లక్ష్మినారాయణ అనే వ్యక్తి గుడుంబా తయారీ కేంద్రం ఏర్పాటు చేసి తయారు చేసిన గుడుంబా ను వివిధ ప్రాంతాలకు అమ్ముతున్నాడానే సమాచారం మేరకు అట్టి ప్రదేశం పై దాడులు చేసినట్లు తెలిపారు. దాడుల్లో 60లీటర్ల గుడుంబాను స్వాధీనం పరచుకొని 400లీటర్ల పానకం ను ధ్వంసం చేయడం తో పాటు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి. మహేందర్ కుమార్ యాదవ్ తెలిపారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 నినాదం న్యూస్ :**



భూపాలపల్లి మండలం మొరాంచపల్లి గ్రామంలో పరకాల భూపాలపల్లి జాతీయ రహదారిపై బైక్ పై వెళ్తున్న కానిస్టేబుల్ పసునూరి శివకుమార్ బైక్ అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాల పాలైన సంఘటన చోటు చేసుకుంది. అతని పరిస్థితి విషమించడంతో 108 వాహనం ద్వారా వరంగల్ హాస్పిటల్ కు తరలించారు.

## ఛత్తిస్ ఘడ్ మావోయిస్టు ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచరణ జరిపించాలి

### -రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 నినాదం న్యూస్ :**
దేశంలోని ఖనిజ సంపదను బహుళ జాతి సంస్థలకు అప్పగించడం కోసమే నరహంతక బిజెపి మోడీ అమిత్ షాలు ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో దండకారణంలోకి వేలాది సోల్జర్స్ బలగాలను దింపి అమాయక ఆదివాసి బిడ్డలను నిర్బంధించి తీవ్రంగా హింసిస్తూ హత్యలు చేస్తూ మరోపక్క మావోయిస్టు సభ్యులు పార్టీ అంతర్గత సమాచారం కొరకు చిత్రహింసలు పెట్టి కాల్చి చంపి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు ఎన్కౌంటర్ అంటూ కట్టుకథలు అల్లుతున్నారు.హిడ్మా ఆపరేషన్ అంటూ ఒక విప్లవ కారుడి కోసం వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఇన్ ఫార్మర్ వ్యవస్థకు, పోలీస్ వ్యవస్థకు ఖర్చు చేస్తూ వృధా చేస్తున్నారు. నిజంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడాలనే తపన పాలకవర్గాలకు ఉన్నట్లయితే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి. పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలి. పేదల అభివృద్ధి ముఖ్యం కాదు కేవలం విప్లవకారులని అంతం చేయడమే ముఖ్యం అన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుంది.15 రోజుల్లో 70 మందిని ఎన్కౌంటర్ పేరిట హత్య చేశామని అమిత్ షా పత్రిక ముఖంగా ప్రకటించడం సమాజం గమనించాలి . దేశంలో ఇంత శాతం విద్య ఇంత శాతం వైద్యం ఇంతమందికి ఉద్యోగాలు కల్పించామని 10 సంవత్సరాలలో చెప్పలేని మోడీ,అమిత్ షాలు ఆదివాసి బిడ్డల్ని 70 మందిని హత్య చేశామని చెప్పడం సిగ్గుచేటు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద పాసిస్తూ బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి వెంటనే చత్తిస్ ఘడ్అడవుల్లో తిష్టవేసి ఉన్న పోలీస్ బాలగాలని కుంబింగ్ ను నిలిపివేయాలి.అమాయక ఆదివాసీ బిడ్డల్ని భూటకపు ఎన్ కౌంటర్లో హత్య చేసిన పోలీసులకు శిక్ష పడేలా సుప్రీంకోర్టు న్యాయ మూర్తిచే న్యాయ విచారణ జరిపించాలి.చత్తిస్ ఘడ్ ఎన్ కౌంటర్లను అన్నీ విప్లవ శక్తులు, వామపక్షాలు విద్యార్థి యువజన మహిళ మరియు విద్య వేత్తలు,మేధావులు, కవులు, కళాకారులు ముక్తకంఠంతో కండించాలని పిలుపునిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పెద్దపల్లిలో జరిగే మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయండి



**మల్హర్ రావు, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
మల్హర్ రావు మండలంలోని కొయ్యూరు ప్రెస్ క్లబ్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కేసారపు నరేష్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగబోయే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ మాదిగ జాతి ని మోసం చేసిందని మూడు ఎస్సీ రిజర్వుడు పార్లమెంటు నియోజకవర్గాల్లో ఒక్కటి కూడా మాదిగ లకు కేటాయించలేదని అందుకు మాదిగ జాతిని సన్నద్ధం చేయడానికి జరగబోయే సమావేశానికి మాదిగ జాతి, కుల పెద్దలు నాయకులు, పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూసవేర్ల సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు గోదుకుంట్ల సమ్మయ్య, దామర ముత్తయ్య ఇందారపు అరుణ్ మంథని నరేష్, గుర్రం అరవింద్, ఇందారపు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మిలో తులం బంగారం తీసుకుంటే కాంగ్రెస్‌కి ఓటు వేయండి లేదంటే

# కవితమ్మ కార్ గుర్తుకు ఓటు వేయండి

- **పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి, ఎంఎల్‌సి సత్యవతి రాథోడ్**





**కేసముద్రం, ఏప్రిల్ 21, (నినాదం న్యూస్):**
కేసముద్రం మండల కేంద్రము లో బీ అర్ ఎస్ పార్లమెంటరీ సన్నాహక సమావేశం ఆదివారం పార్టీ కార్యాలయం లో అధ్యక్షులు నజీర్ అహ్మద్ ఆధ్వర్యం లో జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం ఎల్ సి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మరియు మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ వి అన్ని దొంగ హామీలని, అబద్ధపు మాటలని అన్నారు, రైతులకు 2 లక్షలు రుణ మాఫీ అని చెప్పి గద్దెనెక్కిన తరువాత ఆ ఊసే లేదన్నారు, ఆడపిల్ల పెళ్ళి లక్ష నూట పదహార్లు తో పాటు తులం బంగారం అని చెప్పిన కాంగ్రెస్ ఒక్కరికైన తులం బంగారం ఇచ్చిందా అని తెలిపారు, ఎంఎల్ఏ గా గెలిచిన ఇన్ని నెలల్లో మురళి నాయక్ ఒక్క రూపాయి కూడా మానుకోట నియోజక వర్గానికి తీసుకురాలేదు అని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఋుణ మాఫీ కానీ, తులం బంగారం కానీ లబ్ధి పొందినవారు కాంగ్రెస్ కు లేకపోతే కార్ గుర్తుకు ఓటు వేయాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. బీ అర్ ఎస్ కు పోరాటం కొత్త కాదని, అబద్ధాల కాంగ్రెస్ పై పొరడటానికి కార్ గుర్తు కు ఓటు వేసి కవితమ్మను గెలిపించాలని మాజీ ఎంఎల్ఏ శంకర్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కవిత మాట్లాడుతూ ఎవ్వరికీ యే ఆపద వచ్చినా మీ ఇంటి ఆడబిడ్డనై మీకు తొడున్నానని, ఇంకా అబద్ధాలు నమ్మి మోసపోయి కాంగ్రెస్ కి ఓటు వేయకండి అని, మీ ఆడబిడ్డనైన నన్ను గెలిపించి మీ ప్రతినిధిగా ప్రశ్నించే గొంతుకగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మహబూబాబాద్ పార్లమెంట్ సీటు కవితమ్మ దే అని మాజీ పట్టణ అధ్యక్షుడు నల్లా కిరణ్ తెలిపారు. ఉద్యమానికి పురిటిగడ్డ కేసముద్రం లో తెలంగాణ వాదులు అంతా బీ అర్ ఎస్ పార్టీ కి అండగా ఉన్నారని, పార్టీ లో స్క్రాప్ అంతా పోతుంది అని ఇది శుభపరిణామం అని కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్, జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి , మండల అధ్యక్షుడు డాక్టర్ నజీర్ అహ్మద్ ,మండల పార్టీ కార్యకదర్శి కమటం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మర్రి రంగారావు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ నీలం సుహాసిని దుర్గేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్జాటోత్ హరీష్ నాయక్ , బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులురావుల రవిచందర్, రాష్ట్ర నాయకులుఊకంటి యాకుబ్ రెడ్డి, మండల నాయకులు బొబ్బిలి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, మండల నాయకులుమోడెం రవీందర్ గౌడ్ ,మాజీ మండల అధ్యక్షులు గుంజపొడుగు కొమ్మల్, మాజీ టౌన్ అధ్యక్షుడు ముత్యాల శివకుమార్,మాజీ ఉప సర్పంచ్ బద్రునాయక్, మాజీ టౌన్ అధ్యక్షుడు నల్ల కిరణ్ ,మండల ఉపాధ్యక్షుడు రేణిగుంట్ల సుధాకర్, మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, తెలంగాణ వాచ్ డాగ్ చిట్యాల వీరన్న, గణపురం రమేష్, రాము, పాయిరాల శరత్ కుమార్, వాంకుడోత్ రవి కుమార్, మిట్ట మిట్టగడపల మహేందర్, వాలియా, అశోక్, తదితరులు పాల్గొన్నారు

## చిన్నారి అక్షయకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

- **అధైర్య పడొద్దు..జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**
- **తల్లిదండ్రులకు నేరుగా ఫోన్ చేసి వాకబు చేసిన జిల్లా కలెక్టర్**
- **తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యశాఖాధికారులను ఆదేశించిన కలెక్టర్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్ కు చెందిన కాజ్ పేట నరేష్, సుమలత దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత సంవత్సరం దీపావళి వేడుకలు సమయంలో తన అన్నయ్య టపాకాయలు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న చిన్నారి అక్షయ (7) బట్టలకు అంటుకుని రెండు కాళ్లు, నడుం వరకు తీవ్రంగా కాలి గాయపడింది. ఈ క్రమంలో తన కూతురును ఎంజిఎం ఆస్పత్రిలో వైద్య సేవలు అందించారు. అక్షయ పూర్తిగా కోలుకోలేదని, రెండు కాళ్లలో ఒక కాలికి ఆపరేషన్ చేయాల్సి వస్తుందని వైద్యులు తెలిపారని, దీనికి కనీసం రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చిన్నారి తండ్రి నరేష్ చెప్పిన విషయమై పాపకు వైద్య సేవలపై స్పందించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తక్షణమే పాపకు వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. వైద్యాధికారుల సలహా మేరకు ఇక్కడ సాధ్యపడకపోతే మెరుగైన వైద్య సేవలకు హైదరాబాద్ పంపిస్తామని అందుకు అయ్యే ఖర్చులకు చెల్లిస్తామని పాప తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందిస్తామని ధైర్యం కల్పించారు.

## ఈవిఎమ్‌ల భద్రతను పర్యవేక్షించిన డిఎస్పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):**
మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణ కు గాను ఎన్నికల కమిషన్ మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గానికి పంపిన ఈవీఎం లకు భారీ భద్రత నడుమ పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్టు డిఎస్పి కె.రాజశేఖర్రాజు తెలిపారు.పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతి గదులలో ఈవీఎం, వివిపాట్లు లు భద్రపరిచిన గదులను శనివారం ఉదయం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కేంద్ర భద్రత సాయుధ బలగాలతో 24 గంటల పాటు రక్షణ కల్పిస్తున్నామన్నారు. ఆయన వెంట ఆర్ఐ. సత్యనారాయణ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



**డోర్నకల్ ఏప్రిల్ 21(నినాదం న్యూస్ ):**
కేంద్ర ప్రభుత్వ పథకాలు మౌలిక వసతుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పది ఏళ్లలో లక్ష కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి పంపిణీ పంపిణీ చేసి తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం అయిందని బిజెపి మరిపెడ మండల ఓబీసీ అధ్యక్షులు పులి శ్రీను అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 221,223,227 వార్డ్ లో బిజెపి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు కోసం ఇంటింటి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.500 ఏండ్ల హిందువుల కల సహకారం చేసి అయోధ్య రామ జన్మభూమిలో భవ్యమైన రామ మందిరం నిర్మించారన్నారు.భారతదేశాన్ని కుల మతాల అతీతంగా అభివృద్ధి పరిచి పేదలకు,రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన దేశ్ క నేత పీఎం నరేంద్ర మోడీ అని అన్నారు. మూడవసారి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.దేశ అభివృద్ధిలో ఓటు ద్వారా మనము కూడా భాగస్వామ్యం కలిగి ఉండాలన్నారు.దేశాన్ని కరోనా మహమ్మారి పట్టిపీడిస్తున్నప్పుడు కరోనాను అత్యంత సామర్థంగా ఎదుర్కొన్న దేశంగా భారతీయులందరికీ ఉచిత వ్యాక్సిన్ పంపిణీ చేసి ప్రజల ప్రాణాలను కాపాడారు.ములుగు లో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, కాజీపేటలో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, కృష్ణానది జలల పంపిణీలో తెలంగాణకు న్యాయమైన వాటా కోసం ట్రిబ్యునల్ ఏర్పాటు,పసుపు బోర్డు ప్రకటనతో నెరవేరిన రాష్ట్ర రైతుల చిరకాల స్వప్నం ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎన్నో తెలంగాణ రాష్ట్రానికి అందజేశారన్నారు.కావున ఓటర్లు ఆలోచించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్వాయి భాస్కర్,వార్డ్ అధ్యక్షులు సాగర్, వార్డు అధ్యక్షురాలు నసీమ,లావణ్య ఇంకా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక పూజలులి

- **ప్రచార వాహనాలను జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే**
- **రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**



**మిర్యాలగూడ ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నీ మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీని అందించడమే లక్ష్యంగా పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంటా సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ నాగు నాయక్ శాగా జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రేణులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందాం



**కోదాడ,ఏప్రిల్ 21(నినాదం న్యూస్):**
కార్మికులందరం ఐక్యంగా ఉండే మన సమస్యలను పరిష్కరించుకుందామని సిఐటియు మండల కార్యదర్శి చిక్కుళ్ల ఉపేందర్ అన్నారు . ఆదివారం నడిగూడెం మండల పరిధిలోని సిరిపురంలో సిఐటియు నూతన గ్రామ కమిటీని ఎన్నుకొని ఆయన మాట్లాడారు . అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు కలిసికట్టుగా ఉండి తమ హక్కులకై పోరాడినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు . కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సిఐటియు ముందుంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మేడేను కూడా విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడిగా రాయపూడి శ్రీను కార్యదర్శిగా పొట్టి శ్రీను గౌరవ సలహాదారునిగా బండారు శ్రీనివాసులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొత్తపల్లి చిట్టి ,జమ్ముల వెంకటేశ్వర్లు, జమ్మల కృష్ణ రాయపూడి లింగయ్య ,కొత్తపల్లి రమేష్, జై పుల్లయ్య, గోపరాజు ,విజయబాబు, మోషయ తదితరులుఉన్నారు.

## లోకసభ ఎన్నికల సందర్భంగా రాజకీయ ప్రకటనల ప్రచారం కోసం తప్పనిసరిగా ఎంసిఎంసి అనుమతిని తీసుకోవాలి

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 21(నినాదం న్యూస్)**
లోకసభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల ప్రచారం కోసం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి) ముందస్తు అనుమతిని తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు.సోషల్ మీడియా (వాట్సాప్, ట్విట్టర్, ఫేస్ బుక్ ఇన్స్టాగ్రామ్) తో పాటు, ఎలక్ట్రానిక్ మీడియా ,స్థానిక కేబుల్ ఛానల్లు, ఎఫ్ఎం రేడియో , ఇతర ఆన్లైన్ మీడియా, బల్క్ ఎస్ఎంఎస్ లు,వీడియో మెసేజ్ లు, సినిమా థియేటర్లలో అడ్వర్టైజ్మెంట్లకు, అలాగే కరపత్రాల ముద్రణకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా ఎంసీఎంసీ ముందస్తు అనుమతిని తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల ప్రసారం కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు 24 గంటలు ముందు ఎం సి ఎం సి కి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచార కరపత్రాలలో తప్పనిసరిగా ప్రచురణకర్త పేరు ,చిరునామా ,ప్రింటర్ పేరు ఉండాలని, ఈ కరపత్రాలు ఎవరికి వ్యతిరేకంగా ఉండకూడదని, అంతేకాక ఏదైనా కులం, మతానికి అనుకూలంగా కానీ, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలు లేకుండా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 127 %ూ% నియమ నిబంధనలను పాటిస్తూ ప్రచురించాలని తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్‌తో అక్రమాలకు పాల్పడిన భాస్కర్ రావుపై విచారణ జరిపించాలి

- **అభివృద్ధి చేసి ఉంటే.. "బహిరంగ చర్చ"కు రా సవాల్ చేసిన**
- **కాంగ్రెస్ జిల్లా నాయకుడు స్కైలాబ్ నాయక్**



**మిర్యాలగూడ ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :**
మిర్యాలగూడ నియోజకవర్గం లో గత పది సంవత్సరాల నుంచి ఎంతో అభివృద్ధి చేశానని ఆవాకులు, చవాకులు పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు చేసిన అభివృద్ధి ఏమి లేదని, అభివృద్ధి చేసి ఉంటే.. బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ భాస్కర్ రావు అభివృద్ధి విషయంలో బహిరంగ చేర్చకు తేదీ, సమయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. భాస్కర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేయించి అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించారు. మిర్యాలగూడలో రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, అధికారుల 150 మంది ఫోన్ టాపింగ్ తో బెదిరించి అక్రమాలకు పాల్పడ్డారని స్కైలాబ్ నాయక్ ఆరోపించారు. ఫోన్ టాపింగ్ తో ఒక డివిజన్ స్థాయి అధికారిని బెదిరించి పనులు చేయించుకున్నారని, ఒక రైస్ మిల్లర్ ను బెదిరించి రూ 2 కోట్లు తీసుకున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ లో 10 సంవత్సరాల నుంచి గుట్కా, ఇసుక, కంకర, మాఫియాలకు పాల్పడి కోట్లాది రూపాయల అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. వైదేహి వెంచర్ లో ప్రభుత్వ భూమి ఉన్న విషయం వాస్తవం.. కాదా..? ఒక బీసీ నాయకుడిని బెదిరించి సంతకాలు పెట్టించుకున్న విషయం వాస్తవం.. కాదా..? అని స్కైలాబ్ నాయక్ ప్రశ్నించారు. భాస్కర్ రావు అవినీతి అక్రమాలపై ఫోన్ ట్యాపింగ్ పై ప్రభుత్వం విచారణ జరిపించాలని ఆయన కోరారు.జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ధీరావత్ స్కైలాబ్ నాయక్ కోరారు. కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు రఘువీర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## వాకర్స్‌ను కలిసిన ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

### -కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించండి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ ఐటిఐ గ్రౌండ్లో ఆదివారం మార్నింగ్ వాకర్స్ ను బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ స్థానిక మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తో కలిసి కలిశారు. మార్నింగ్ వాకింగ్ వచ్చిన వారందరినీ, ఆప్యాయంగా పలకరిస్తూ, వారి మంచి చెడు,అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితోటి కాసేపు క్రీడల్లో పాల్గొని అనంతరం స్థానికి టిఫిన్ సెంటర్ లో అల్పాహారం తీసుకొని పక్కనే ఉన్న టీ స్టాల్ లో వచ్చిన ప్రజలతో కారు గుర్తుకి ఓటు వేసి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని, తదితరులను కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీతు కిరణ్ గారు,సిర్ప రాజు,సుజిత్ సింగ్,సదానంద్,గాండ్ల లింగం, ప్రవీణ్, మహేందర్, నీలగిరి రాజు,అనిల్ వాకర్స్ అసోషియేషన్ పృథ్వి రాజ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## స్నేహ సొసైటీ సేవలు అభినందనీయం




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్స్ సేవలు అభినందనీయమని స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ అన్నారు. ఆదివారం స్థానిక మారుతినగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్స్ ప్రధాన కార్యాలయంలో స్నేహ సొసైటి ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్స్ 32వ వార్షిక సాధారణ సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ స్నేహ సొసైటీ రాబోయే కాలంలో వికలాంగుల సాధికారత కొరకు మరిన్ని పథకాలను చేపట్టి నిర్వహించాలని తెలిపారు. అన్ని కార్యక్రమాలకు ప్రభుత్వ తోడ్పాటు ఉండాలని ఆయన కోరారు. స్నేహ సొసైటీ గత 32 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో మంచి గుర్తింపు పొందింది అని తెలిపారు. రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో అవార్డులు ఆచాయాన్ని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు పూర్తిస్థాయిలో రాక కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఆ ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడడానికి ఒక ప్రణాళిక ద్వారా వనరులను సమకూర్చుకుంటామని తెలిపారు. స్నేహ సొసైటీ అందించే అన్ని కార్యక్రమాలు అందరికీ ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అంతకుముందు స్నేహ సొసైటీ కార్యదర్శి యస్. సిద్దయ్య స్నేహ సొసైటీ వార్షిక నివేదికను సాధారణ సభకు సమర్పించారు. ఈ నివేదికలో 2023 24 సంవత్సరంలో స్నేహ సొసైటీ చేపట్టి నిర్వహిస్తున్న కార్యక్రమాలు కార్యక్రమ నిర్వహణకు నిర్వహించబడ్డ సిబ్బంది, సంస్థ ఆదాయము, వ్యయము, సాధించిన విజయాలను సభకు తెలిపారు. అనంతరం స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ యస్.జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాలకు సంబంధించిన విషయాలను వివరంగా తెలియజేశారు. సీనియర్ ఉపాధ్యాయుడు రమేష్ హెచ్ఐవి ప్రోగ్రాం మేనేజర్ మోహిద్ అహ్మద్, సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ లావణ్య కార్యక్రమాల వివరాలను తెలిపారు. అంధ విద్యార్థులు శకుంతల ఆస్మా తమ మధురమైన పాటలతో ఆకట్టుకున్నారు. కార్యవర్గ సభ్యులు సుధాకర్, జివి రమణ రెడ్డి, తాటి వీరేశం, కోశాధికారిని శివప్రసన్న, శ్యాంసుందర్, పాఠశాల ప్రిన్సిపాల్ యస్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, విమల, మానసిక వికలాంగ విద్యార్థులు, అంధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసపు మాటలనూ ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -ఎంపీ అభ్యర్థిని కాంక్షిస్తూ మండలాల వారీగా పర్యటన
### -ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగరవేద్దాం
### -మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి ఎన్నికల ప్రచారం ను ఈనెల 23న మోతే, నడిగూడెం,మునగాల మండలాలలో నిర్వహించడం జరుగుతుంది అని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కటికం సత్తయ్య గౌడ్ తెలిపారు.ఆదివారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మోతే, నడిగూడెం ,మునగాల మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ.....పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత ఉంది అని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లోకి వెళ్ళాలి అని అన్నారు.ఎండిన పొలాలకు 25 వేల చొప్పున పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.రుణమాఫీ చేయకపోవడం వాళ్ళ రైతులకు కొత్తగా రుణాలు దొరకడం లేదు అని అన్నారు.500 రు. బోనస్ కూడా ఇవ్వడం లేదు అని తెలిపారు.నేడు 40 లక్షల ధాన్యం పండించి దేశానికి నల్లగొండ ధాన్యాగారం అయింది అని తెలిపారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, తొగరు రమేషు, పల్లా నర్సిరెడ్డి, సొసైటీ చైర్మన్లు కందిబండ సత్య నారాయణ, రామ్ రెడ్డి, సీతారాములు, మండల నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, ఎలక వెంకట్ రెడ్డి, అనంతల ఆంజనేయులు, వట్టికుటి చంద్రయ్య, నాగిరెడ్డి, ఉడుం కృష్ణ, పల్సు మన్సూర్, మీక్కిలినేని సతీష్ , ఇంద్ర శేఖర్ రెడ్డి, కొండా వెంకన్న,నలమద నారాయణరావు,దున్న సుధాకర్, రాంబాబు గౌడ్, వీరయ్య, జగ్గయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సంత్ నిరంకారి సేవలు అభినందనీయం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** సంత్ నిరంకారీ సేవలు అభినందనీయమని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు . మానవులు ప్రేమ ప్రీతితో సన్మార్గంలో నడిచి సద్భావంతో మెలగాలన్నదే ఆయన లక్ష్యమని తెలిపారు. సభ్యులు నరసింహారెడ్డి, విద్యాసాగర్, రమాదేవి, శోభ, నిర్మల, అంజలి, రాజేష్, హరీష్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియా మాధ్యమాలను వినియోగించుకోవాలి : నాయిని




**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** తెలంగాణా రాష్ట్రంలో మే 13 న జరిగే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్, హన్మకొండ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ స్థాయి సోషల్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, టి పి సి సి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి నవీన్ పెట్టం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇల్లు, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూపాయలు 10 లక్షల పెంపు పథకం ఏదైనా కాంగ్రెస్ హామని, ప్రజలకు గ్యారెంటీ హామీ అని వారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య విజయమే లక్ష్యంగా వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని, ప్రజా సర్కారును మరో మారు దీవించండి..! మీ అమూల్యమైన ఓటుతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని, వారు పిలుపునిచ్చారు.కార్యకర్తలందరూ ఇప్పడి నుండే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని, ఇప్పడి నుండే సోషల్ మీడియా డివిజన్ కమిటీలు, డివిజన్ అనుబంధ సంఘాల కమిటీలతో సన్నద్ధంగా ఉండాలని,తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, అలాంటి కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపునకు కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు సమన్వయంతో పనిచేయాలని,యువ న్యాయం, రైతు న్యాయం, నారి న్యాయం, శ్రామిక న్యాయం, సమన్యాయం, ప్రచార కమిటీ, సోషల్ మీడియా, మీడియా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి.వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యా మాట్లాడుతూ మ్యానిఫెస్టో లోని 5న్యాయ సూత్రాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని, మహిళా న్యాయంలో భాగంగా కేంద్ర ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం, సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు మహిళలకు అందించటం, మహిళా ఉద్యోగులకు హాస్టల్స్ సంఖ్య రెట్టింపు, మహిళా హక్కుల సాధనకై మహిళల అభివృద్ధి, సాధికారత, చైతన్యం పెంపునకు మేనిఫెస్టో ప్రాధాన్యతను, ఈ అంశాలను ఎప్పట్టికప్పుడు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని,నన్ను మనస్ఫూర్తిగా ఆహ్వానించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు పార్టీలో ప్రతీ ఒక్కరి నుండి వచ్చే సహకారం ఇప్పుడు, ఎప్పుడు ఇలాగే ఉండాలని, దళితులు, మైనారిటీ ఓట్లను మనకు అనుకూలంగా మలచుకోవాలని, దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు ఎప్పుడు కాంగ్రెస్ వైపే ఉంటారు. మీ అందరి సహకారంతో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ వి శ్రీనివాస్ రావు, టిపిసిసి ఎస్సీ డిపార్టుమెంటు కో-ఆర్డి నేటర్ ఏం పి ఆనంద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, ఇనుగాల మానస రాంప్రసాద్, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సోషల్ మీడియా డివిజన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను నిండా ముంచిన అరుణను ఓడించండి

### -గద్వాల్ జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** గత ఎమ్మెల్యే ఎన్నికల్లో బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించి తన సొంత అల్లుడి గెలుపు కోసం వెనక ఉండి కృషిచేసిన డీకే అరుణకు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఈ ఎంపీ ఎలక్షన్లో ఆమెను ఓడించాలని గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య పిలుపునిచ్చారు. ఆదివారం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ లో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీసీ లు చట్టసభలకు రావడం డీకే అరుణకు ఇష్టం లేదని అందువల్లే తన ఓటమికి కారణమైందని ఆమె విమర్శించారు. బీసీలు అధికంగా ఉండే గద్వాల నియోజకవర్గంలో తన గెలుపు సునాయాసంగా ఉండేదని, ఎన్నికలు దగ్గరపడే సమయంలో తన అల్లుడు కృష్ణమోహన్ రెడ్డికి పరోక్షంగా సహకరించి గద్వాల ఎమ్మెల్యేగా కృష్ణమోహన్ రెడ్డి గెలిచేలా అరుణమ్మ కృషి చేసిందని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా కురవ యాదవులు ఏకమై మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ను చిత్తుచిత్తుగా ఓడించి కురుమ యాదవుల సత్తా ఏంటో నిరూపించాలని పిలుపునిచ్చారు. డీకే అరుణ ఎంపీగా గెలిచినా బీసీల అభివృద్ధికి ఏమాత్రం సహకరించదని బీసీలను మరింత పాతాళంలోకి తొక్కుతుందని ఆమె విమర్శించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని కురుమ యాదవులు ఏకమై అరుణమ్మకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలని, ఎన్నికల్లో ఓడించాలని సరిత తిరుపతయే పిలుపునిచ్చారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో కూడా కురువ యాదవులకు వ్యతిరేక కార్యకలాపాల పాల్పడుతూ కురుమ యాదవులను ఎదగకుండా చేస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కురుమ యాదవులు ఐక్యతగా ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కురుమ యాదవుల సత్తా ఏమిటో నిరూపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్, మట్టి ఆనంద్, శివరాములు,పవన్ కుమార్, డోకుర్ శేఖర్, దుబాయ్ కృష్ణయ్య, రేకులపాడు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ కుటుంబానికి అండగా నిలిచిన ప్రజలు



**చౌటుప్పల్ ఏప్రిల్ 21(నినాదం న్యూస్ ):** చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్అసిస్టెంట్ ఊదరి సంజీవ మంగళవారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయన అంత్యక్రియల కోసం గ్రామ ప్రజలందరూ వారికి తోచిన విధంగా ప్రతి ఒక్కరు ఆర్థిక సాయం చేశారు. గ్రామ ప్రజలు చేసిన ఆర్థిక సాయం మొత్తం 56 వేల రూపాయలు మృతుని కుటుంబానికి ఆదివారం గ్రామ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బత్తుల శ్రీహరి, గ్రామ పెద్దలు వల్లబోతు నారాయణ, ఐతరాజు శ్రీనివాస్ ,ఐతరాజు లింగస్వామి, దాసరి లింగయ్య, యువకులు ఊదరి శ్రీనివాస్, రాచకొండ భార్గవ్, వల్లబోతు నరేష్ డాకోజి సతీష్, దాసరి గణేష్, వల్లబోతు సురేష్, జంగం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పార్లమెంటు ఓటర్లు ఒక అవకాశం ఇవ్వండి

### -నిజామాబాద్ ను అభివృద్ధి చేసి చూపిస్తా
### -కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎం పీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న సందర్భంగా నిజామాబాద్ లో నిర్వహించే బహిరంగ సమావేశానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ హాజరు అవుతున్నారని అనంతరం జరిగే బహిరంగ సమావేశానికి వేలాది మంది తరలి వచ్చి, విజయవంతం చేయాలని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు. అదివారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిదులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు ఓటర్లు నాకు ఒక అవకాశం ఇవ్వండని అభ్యర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ అవసరాలకు 200 వరకు ఉచిత విద్యుత్, రు.500లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వైద్య సదుపాయం,ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వం దేశం లో ఎక్కడా లేదు అన్నారు. రాబోయే ఖరీఫ్ లో ఏటా ఎకరానికి 15000 రైతు భరోసా అందిస్తాం, వరి ధాన్యం క్వింటాల్ కు మద్దతు ధరకు అదనంగా 500 అందిస్తాం అన్నారు. ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా ప్రజల సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్నాం అని తెలిపారు. అరవింద్ గత ఐదేళ్ల లో ఎం చేశారో చెప్పిన తర్వాత ఇప్పుడు ఏం చేస్తారో చెప్పాలని సవాలు విసిరారు. జగిత్యాల లో మామిడి మార్కెట్ ఏర్పాటు చేసింది నేనేనని నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ గా గుర్తిస్తాం అన్నారు. అరవింద్ కు ఉన్న అధికారం, పార్టీ నాయకులతో ఉన్న పరిచయాలు తన విలాస వంతమైన జీవితం కోసం ఉపయోగించుకుంటున్నారు అని ఆరోపించారు. ఆత్యంత పని చేయని ఎంపీ గా అరవింద్ కవితను ఆదర్శంగా తీసుకుంటున్నారు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తో బిజెపి కి పోలిక ఏమిటి అని పదేళ్ల పాలనలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అన్నారు. చక్కర కర్మా గారం పునః ప్రారంభించెందుకు సీఎం రేవంత్ రెడ్డీ మంత్రి వర్గ కమిటీ ఏర్పాటు చేశారు. రైతులతో చర్చించినం..ఫ్యాక్టరీ సందర్శించినం వచ్చే ఏడాది డిసెంబర్ లో చక్కర కర్మాగారం పునః ప్రారంభిస్తాం అన్నారు. ఆగస్ట్ నాటికి ఆడబిడ్డలకు నిజామాబాద్ సిటీ బస్సు సౌకర్యం కల్పిస్తాం, నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ గా గుర్తిస్తాం అని తెలిపారు. నిజామాబాద్ లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కలశాల , ప్రభుత్వ ఇంజినీరింగ్ కలశాల, వ్యవసాయ కలశాల ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు. నిజామాబాద్ పార్లమెంటు ప్రజలు ఎం పీ గా తనకు అవకాశం ఇవ్వాలని జీవన్ రెడ్డీ కోరారు.

## 24న రఘువీర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ

### -అత్యధిక మెజార్టీ కోసం పార్టీ శ్రేణులంతా కష్టపడాలి
### -నామినేషన్ సందర్భంగా పార్టీ శ్రేణులతో సన్నాక సమావేశం
### -పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ఈ నెల 24న నల్లగొండలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నామినేషన్ సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ పార్టీ ముఖ్యులతో నిర్వహించిన సన్నాక సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా ఈనెల 24న ఉదయం 10 గంటలకు నల్గొండ పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించుకున్న విధంగా పార్లమెంటు ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ నియోజకవర్గ నుంచి 70 వేలకు పైగా మెజార్టీ తీసుకువస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీని మనమంతా నిలబెట్టుకోవాలన్నారు.ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం పాత, కొత్త అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలో రూ. 800 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశాదని అన్నారు.అత్యధిక మెజార్టీ కోసం పార్టీ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో వచ్చిన ఓట్లను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థలలో పోటీ చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 24న జరిగే నామినేషన్ కార్యక్రమానికి మంత్రులు, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలంతా హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిక్షం యాదవ్ పాల్గొని ప్రసంగించగా పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ పరీక్షలు విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి

### సీపీఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** విద్యార్థులు చదువులతో పాటు సమాజాన్ని చదవాలని అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని సీపీఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటర్ లలో 800 మంది విద్యార్థులు కు నిర్వహించిన మోడల్ ఎంసెట్ - నీట్ పరీక్ష పత్రాన్ని నారాయణ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, సీపీఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్ పరీక్షలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మోడల్ ఎంసెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిర్వహించే పరీక్ష పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలా అనేది కూడా చాలా ఉపయోగమని వీటన్నిటికైనా ఒక అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మోడల్ ఎంసెట్ ఎంతో ఉపయోగం అని అందుకు ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా నాయకత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి అంజలి, రఘురాం , ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఆర్మూర్ మండల అధ్యక్షుడు , నాయకులు నవీన్, శివాజీ, నిత్యశ్రీ, నరేష్, కోటేశ్వర ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** వర్ధన్నపేట ముఖ్యల సమావేశం ఆదివారం డీ కన్వెన్షన్ హాల్ నందు ఏప్రిల్ 23 న సాయంత్రం వర్ధన్నపేట కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరుకానున్నారు. 22న మా అభ్యర్థి నామినేషన్ దాఖలు చేస్తారు.వరంగల్ తూర్పు, పశ్చిమ మీటింగ్ లకు కేటీఆర్ హాజరు అవుతారు.10 ఏండ్లలో బీజేపీ తెలంగాణ కు చేసింది ఏమి లేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజిపేట్ కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయలేదు.పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులనే బీజేపీ కాంగ్రెస్ వాళ్ళు బీ ఫార్మ్ ఇచ్చి పోటీలో ఉంచారు.వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలుస్తున్నాం. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ 23 వ తేదిన జరిగే వర్ధన్నపేట నియోజక వర్గ స్థాయి కార్యకర్త ల సమావేశానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.బిజేపీ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ ఓ భూ కబ్జాదారుడని, వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజక వర్గం చుట్టూ భూములు ఆక్రమించారని,రేపు ఎంపీ గా గెలిపిస్తే పార్లమెంట్ చుట్టూ భూములు అక్రమిస్తాడని ఎద్దేవా చేశారు.ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ ప్రజలు నన్ను భారీ మెజారిటీ తో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ కుడా చైర్మన్లు సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు లేవ్ : ఎంపీ బండి సంజయ్

- ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకే దళారులకు అమ్ముకునే దుస్థితి
- వడ్లు అమ్మిన తరువాత డబ్బులు చెల్లిస్తారో కూడా తెలియని పరిస్థితి
- మేనిఫెస్టో పవిత్ర గ్రంథమన్న కాంగ్రెస్ నేతలారా వాటిని ఎందుకు అమలు చేయడం లేదు?
- ఎకరాకు రూ.14 వేల చొప్పున వెంటనే బోనస్ ఇస్తారా? లేదా?
- కేసీఆర్ స్కూల్లో కాంగ్రెస్ నేతలు ట్రైనింగ్ తీసుకున్నట్లుంది
- ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రూ.2 లక్షల రుణమాఫీ డ్రామాలు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఫైర్



**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్ )**
సర్కార్ నిర్లక్ష్యంవల్లే కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసిపోయాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించకపోవడంవల్లే ఈ దుస్థితి ఏర్పడిందని, వేలాది టన్నుల ధాన్యం తడిసి పోయిందన్నారు. తడిసిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ ఐకేపీ కేంద్రంలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఆరబోసుకున్న రైతులను కలిశారు. వడ్ల కల్లాలను పరిశీలించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వడ్ల కొనుగోలు విషయంలో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ఏకరవు పెట్టారు. '15 రోజులుగా వడ్లను ఇక్కడికి తెచ్చినం. కొనే నాథుడే లేడు. తేమ ఉందంటరు. కొనరు. క్వింటాలుకు 4 నుండి 5 కిలోల చొప్పున తరుగు తీస్తామంటున్నరు. వర్షం పడితే వడ్లపై కప్పడానికి టార్పాలిన్లు కూడా ఇయ్యలేదు. గన్నీ బ్యాగులు, రవాణా ఛార్జీల సంగతి దేవుడెరుగు. అసలు పట్టించుకునే నాథుడే లేడు. ఇదేమని అడిగితే కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్నారు"అంటూ వాపోయారు. అన్ని ఇబ్బందులు భరించి వడ్లను అమ్ముదామంటే కనీస మద్దతు ధర కూడా చెల్లించడం లేదని, 17 నుండి 18 వందల రూపాయల కంటే ఎక్కువ చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసరం కోసం ఎవరైనా వడ్లను అమ్మితే సకాలంలో డబ్బులు కూడా చెల్లించడం లేదని, 15 నుండి నెల రోజులకుపైగా ఎదురు చూడాల్సి వస్తోందన్నారు.రైతుల ఆవేదనను విన్న బండి సంజయ్ వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ హయాంతో పోలిస్తే నరేంద్రమోదీ ప్రభుత్వం కనీస మద్దతు ధరను రెట్టింపు చేశారు. ఎరువుల సబ్సిడీ పేరుతో ఎకరాకు రూ.20 వేల దాకా రైతులపై భారం తగ్గిస్తున్నారు. పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సబ్సిడీలన్నీ ఎత్తేసే ప్రమాదం ఉంది. కనీస మద్దతు ధర చెల్లించే పరిస్థితి కూడా ఉండదు. తద్వారా రైతులపై విపరీతమైన భారం పడే ప్రమాదం ఉంది. కాబట్టి రైతాంగం వాస్తవాలు ఆలోచించి ఓటేయాలని కోరుతున్నానన్నారు.

## వైభవంగా వాల్మీకి ఆవాసంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**జగిత్యాల, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):**
సేవా భారతి ఆధ్వర్యంలోని జగిత్యాల వాల్మీకి ఆవాస నూతన భవనం లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆదివారం ఉదయం 11 గంటలకు ఘనంగా నిర్వహించారు.గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పిస్తూ సంస్కారం తో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవాసంలో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సర ముగింపు సందర్భంగా విద్యార్థుల బంధువులు, పుర ప్రముఖులు తో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం ఆనవాయితీ కాగా అర్చకులు కంజర్ల వేణు మాధవాచారి, రామ కృష్ణ ల నిర్వహణలో సుమారు 200 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. వ్రతం అనంతరం ప్రసాదం, సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం మాట్లాడుతూ సమాజంలో కుల, వర్గ, ధనిక, బీద తారతమ్యం లేకుండా అందరూ సమానమనే సమరసత భావాన్ని పెంపొందించడానికి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహిస్తున్నామన్నారు.సమాజం లోని దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఆవాసం నూతన భవనం నిర్మాణ దశలో ఉందని వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభిస్తామని తెలిపారు. భవన నిర్మాణం పూర్తి కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాస కార్యదర్శి నందేల్లి మదన్ మోహన్ రావు,సభ్యులు డా. శంకర్, అశోక్ రావు,మధుకర్,సంపూర్ణ చారి,వెంకటేశ్వర్ రావు, చంద్రకాంత్, శ్రీనివాస్, హరీష్ ,మల్లేశం, బిజెపి నాయకులు బోగ శ్రావణి,ముదిగంటి రవీందర్ రెడ్డి, ఏ సి ఎస్ రాజు రంగు గోపాల్ పాల్గొన్నారు.

## కంటి చూపును కాపాడుకోవాలి

### -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):**
ప్రతి ఒక్కరూ కంటి చూపును కాపాడుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు చెందిన పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 20 మందికి నిరుపేదలకు ఎమ్మెల్యే ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, మాజీ సర్పంచ్ రమణ రావు,మాజీ ఏ యం సి డైరెక్టర్ తిరుపతి గౌడ్,ఆసుపత్రి సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## చేపల మృతితో ఆందోళన చెందుతున్న మత్స్యకారులు

### -లక్షల్లో నష్టం మమ్మల్ని ఆదుకునే వారు ఎవరు
### -ప్రభుత్వమే ఆదుకోవాలంటున్న మత్స్యకారులు



**జమ్మికుంట, ఏప్రిల్ 21( నినాదం న్యూస్):**
రాష్ట్రం నిప్పుల కొలిమిల ఉండడంతో మనుషులే కాకుండా మూగజీవాలు సైతం విలవిలలాడుతూ మృత్యువాత పడుతున్నాయి.ఎండ తీవ్రతతో మనుషులే కాదు.. నీటిలోని చేపల ప్రాణాలు పోతున్నాయి. ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలోని చెరువులో పెద్ద ఎత్తున చేపలు మృతి చెందాయి. చెరువులో నీటి మట్టం తగ్గడం, పెరిగిన ఉష్ణోగ్రతతో నీరు వేడెక్కి రెండు టన్నులకుపైగా చేపలు మృతి చెందినట్లు టేకుర్తి మత్స్యకారుల అధ్యక్షుడు రుద్రవేని సురేష్ తెలిపారు... సుమారు రూ. 3 లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీగా చేపలు చనిపోవడంతో ఆప్రాంతమంతా దుర్వాసన మొదలైందని అన్నారు.. చెరువులో నీరు ఎండకు ఆవిరైపోతుండగా ఉన్న నీరుని కొంతమంది రైతులు పంట పొలాలు ఎండిపోతున్నాయని నీటిని ఉపయోగించడం ద్వారా పూర్తిగా అడుగంటిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎలాగైనా తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు...ఈ కార్యక్రమంలో రుద్రవేని సురేష్, యామ రాజనర్సు,యామ శ్రీనివాస్, నూనె రవి తదితరులు పాల్గొన్నారు..

## కాలిన చెట్లను సంరక్షించే మార్గాలు అన్వేషించాలి

### -పరిశీలించిన బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్ ):**
తాటివనం కాలిపోవడంతో కల్లుగీసుకుని జీవనోపాధి పొందే గీతకార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.తంగళ్లపల్లి మండలం తాడూర్ ఎల్లమ్మ దేవాలయం వద్ద తాటివనం దగ్ధమైన ప్రదేశాన్ని బీఆర్ఎస్ నాయకులు,గీతకార్మికులతో కలిసి పరిశీలించారు.కాలిన తాటి చెట్లను పరిశీలించి వెంటనే హార్టికల్చర్ వైస్ చాన్స లర్ నీరజ తో ఫోన్లో మాట్లాడుతూ, కాలిన తాటి చెట్లను ఏ మేరకు రక్షించవచ్చు, వెంటనే శాస్త్రవేత్తలను పంపించి కాలిన తాటి చెట్లను పరిశీలించే విధంగా చూడాలని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ, తాటి చెట్లు దగ్ధమై గీతకార్మికుల ఉపాధి పోయిందని వెంటనే వారిని ఆదుకోవాలన్నారు.కాలిన తాటిచెట్లు వర్షాకాలంలోగా చిగురించకుంటే గతంలో నేను బీహార్ రాష్ట్రంలోని పాట్నా నుంచి పొట్టి తాటి విత్తనాలు తెప్పించి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గీతకార్మికులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఇప్పుడు కూడా పొట్టి తాటి విత్తనాలను నా సొంత ఖర్చులతో తీసుకురావడంతో పాటు ఒక వేళ నర్సరీలలో పొట్టి తాటి మొక్కలు దొరికిన కూడా కాలిన తాటి చెట్ల ప్రదేశంలో నాటించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ మానస రాజు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గీతకార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా కళాకారులు చిత్రరంగంలో రాణించాలి

- బండి సంజయ్‌కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్ ):**
హనుమాన్ జయంతి సందర్భంగా పైలం పిలగా సినిమా యూనిట్ చిత్రంలోని హనుమాన్ అనంతం జై చిరంజీవ పాటను ఆదివారం కరీంనగర్ లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యువత, సినీ కళాకారులందరూ తెలుగు సినిమా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు.తెలంగాణ యాస భాష సంస్కృతి తెలుగు సినిమా కి ట్రెండ్ గా మారిందని,ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ సినిమా రంగం లో తమ సత్తా చాటాలన్నారు. 'పైలం పిలగా ' సినిమా వంద శాతం పూర్తిగా కరీంనగర్ లోనే షూటింగ్ జరుపుకోవడం , ఈ సినిమా నిర్మాత, దర్శకుడు, హీరో కరీంనగర్ వాసులే కావడం సంతోషకర విషయమ న్నారు.హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ నిర్మాణంలో రామకృష్ణ బొద్దుల, ఎస్.కె . శ్రీనివాస్ నిర్మాతలు గా ,ఆనంద్ గుర్రం దర్శకత్వం వహించిన పైలం పిలగా చిత్రం పెద్ద సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. మూవీ యూనిట్ కు, చిత్రంలో పనిచేసిన నటీనటులందరికీ బండి సంజయ్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ పైలం పిల్లగా మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. హాస్య భరిత వ్యంగ చిత్రంగా పైలం పిలగా అతి త్వరలో రిలీజ్ కానుందన్నారు. మూవీలో వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ హీరో గా, పరేషాన్ ఫేమ్ పావని కారణం హీరోయిన్ గా నటించారని, ఇంకా ఈ చిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శ్రీను, మిర్చి కిరణ్ తదితరులు నటించారన్నారు. యశ్వంత్ నాగ్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రం లో ఆరు పాటలను రామ్ మిర్యాల, చిత్ర, శ్రావణ భార్గవి ఆలపించారని, కెమెరా సందీప్ బద్దుల, ఎడిటింగ్ రవితేజ కూర్మన, స్టైలిష్ హారిక పొట్ట, లిరిక్స్ ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ ఒడ్నల , సహా నిర్మాతలు గా కృష్ణమసునూరి, రవి వాషింగ్టన్, విజయ్ గోపు వ్యవహరించారని తెలిపారు.

## వెలిచాలకు జీయర్ స్వామి ఆశీస్సులు



**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి.వెలిచాల రాజేందర్ రావు ఆదివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు వేములవాడ విచ్చేసిన చిన్న జీయర్ స్వామి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శీను నివాసంలో బస చేసారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందరు రావు సతీసమేతంగా చిన్న జీయర్ స్వామిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. చేసే ప్రతి పనిలోనూ, వేసే ప్రతి అడుగులోనూ విజయం సాధించాలని దీవిస్తూ చిన్న జీయర్ స్వామి రాజేందర్ రావు దంపతులను ఆశీర్వదించారు.

## ముదిరాజులను బిసిఏ గ్రూపులో చేరిస్తే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం

### తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంపత్



**కరీంనగర్, ఏప్రిల్ (నినాదం న్యూస్ ):**
సీఎం రేవంత్ రెడ్డి మాటలను వెనక్కి తీసుకోవాలని ఈరోజు తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ రజక విలేకరులతో మాట్లాడుతూ బీసీఏ లోని సంచార కులాల రిజర్వేషన్లను ఆర్థికంగా ఎదిగిన కులాల వారు బీసీ ఏ లోని రిజర్వేషన్లను అనుభవించాలనుకోవడం సరైనది కాదని రజకుల భావితరాల భవిష్యత్తును తెలంగాణ ప్రభుత్వం దెబ్బతీయొద్దని గతంలో డి గ్రూప్లో ఉన్న ముదిరాజులను అప్పటి కాంగ్రెస్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం బీసీఏలో చేరిస్తే బీసీఏ లోని కులాల జీవనస్థితిగతులను రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి అప్పటి జీవో 15 రద్దు చేయించానని గతంలోని తెలంగాణ రజక సంఘం హైకోర్టును ఆశ్రయించి ముదిరాజులను ఏ గ్రూపు నుండి కొట్టివేసిన అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామని ఆనాడే చెప్పాము జాతీయ బీసీ కమిషన్ కూడా విన్నవించామని తెలంగాణ ప్రభుత్వం వీరి చేరిక ప్రయత్నాలు విరమించుకోవాలని చదువులకు దూరమై చాకిరేవు బతుకులేదుస్తూ రజకుల తో పాటు అడుక్కుతినే కులాల రిజర్వేషన్లను భంగం కలిగించవద్దని నేను చేస్తున్న ఈ పోరాటంలో ఎవరి ప్రమేయం లేదని కొందరు ముదిరాజు నేతలు నా పేరుతో లక్షలాది రూపాయలు చేతులు మార్చుకున్నారని అన్నారు. ఉండాలన్న ఈ సమావేశంలో జంపాల నరసయ్య నంగునూరు ఎల్లయ్య బిజిగిరి నవీన్ నడిగట్టు రమేష్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట,ఏప్రిల్21(నినాదం న్యూస్):**
హుజరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహాలకు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హాజరై సింగాపూర్, జమ్మికుంట ,తనుగుల, గ్రామలలో నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో వొడితల ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు..

## బిజెపిది దేశభక్తి కాదు దేశద్రోహం

- బండి సంజయ్ ని ఓడించండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్ ):**
ఈరోజు స్థానిక కోతిరాంపూర్ లోని ముకుందలాల్ మిశ్రా భవన్ లో సిపిఎం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ,గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశ భక్తి ముసుగులో ప్రజలను మభ్యపెడుతూ దేశ సంపదను దోచుకుంటున్నారని వాస్తవంగా బిజెపికి దేశభక్తి లేదని మహిళ రెజ్లర్లపై అత్యాచారం యత్నం చేసిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకోలేదని, బిజెపి హయాంలోనీ మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించారని, ఢిల్లీలో 750 మంది రైతుల ప్రాణాలు బలిగొని రైతుల పేరా దొంగ దీక్ష చేస్తున్నారని, ధ్వజమెత్తారు సమగ్రతకు, సమైక్యతకు విఘాతం కలిగించే విధంగా మతోన్మాదాన్ని పెంచి పోషించిందని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజు పెంచుతూ పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలనే ఊడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు ఇలా ఏ విధంగా చూసినా బిజెపికి దేశభక్తి లేదని వారు చేస్తున్నది ముమ్మాటికీ దేశద్రోహమేనని అన్నారు.కరీంనగర్ లో బండి సంజయ్ గెలిచి ఏం అభివృద్ధి సాధించారని, హిందువుగా చెప్పుకుంటూ రాజకీయ పబ్బం గడుపుతున్న బండి సంజయ్ వేములవాడ టెంపుల్ అభివృద్ధికి ఏం నిధులు తీసుకొచ్చారని కొండగట్టు ఆలయ నిర్మాణా నికి ఎన్ని నిధులు తెచ్చారని, కేవలం హిందుత్వం ముసుగులో ప్రజల విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, అతను హిందువులకు కూడా చేసింది ఏం లేదని అభివృద్ధికి ఆటంకంగా ఉన్న బండి సంజయ్ ని, అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్ ని ఓడించాలని, లౌకిక కూటమి అభ్యర్థికి తమ మద్దతు ఉంటుందని, అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్,ఎడ్ల రమేష్,నరేష్ పటేల్, మక్కపల్లి పూజ, నాయకులు గజ్జల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో డాక్టర్ ముక్క నవీన్ కుమారుడు మృతి



**జమ్మికుంట, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్ ):**
అమెరికా లో ఆదివారం రోజున జరిగిన ఒక కారు ప్రమాదంలో హుజురాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యుడు. ముక్కా కృష్ణమూర్తి. మనవడు. డాక్టర్ నవీన్ స్వాతి. ( ఆర్థోపెడిక్ )ల కుమారుడు ముక్కా నివేష్ 20 సంవత్సరాల విద్యార్థి అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కృష్ణమూర్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరు కిరణ్ పర్లపల్లి నాగరాజు పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు కుటుంబ సభ్యులు ఉన్నారు.ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ ముక్క నవీన్ పెద్ద కుమారుడు అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని నివేష్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఎంగేజ్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్ ఒక ప్రకటనలో తమ సంతాపాన్ని తెలిపారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**జమ్మికుంట .ఏప్రిల్ 21,(నినాదం న్యూస్)** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ దానిని వినియోగించుకోవాలని ప్రముఖ సామజిక కార్యకర్త, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు అన్నారు. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వజ్రాయుధమని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీకు నచ్చిన వ్యక్తికీ ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పాలని తెలిపారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలనీ లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేదా దయల్ 100 కాల్ చేయాలనీ అన్నారు. మద్యానికి డబ్బులకు మరే ఇతర బానిసలు కావద్దని, మీకు నచ్చిన మెచ్చిన అభ్యర్థికీ నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్నీ రకాల ప్రణాళికలు ప్రభుత్వం యంత్రాంగం తయారు చేయడం జరుగు తుందనీ, గ్రామాల్లో ఏ పార్టీ వారు వచ్చి ప్రచారం చేసిన వారిని అడ్డుకోకుండా నచ్చిన వారికీ ఓటు వెయ్యాలి రాజు పేర్కొన్నారు. క్రిటికల్ పోలింగ్ ఉన్న పోలింగ్ స్టేషన్ల లో పారామిలటరీ దళాలతో పటిష్టమైన బందోస్తు ఉంటుందని అన్నారు. ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళీ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాల్సి ఉంటుందాన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలనీ అన్నారు. భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెట్టిన సీ - విజిల్ యాప్ ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబందించిన వ్యక్తులు కానీ ఓటు వేయాలని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన, ఎలాంటి నేరపూరిత చర్యలకు దిగిన, ఎన్నికల సంఘం నియమావళికి విరుదంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు యువకులు స్పందించి ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని ఫోటోలు వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలనీ సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ ధర్మారం కు చెందిన నాసం పద్మ, కుమారస్వామి కుమారుడు నాసం రంజిత్, రిషిక ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, 16 వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోయింగ్ స్కిన్ పొందడానికి



సహజ గ్లో ఆరోగ్యకరమైన చర్మం యొక్క ముఖ్యమైన సూచిక. అయినప్పటికీ, బిజీ జీవనశైలి, కఠినమైన పని షెడ్యూల్‌లు, తగినంత నిద్ర లేకపోవడం, సరైన ఆహారం, కాలుష్యం మరియు హానికరమైన సూర్యకాంతి వంటి అంశాలు మీ చర్మాన్ని డల్ మరియు డ్రైగా మార్చగలవు. ఇవన్నీ మీ జీవితంలో భాగమే. మీరు వాటిని దాటవేయలేరు. అయితే, అలోవెరా జెల్ మరియు కొబ్బరి నూనె వంటి ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల మీ చర్మాన్ని అన్ని సీజన్లలో మరియు వాతావరణంలో మెరుస్తూ ఉంటుంది. కలబంద వివిధ చర్మ సమస్యలకు సహజ నివారణ. అలాగే కొబ్బరి నూనె చర్మ ఆరోగ్యానికి అవసరమైన సంతృప్త కొవ్వుల యొక్క అద్భుతమైన సహజ మూలం. కలిసి ఉపయోగించినప్పుడు, అవి హైడ్రేటింగ్ శక్తి. ఈ రెండు స్కిన్ కేర్ కాంపోనెంట్స్ మెరిసే చర్మాన్ని పొందడానికి మీకు ఎలా సహాయపడతాయో ఈ కథనంలో తెలుసుకోండి. కలబంద అలోవెరా, సాధారణంగా ఇంట్లో పెరిగే మొక్కగా, చర్మ సంరక్షణ మరియు జుట్టు సంరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కలబంద అన్ని చర్మ సమస్యలను ఎండిపోకుండా సహజంగా నయం చేయడమే కాకుండా, మీకు శుభ్రమైన మరియు స్పష్టమైన చర్మాన్ని అందిస్తుంది. అలోవెరా జెల్ అనేది మొక్క ఆకుల లోపల కనిపించే స్పష్టమైన జెల్ లాంటి ద్రవం, ఇందులో విటమిన్లు, ఎంజైమ్‌లు, మినరల్స్, కార్బోహైడ్రేట్లు, లిగ్నిన్, సపోనిన్లు, సాలిసిలిక్ యాసిడ్‌లు మరియు అమైనో ఆమ్లాలు వంటి 75 క్రియాశీల పదార్థాలు ఉంటాయి. కాక్టస్ యొక్క కొన్ని చర్మ ప్రయోజనాలను చూద్దాం. సహజ మాయిశ్చరైజర్ కాక్టస్ ఒక సహజ మాయిశ్చరైజర్. ఇది కాంతి మరియు కొవ్వు రహితంగా ఉంటుంది. దీని స్లిమ్ స్ట్రక్చర్ చర్మ కణాలలోకి చొచ్చుకుపోతుంది మరియు పొడి చర్మాన్ని లోపలి నుండి తేమ చేస్తుంది. ఇది మీ చర్మాన్ని మృదువుగా మరియు తేమగా మారుస్తుంది. అదే సమయంలో పొడి మరియు హార్డ్ పాచెస్ పరిగణిస్తుంది. అలోవెరా చర్మంలో తేమను నిలుపుకోవడమే కాకుండా, జిగురుగా కూడా పనిచేస్తుంది. అందువలన చర్మ కణాల పై పొర కలిసి ఉంటుంది. ఫలితంగా మృదువైన మెరిసే చర్మం లభిస్తుంది. సున్నితమైన మరియు జిడ్డుగల చర్మం ఉన్నవారికి ఇది అద్భుతమైన మాయిశ్చరైజర్‌గా నిరూపించబడింది. మీరు పొడి శీతాకాలపు నెలలు లేదా వేసవిలో తేలికపాటి మాయిశ్చరైజర్ కోసం చూస్తున్నట్లయితే, కలబంద మీకు గొప్ప ఎంపిక. సన్ బర్న్ నుండి ఉపశమనం కలిగిస్తుంది కలబందను "బర్నింగ్ ప్లాంట్" అని కూడా అంటారు. ఎందుకంటే ఇది సూర్యరశ్మిని గ్రహించగలదు. కలబంద దాని శోథ నిరోధక మరియు ప్రశాంతత లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కాక్టస్‌లో పాలీశాకరైడ్‌లు ఉంటాయి. ఇది చర్మ పునరుత్పత్తికి మరియు కొత్త చర్మ కణాల ఏర్పాటులో సహాయపడుతుంది. ఇందులో కార్బాక్సిపెప్టిడేస్ అనే పెయిన్ కిల్లర్ కూడా ఉంటుంది. మనం కాక్టస్‌ను ఉపయోగించినప్పుడు ఇది మనకు ఆహ్లాదకరమైన అనుభూతిని ఇస్తుంది.



# జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా పెరగాలంటే

అవని



**ఒత్తైన, పట్టులాంటి, పొడవాటి జుట్టు కావాలని ప్రతి ఒక్క అమ్మాయి కోరుకుంటుంది. దీని కోసం రకరకాల నూనెలు, ప్యాక్‌లు, ట్రీట్మెంట్‌లు ట్రై చేస్తూ ఉంటారు. అయితే ఈ రోజుల్లో లైఫ్‌స్టైల్ మార్పులు, ఒత్తిడి, కాలుష్యం వంటి కారణాల వల్ల.. హెయిల్ ఫాల్ సమస్య ఎక్కువైంది. హెయిర్ ఫాల్ కంట్రోల్ చేయడానికి, జుట్టు ఒత్తుగా పెరగడానికి కొన్ని న్యాచురల్ ప్యాక్స్ సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.**

### కొబ్బరినూనె, కొబ్బరిపాల మాస్క్..



ఒక గిన్నెలో బాగా పండిన అరటిపండు, కొబ్బరినూనె వేసుకొని, మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్ర మాన్ని విడిగా ఒక గిన్నెలోకి తీసుకొని అందులో కొద్దిగా కొబ్బరిపాలు వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని కురులకు బాగా పట్టించి చేతివేళ్లతో కుదుళ్ల వద్ద మర్దన చేయాలి. 20 నుంచి 30 నిమిషాలు ఆరనిచ్చి.. తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండుసార్లు వేస్తే.. జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా ఎదగడమే కాదు.. పట్టులా మృదువుగా మారుతుంది.



**అవిసె గింజలతో..** రెండు స్పూన్ల అవిసె గింజల్లో ఒకటిన్నర కప్పు నీళ్లు వేసి మరిగించాలి. నీళ్లు సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. చల్లారిన పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరి నూనెను చేర్చాలి. హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జుట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ, హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. నెమ్మదిగా మునివేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. అవిసె గింజల్లో కొవ్వులు జుట్టుక పోషణ అందించి.. దృఢంగా మారుస్తాయి.

**కొబ్బరి నూనె గుడ్డు..**

కొబ్బరినూనెలో కోడిగుడ్డులోని పచ్చసొన, చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో కాస్త ఎసెన్షియల్ ఆయిల్ కూడా వేసుకోవచ్చు. ఈ మాస్క్‌ను హెయిర్‌కు ప్యాక్‌లా వేసి ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా ఎదుగుతుంది.

**కలబంద, కొబ్బరినూనె..**

కలబంద గుజ్జు, కొబ్బరినూనె చెంచా చొప్పున తీసుకొని బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమం జుట్టుకు పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో జుట్టు శుభ్రం చేసుకోవాలి.

**మెంతుల ప్యాక్..**

మెంతుల జుట్టుకు పోషణ అందిస్తాయి. మెంతులను పెరుగుతో కలిపి నానబెట్టాలి. రెండు గంటల సమయం తరవాత వాటిని పేస్టులా చేసుకొని జుట్టుకు ప్యాక్‌లా వేయాలి. దీన్ని అరగంట పాటు ఆరనిచ్చి.. మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.



**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## మార్కెట్

# టాల్కమ్ పౌడర్‌తో మహిళ మృతి..

### రూ.375కోట్ల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశం..!




అగ్రరాజ్యం అమెరికాకు చెందిన జాన్సన్ అండ్ జాన్సన్, కెన్వ్యూ కంపెనీలకు కోర్టు భారీ షాక్ ఇచ్చింది. ఆయా కంపెనీలకు చెందిన బేబీ పౌడర్లు వాడడంతో క్యాన్సర్ బారినపడి మృతి చెందిన మహిళ కుటుంబానికి ఏకంగా రూ.375కోట్ల పరిహారం చెల్లించాలని రెండు కంపెనీలను షికాగో కోర్టు ఆదేశించింది. దాదాపు పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కోర్టు తీర్పును వెలువరించింది. థెరీసా గార్షియా అనే 2020లో మహిళ క్యాన్సర్ బారినపడి మృతి చెందింది. ఆమె మృతికి 70శాతం బాధ్యత కెన్వ్యూ కంపెనిదేనని షికాగో కోర్టు న్యాయమూర్తులు స్పష్టం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు మాత్రం జాన్సన్ అండ్ జానన్స్, కెన్వ్యూ పూర్వ సంస్థ క్యాన్సర్ కలిగించే యాస్బెస్టోస్ ఉన్న బేబి టాల్కం పౌడర్‌లను విక్రయించారని బాధిత కుటుంబం ఆరోపించింది. ఈ మేరకు ఆధారాలను కోర్టుకు సమర్పించింది. వాటిని పరిశీలించిన న్యాయస్థానం 30శాతం బాధ్యత జాన్సన్ అండ్ జాన్సన్‌తో పాటు దాని అనుబంధ సంస్థ తీసుకోవాలని ఆదేశించింది. అయితే, తమ ఉత్పత్తుల్లో క్యాన్సర్ కారకాలు లేవని జాన్సన్ అండ్ జాన్సన్ వాదనలు వినిపించింది. తాము వందేళ్లుగా బేబీ పౌడర్‌ను మార్కెటింగ్ చేశామని తెలిపింది. ఇప్పటికే తాము ఆర్థికంగా దివాళా తీశామంటూ కోర్టును తప్పుదోవ పట్టించేందుకు యత్నించింది. కంపెనీ వాదనలను కోర్టు తోసిపుచ్చింది. రెండు కంపెనీలకు 45 మిలియన్ డాలర్లు (భారతీయ కరెన్సీలో దాదాపు రూ.375కోట్లు) పరిహారం చెల్లించాలని ఆదేశించింది. కోర్టు తీర్పుపై బాధితురాలి కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. షికాగో కోర్టు తీర్పును పైకోర్టులో సవాల్ చేయనున్నట్లు జేఅండ్‌జే తెలిపింది. గతంలో పలు కేసులు నమోదయ్యాయని.. అందులో తామే విజయం సాధించామని తెలిపింది. కంపెనీ విక్రయించిన పౌడర్ సురక్షితమేనని కోర్టులో గతంలో తేల్చినట్లు కంపెనీ పేర్కొంది. అయితే, కెన్వ్యూ కంపెనీ మాత్రం స్పందించలేదు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం ఈ బేబీ పౌడర్ విక్రయాలను నిలిపివేసినట్లు కెన్వ్యూ ప్రతినిధులు పేర్కొన్నారు. జాన్సన్ అండ్ జాన్సన్ సైతం 2020 ఉత్తర అమెరికా మార్కెట్ల నుంచి బేబీ పౌడర్లను ఉపసంహరిస్తామని.. 2023 చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా టాల్కం బదులు మొక్కజొన్న గంజి కలిపిన పౌడర్లను విక్రయిస్తామని తెలిపింది.

# ప్రత్యక్ష పన్ను వసూళ్లలో సవరించిన అంచనాలు బ్రేక్..

### వృద్ధిరేటు 17.7 శాతం రికార్డు.. !




గత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లలో గణనీయ వృద్ధిరేటు నమోదైంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వసూళ్లతో పోలిస్తే 2024 మార్చి నెలాఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళు 17.7 శాతం పెరిగాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.19.58 లక్షల కోట్లకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు జరిగాయని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఆదివారం వెల్లడించింది. ప్రధానంగా వ్యక్తిగత ఆదాయం, కార్పొరేట్ ఆదాయం నుంచే నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు జరిగాయని సీబీడీటీ తెలిపింది. దీని ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో సవరించిన బడ్జెట్ అంచనాల కంటే 7.40 శాతం ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరిగాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంతో సవరించిన అంచనాల ప్రకారం ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.13 వేల కోట్లు పెరిగాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.16.64 లక్షల కోట్ల నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.19.58 లక్షల కోట్లకు పెరిగాయి. 2023-24 బడ్జెట్ అంచనాల ప్రకారం తొలుత రూ.18.23 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్నులు వసూలు కావాల్సి ఉండగా, సవరించిన అంచనాల ప్రకారం రూ.19.45 లక్షల కోట్లుగా నిర్ధారించారు. బడ్జెట్ తొలి అంచనాల ప్రకారం 7.40 శాతం, సవరించిన అంచనాల ప్రకారం ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 0.67 శాతం పెరిగాయని సీబీడీటీ పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఐటీ రిటర్న్స్ 22.74 శాతం పుంజుకున్నాయి. 2022-23లో రూ.3.09 లక్షల కోట్ల రీఫండ్స్ జరిగితే, 2023-24లో రూ.3.79 లక్షల కోట్లు రీఫండ్ అయ్యాయి. ఇదిలా ఉంటే స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 2022-23లో రూ.19.72 లక్షల కోట్లు రికార్డైతే, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 23.37 లక్షల కోట్లకు పెరిగాయి. అంటే 2023-24లో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 18.48 శాతం గ్రోత్ రికార్డైంది. స్థూల కార్పొరేట్ పన్ను వసూళ్లు 2023-24 ఆర్థిక సంవత్సరంలో 13.06 శాతం పెరిగి రూ.11.32 లక్షల కోట్లకు వృద్ధి చెందాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.10 లక్షల కోట్లు మాత్రమే. నికర కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.8.26 లక్షల కోట్లు జరిగితే, 2023-24లో రూ.9.11 లక్షల కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. 2022-23తో పోలిస్తే 2023-24లో నికర కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 10.26 శాతానికి పైగా వృద్ధి రికార్డైంది. స్థూల వ్యక్తిగత ఆదాయం పన్ను వసూళ్లలో 24.26 శాతం వృద్ధి రికార్డయింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.9.67 లక్షల కోట్ల వ్యక్తిగత ఆదాయం పన్ను వసూలైతే, 2023-24లో రూ.12.01 లక్షల కోట్లకు చేరాయి. నికర వ్యక్తిగత ఆదాయం పన్ను వసూళ్లు 2022-23లో రూ.8.33 లక్షల కోట్లు జరిగితే 2023-24లో రూ.10.44 లక్షల కోట్లకు చేరాయి. 2022-23తో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో నికర వ్యక్తిగత ఆదాయం పన్ను వసూళ్లలో 25.23 శాతం వృద్ధి రికార్డయింది.

# ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం..



అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా.. చైనాలో అన్ని రకాల మోడల్ కార్ల ధరలు సుమారు 2000 డాలర్ల మేర తగ్గించింది. చైనా తయారీ ఎలక్ట్రిక్ కార్ల ధరలు చౌకగా ఉండటంతో టెస్లా కార్లకు గిరాకీ తగ్గిపోయింది. ఇంతకుముందు అమెరికాలోనూ కార్ల ధరలు తగ్గించిన ఎలాన్ మస్క్ కంపెనీ టెస్లా.. తాజాగా చైనాలోనూ ధరలు తగ్గించింది. టెస్లా కార్లలో అత్యంత ప్రజాదరణ పొందిన %-%మోడల్3 కారు ధర 14 వేల చైనా యువాన్లు (1930 అమెరికా డాలర్లు) తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. టెస్లా మోడల్ 3 కారు ధర 2,31,900 యువాన్లకు తగ్గించినట్లు చైనా టెస్లా వెబ్‌సైట్ పేర్కొంది. అమెరికా డాలర్లతో పోలిస్తే 32 వేల డాలర్లు. అలాగే టెస్లా మోడల్ వై కారు ధర 2,49,900 చైనా యువాన్లు, రెగ్యులర్ వర్షన్ మోడల్ ఎస్ 6,84,900 చైనా యువాన్లు, మోడల్ ఎస్ 8,14,900 చైనా యువాన్లు మోడల్ ఎక్స్ 8,24,900 నుంచి 7,24,900 యువాన్లకు తగ్గించింది. అమెరికాలోనూ మోడల్ వై, మోడల్ ఎక్స్, మోడల్ ఎస్ కార్ల ధరలు 2000 డాలర్లు తగ్గింది. ఇక ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్ అసిస్టెంట్ సాఫ్ట్‌వేర్ ధర 8000 డాలర్ల నుంచి 12 వేల డాలర్లకు తగ్గించారు. 2024 తొలి త్రైమాసికంలో గ్లోబల్ మార్కెట్లో టెస్లా కార్ల విక్రయాలు పడిపోయాయి. గత నాలుగేండ్లలో ఒక త్రైమాసికంలో కార్ల విక్రయాలు పడిపోవడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ చైనాలో టెస్లా తన కార్ల ధరలు తగ్గించడానికి ప్రాధాన్యం ఏర్పడింది. పొదుపు చర్యల్లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా 10 శాతం సిబ్బందిని తగ్గిస్తామని గత సోమవారం ఎలాన్ మస్క్ స్వయంగా ప్రకటించారు. కార్ల విక్రయాలను పెంచుకోవడానికి లాభాలు తగ్గించుకోవడానికి కూడా ఎలాన్ మస్క్ వెనుకాడటం లేదు. ధరల తగ్గింపు వల్ల పలు దఫాలు టెస్లా కార్ల షేర్ పతనమైంది. ఈ ఏడాది 40.8 శాతం మేరకు టెస్లా షేర్ నష్టపోయింది.

# ఫ్రాన్స్ కార్ల సంస్థ సిట్రోన్ ప్రచారకర్తగా ఎంఎస్ ధోనీ..?!




ప్రముఖ ఫ్రాన్స్ కార్ల తయారీ సంస్థ సిట్రోన్ కీలక నిర్ణయం తీసుకున్నది. భారతీయులకు క్రికెట్ ఆరాధ్య దైవంగా ఉన్న జార?ండ్ డైనమెట్ మహీంద్ర సింగ్ ధోనీని ప్రచారకర్తగా నియమించుకున్నట్లు సమాచారం. భారత్‌లో టాటా మోటార్స్, మారుతి సుజుకి వంటి కార్లతో ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల్లో స్టెల్లాంటిస్ గ్రూప్ కంపెనీ సిట్రోన్ పోటీ పడుతున్నది. ప్రజల్లో, కార్ల ప్రేమికుల్లో తమ కార్ల పట్ల మరింత అవగాహన కల్పించేందుకు సిట్రోన్.. తమ ఉత్పత్తుల ప్రచారకర్తగా ఎంఎస్ ధోనీని ఎంచుకున్నది. సిట్రోన్ కంపెనీకి ఎంఎస్ ధోనీ రెండేండ్లపాటు ప్రచారకర్తగా ఉంటారు. ఇందుకోసం ఏటా రూ.7 కోట్లు ఎంఎస్ ధోనీకి సిట్రోన్ కంపెనీ చెల్లించనున్నదని తెలుస్తున్నది. ప్రస్తుతం సాగుతున్న ఐపీఎల్-2024 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)కు ప్రాతినిధ్యం వహిస్తున్న టీం ఇండియా మాజీ సారథి ధోనీ పలు కార్పొరేట్ సంస్థలకు ప్రచారకర్తగా ఉన్నారు. అమిటీ యూనివర్సిటీ, అమ్రపాలి, గల్ఫ్ ఆయిల్, అశోక్ లేలాండ్, డ్రీమ్11, ఓరియో, ఎక్స్పైడ్, అన్ అకాడమీ, ఇండియా సిమెంట్స్, మాస్టర్ కార్డ్ ఇండియా, కాల్గేట్, స్టార్ స్పోర్ట్స్, బిగ్ బజార్, టీవీఎస్ మోటార్స్, మ్యాక్స్ మొబైల్, బూస్ట్, సొనాటా వాచెస్, ఇండిగో పెయింట్స్, ఓరియంట్ సహా పలు సంస్థలకు ప్రచారకర్తగా ఉన్నారు. ఒక్కో సంస్థకు ప్రచారకర్తగా పని చేసేందుకు ఎంఎస్ ధోనీ ఏటా రూ.3.5-6 కోట్ల మధ్య వసూలు చేస్తారని ఆయన సన్నిహిత వర్గాలను ఉటంకిస్తూ ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్ ఒక వార్తాకథనం ప్రచురించింది. 2021లో 54 సంస్థలకు ప్రచారకర్తగా టీవీల్లో కనిపించారని ఆ వార్తా కథనం సారాంశంగా ఉంది.

## దేవునితో సంబంధం కలిగి ఉండాలి



**మంథని టౌన్ ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
క్రైస్తవులు బైబిల్ చదువు తూ ప్రార్థనలు చేస్తూ దేవునితో దగ్గరి సంబంధం కలిగి ఉండాలని విశాఖపట్నం నుండి వచ్చిన దైవజనులు డాక్టర్ జాన్ పాల్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన మూడు రోజుల వార్షిక సభల్లో పాల్గొని వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి కోసం ఎల్లప్పుడూ ప్రార్థనలు చేస్తూ ఉండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ వల్లూరి ప్రభాకర్, మహేష్, అజ్మీర దయ రాజు, మంథని మార్కు, కలువల సామెల్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదానందం తో పాటు తదితరులు పాల్గొన్నారు

## యుద్ధానికి సిద్ధమైన ఆటోలు

**మంథని ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
ఆటో సమస్యల సాధనకై ఈ నెల 24న ఎమ్మార్వో కు వినతి పత్రం, 26న కలెక్టర్ కు వినతి పత్రం, 28న శాసనసభ్యులకు వినతి పత్రం కార్యక్రమాలను విజయవంతం చేయాలని, కమాన్ పూర్ మండలం,రామగిరి మండలం, మంథని మండలంలోని ఆటో డ్రైవర్లను, యూనియన్ నాయకులను కలిసి మాట్లాడడం జరిగినది. అలాగే ఆటో బతుకులు 100 ఎపిసోడ్ల సీరియల్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆటో యూనియన్ల రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, అధికార ప్రతినిధి దార మధు మరియు ఆటో బతుకులు సీరియల్ టీం సభ్యులు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30వ తేదీ నుండి జరుగు 17 పార్లమెంట్ స్థాయి సదస్సులను విజయవంతం చేయాలని, మే 9న మహబూబాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మట్ట నరసయ్య, యాసిన్, రమేష్, పాలపుల్ల ప్రసాద్, దాసరి నవీన్, కట్ల సతీష్, తుంగల రాజు, తోటపల్లి సంతోష్, తుంగల శ్రీనివాస్, బుడిది విష్ణు, సలీం, ఖదీర్, బుక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెటల్ రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తీ పై కేసు




**మంథని ఏప్రిల్ 21( నినాదం న్యూస్):**
మంథని మండలం విలోచవరము గ్రామానికి చెందిన ఎరుకల శంకర్ అనే వ్యక్తి గత మూడు రోజుల క్రితం జెసిబి సహాయంతో పోచమ్మ గుడి నుండి కల్వర్టు వరకు మెటల్ రోడ్డు ను ధ్వంసం చేశారు. ఎస్సీ కాలనీ నుండి మంథని అయ్యగారి చెరువు వరకు మెటల్ రోడ్డు 80 సంవత్సరాల నుండి వాడుకలో ఉంది. సదరు వ్యక్తి రోడ్డు భూమిని తన భూమిలో కలుపుకోవాలని ఉద్దేశంతో జెసిబి తో రోడ్డు తవ్వాడని పంచాయతీ కార్యదర్శి కావ్య ఫిర్యాదు చేశారు. గుంజపడుగు కు చెందిన అశోక్ జెసిబిని పోలీసులు సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంథని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

## పార్లమెంటు ఎన్నికల్లో వంశి కృష్ణ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### -రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు



**గోదావరిఖని ఏప్రిల్ 21 (నినాదం న్యూస్ ):**
మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. గోదావరిఖనిలోని బృందావన్ గార్డెన్లో జరిగిన ఐఎన్టీయూసీ సమావేశాల్లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు లు మంత్రి శ్రీధర్ బాబు ని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ ని లావణ్య నాగరాజులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోల్ బెల్ట్ ప్రాంతంలో అత్యధిక మెజార్టీ తో గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని స్పష్టం చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని శ్రీధర్ బాబు రామగిరి లావణ్య నాగరాజులను కోరారు.

## హనుమాన్ ఆలయంలో హనుమాన్ చాలీసా శ్లోకాల బోర్డు ఏర్పాటు



**గోదావరిఖని ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
అంతర్గాం మండలం లోని పెద్దంపేట్ గ్రామంలోని, భక్తంజనేయ స్వామి ఆలయంలో ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆదివారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యర్థం హనుమాన్ చాలీసా శ్లోకాల బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది,అనంతరం గ్రామంలో పక్షం రోజులుగా హనుమాన్ మాలధారణ లో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు...

# అధికారుల జేబులు నిండుగా మున్సిపల్ ఆదాయం వెలితిగా

- అధికారుల అండతో అక్రమ నిర్మాణాలు
- మున్సిపల్ ఆదాయానికి గండి చోద్యం చూస్తున్నఅధికారులు
- నిర్మాణాలకు అనుమతులు అక్కర్లేదా?






**సుల్తానాబాద్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ పట్టణంలో ఇంటి నిర్మాణాలకు ఎ లాంటి అనుమతి లేకున్న అక్రమ నిర్మాణాలు జో రుగా సాగుతున్నాయి.దీంతో అక్కడ అధికారు ల జేబులు నిండుగా సుల్తానాబాద్ మున్సిపల్ ఆదా యం వెలితిగా కనిపిస్తుంది. వివరాల్లోకెళ్తే... పట్టణంలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణా లతో మున్సిపాలిటీకి భారీ ఆర్థిక నష్టం కలుగు తుందని,పట్టించుకునే నాథుడే లేదని విమర్శ లు వెల్లువెత్తుతున్నాయి.ఇలాంటి అక్రమ నిర్మా ణాల తో మున్సిపల్ అభివృద్ధికి కుచ్చు టోపి పెట్టడమే కాకుండా పట్టణాభివృద్ధి ముందుకు సాగేందుకు అవసరమైన నిధులకు గండి పడు తుందని అనడానికి ఎలాంటి సందేహం లేదు. అధికారులు మౌనం వహించడం వల్లే కోట్ల రూ పాయలు ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, ఉన్నతా ధికారులు సైతం చర్య తీసుకోకపోవడంతో అవి నీతికి అజ్యంపోసినట్టుగా పట్టణంలో అక్రమ ని ర్మాణాలు చేపడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తు న్నా యి. మున్సిపల్ కేంద్రంలో నామమాత్రంగా భవన ఫీజులు మున్సిపాలిటీకి చెల్లించి ఇష్టా నుసారంగా నిర్మాణాలు చేపడుతున్న అధికారు లు చర్యలు తీసుకుపోవడం ఆశ్చర్యానికి గురిచే స్తున్నాయి. దీంతోపాటు నూతనంగా నిర్మిస్తున్న భవనా లకు సెట్ బ్యాగ్ లేకున్నా మున్సిపల్ అ ధికారులు చూచి చూడనట్టు మౌనం ప్రదర్శిస్తూ ఉండడం వెనుక మరేదో కారణం ఉందని ప్రజలు అనుమానిస్తున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారి వి ధుల్లో ఉండగా ఇలాంటి అక్రమాలు ఎలా జరు గుతాయని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తు న్నారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీ వార్డుల్లో అక్రమ నిర్మా ణాలు దర్జాగా నిర్మాణాలు జరు గుతుంటే వాటి వైపు కన్నెత్తి చూచేనాథుడే కరు వయ్యాడు.గతంలో ఇక్కడ పనిచేసిన మున్సిప ల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అక్రమ నిర్మాణాల ని యంత్రణలో భాగంగా భవనాలను కూల్చి వేసి సరికొత్త రికార్డు సృష్టించారు.కమిషనర్ బదిలీ అయిన తర్వాత ఈ అక్రమ నిర్మాణాల ఊసే లే దు. మున్సి పల్ ప్రణాళిక ప్రకారం సేట్ బ్యాక్ వదిలి నూతన భవనాలు నిర్మాణాలు చేపట్టాలి. అలాగే నూతనంగా భవనాలు నిర్మించే యజ మానులకు ప్రణాళిక ప్రకారం నిర్మాణాలు జరిగే లా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుం ది. గతంలో ఎన్ని భవనాలు నిబంధనలకు విరు ద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టారో తెలుసుకో వాల్సిన బాధ్య త అధికారులపై ఉంటుంది. ఇ లా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న సంబంధిత అధికారులదృష్టికి తీసుకుపోవడంలో అలసత్వం ఏమిటో అర్థంకాక అనుమానాలు కలుగుతున్నా యి. ఇంత జరుగు తున్న అధికారుల వ్యవహార శైలి మారక పోవడం ప్రజలకు అంతు పట్టడం లే దు.ఇప్పటికైనామున్సిపల్అధికారులుస్పందిం చి అనుమతులు లేని భవనాలను,అక్రమ కట్ట డాలను అడ్డుకట్ట వేసి,సుల్తానాబాద్ మున్సిప ల్ ను అభివృద్ధి పదం లో ముందుకు సాగేందు కు కృషి చేయాలని ప్రజలు,మేధావులు కోరుతు న్నాను.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన తాజా మాజీ సర్పంచ్ పొట్యాల..!




**గోదావరిఖని ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పొట్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజ వెంకటేష్ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ గత బిఆర్ఎస్ పాలనలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత సర్పంచ్ నీరజ వెంకటేష్ ది. ఇదే క్రమంలో ఇంకా గ్రామ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే జరుగుతుందని , ఇందులో భాగంగా రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కోసం 30 సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రజల దీవెనతో ఇప్పుడు ఎమ్మెల్యే ఎమ్మెల్యేగా గెలుపొందిన మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ తోనే అభివృద్ధి సాధ్యమని నీరజ వెంకటేష్ అన్నారు.అలాగే ఎమ్మెల్యేతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకొని గ్రామ అభివృద్ధి కోసం నీరజ వెంకటేష్ అనుచరులు సుమారు 100 మందితో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుహనుమాన్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పెండ్యాల మహేష్, కొత్తపల్లి రాజు సమక్షంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చేతుల మీదుగా సర్పంచ్ నీరజ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలంలో పెద్దపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని అధిక మెజార్టీతో గెలిపించాలని యువకుడు, ఉత్సాహవంతుడు వంశీ అని అన్నారు. వంశీ గెలిస్తే పెద్దపల్లి జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గాదె సుధాకర్, కిరణ్ గౌడ్, బరపటి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు బెంబడి శ్రీహరి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణపురం మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
పర్వతగిరి మండల పరిధిలోని నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర యకాంతం, జమాల్ పురం గ్రామానికి చెందిన ఐనవోలు గుడి మాజీ డైరెక్టర్ బండి సాయిలు,సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై ఆదివారం వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి కంటికి రెప్పలా కాపాడుకుందాం, అలాగే మీరు కష్టపడి రాబోయే ఎలక్షన్లలో వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల కుటుంబాలకు రూ.22వేల ఆర్థిక సహాయం



**కేసముద్రం ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
కష్టకాలంలో ఆదుకునే వాడే నిజమైన స్నేహితులని నిరూపించారు బాల్యమిత్రులు. కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన కాసాని రాధిక ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. ఇదే గ్రామానికి చెందిన దాసరి రాధిక తండ్రి ఉప్పలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాసాని రాధిక, దాసరి రాధిక లు కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్ లో 2007-08లో టెన్త్ బ్యాచ్ కు చెందినవారు. ఈ రెండు కుటుంబాలు కష్టకాలంలో ఉండడంతో వారికి సహాయం అందించేందుకు క్లాస్ మెట్లు విరాళాలను సేకరించారు. ఈ మేరకు ఆదివారం ఈ రెండు కుటుంబాలకు రూ.11,016 చొప్పున రూ.22,032లను ఆ బ్యాచ్ కు చెందిన మిత్రులు దాసరి అశోక్, నాగెల్లి సుధీర్ లు అందజేశారు. స్నేహితుల కోసం సహాయం చేయడానికి పలువురు గ్రామస్తులు అభినందించారు.

# కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం!





### -మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు
### -కార్మికుల కోసం పోరాడే యూనియన్ ఐఎన్టియుసి మాత్రమే

**గోదావరిఖని ఏప్రిల్ 21(నినాదం న్యూస్):**
ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐ ఎన్ టి యు సి మహా సభ, పెద్దపల్లి పార్లిమెంట్ సన్నాహక సభ సింగరేణి వ్యాప్తంగా వచ్చిన కార్మికులతో కిక్కిరిసి పోయింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ , మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ , నగర మేయర్ భంగి అనిల్ కుమార్ లు మాట్లాడాతు కోల్ బెల్ట్ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక లోకం టిఆర్ఎస్ కి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీనీ భారీ మెజారిటీ తో గెలిపించారని అదే విధంగా రాబోయే పార్లిమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ భారీ మెజారిటీ తో గెలిపించాలని స్థానికంగా ఉన్న పెద్దపల్లి పార్లిమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కాక ఆశయాలతో వస్తున్నారని వారిని ఆదరించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని కావాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే సింగరేణి కి కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేశామని .అనేక రోజులుగా పెండింగ్ లో ఉన్న 35 -40 వయోపరిమితి సమస్య పరిష్కరించామని ,రామగుండం లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కోసం కృషి చేశామని , కార్మికులు చెల్లించే పి ఈ ఆర్ కె ఎస్ మీద ఐటీ యాజమాన్యమే భరించెల కృషి చేస్తామని. కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ వేతనాల అమలు , రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదల కోసం కృషి వంటి అనేక కార్యక్రమాలు చేస్తామని.కార్మికుల కోసం నిరంతరం పోరాడే యూనియన్ కేవలం ఐ ఎన్ టి యు సి మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమానికి సెంట్రల్ నాయకులు , బ్రాంచ్ నాయకులు , అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ నాయకులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్.సీ.ఏ క్రికెట్ క్యాంప్ కి సెంటినరీ కాలనీ విద్యార్థులు



**రామగిరి ఏప్రిల్ 21 నినాదం న్యూస్:**
సెంటినరీ కాలనీ కి చెందిన పలు పాఠశాలల విద్యార్థులు క్రికెట్ క్యాంప్ కి ఆదివారం తరలి వెళ్ళారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్.సి.ఏ) ఆద్వర్యం లో ప్రతి జిల్లా లో ఒక సమ్మర్ క్రికెట్ క్యాంప్ ఏర్పాటు చేశారు. దీని లో భాగంగా పెద్దపల్లి జిల్లా కి చెందిన క్యాంప్ ని గోదావరిఖని జీఎం కాలనీ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారు. హెచ్.సి.ఏ అధ్యక్షులు అర్షనపల్లి జగన్ మోహన్ రావు, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమరావు , ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, ఆద్వర్యం లో కోచ్ కిరణ్ కుమార్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. సెంటినరీ కాలనీ కి చెందిన పల్లె సాక్షిత్ రావు, వరుణ్, హర్ష వర్ధన్, విన్ను, శశాంక్, అర్జున్ రాజ్,జాగృత్, లక్ష్మిరాజ్, సాత్విక్, ఆవేజ్ బేగ్ ఈ క్యాంప్ లో శిక్షణ కి వెళ్ళారు. మే 20 వ తేదీ వరకు క్యాంప్ ను గోదావరి ఖని లో నిర్వహిస్తారు.

## పిచ్చి కుక్క వీరంగం పలువురికి గాయాలు

**సుల్తానాబాద్, ఎప్రిల్ 21 (నినాదం న్యూస్) :**



పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో ఆదివారం పిచ్చి కుక్క వీరంగం సృష్టిం చింది.ఈ మేరకు శ్రీ రామ్ అనే బాలునితోపాటు మరి కొందరి పై దాడి చేసింది.శ్రీ రామ్ తల,ఇత ర చోట్ల తీవ్రంగా గాయ పరిచింది.శ్రీ రామ్ను చి కిత్స నిమిత్తము సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి వరంగల్ కు మెరుగైన చికిత్స కు తరలించారు.కాగా న ర్సాపూర్ గ్రామం లో పిచ్చి కుక్కల బెడద ఉం దని వాటి నుండి రక్షించాలనీ గ్రామస్థులు కో రారు.

## యువతకు చదువే ఆయుధం..

### -బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష....




**సుల్తానాబాద్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
యువతకు చదువే ఆయుధం అని పెద్దపల్లి బి ఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పిలుపుని చ్చారు.ఈ మేరకు ఆదివారం సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామంలోని పబ్లిక్ రీ డింగ్ రూమ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కొడం అజయ్ యువతను ముందుకు నడిపిస్తూ విద్యార్థులు ఎంతోమంది ప్రయోజకులు కావాలని కలలుగానే వారిని వారి కలలను నెరవేర్చడం కోసం గ్రామం లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. అలాగే యువతకు చదువే ఆయుధం అని అం టూ సిటీలో ఎక్కడా లేని గ్రంథాలయాన్ని కదం భాపూర్ లో ఏర్పాటు చేసినందుకు మాజీ సర్పం చ్ కి ధన్యవాదాలు తెలిపారు.



## కాంగ్రెస్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చింది

### కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నది ఉన్నది ఊడ గోట్ట డానికి కాదని కాంగ్రెస్ వస్తే ఇంకొదో మేలు చేస్తారని ఆశపడి ఓట్లు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తోందని ఉద్దరిస్తారను కుంటే ఉన్నది ఊడగొడుతున్నారని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కొత్తపల్లి గ్రామపంచాయతీ గ్రామ బీఆర్ఎస్ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. డిసెంబర్ 9న రైతు రుణ మాఫీ 2లక్షలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆగస్టు 15 అనడమేంటని ప్రశ్నించారు. యాసంగి పంటకు 500ల భోనస్ ఇస్తామని ఇప్పుడు వచ్చే పంట నుంచి ఇస్తామని మాట దాట వేస్తున్నారని దుయ్యబట్టారు.రైతుభరోసా ద్వారా 15000, మహిళలకు 2500ల సాయం, 500 లకే సిలిండర్, రైతు కూలీలకు 12000ల సాయం వంటి హామీలను కాంగ్రెస్ నెరవేర్చడం లేదన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రజలు నట్టేట మునిగారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉండదని.. సీఎం రేవంత్ రెడ్డి కిందకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నోళ్లే నీళ్లు తేవడం ఖాయమని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు.ఐదేళ్ల కాలంలో బండి సంజయ్ ఎంపీ అయ్యాక పార్టీ కోసమే పని చేశారని ఎన్నడూ ప్రజల బాగోగులు పట్టించుకోలేదని అన్నారు. ప్రజల మనోభావాలతో బండి సంజయ్ రాజకీయం చేస్తున్నారని గత పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ కి ఓట్లు వేసి ప్రజలు ఇప్పుడు తిప్పల పడుతున్నారని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోదన్నను గెలిపిస్తే ప్రజల సమస్యలపై సంక్షేమ పథకాల అమలు కోసం పార్లమెంటు లో కొట్లాడుతారని.అదే బండి సంజయ్ కి ఓట్లేస్తే ప్రజలకు సంక్షోభం తప్పదన్నారు.ఏనాడూ కూడా బండి సంజయ్ పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై మాట్లాడలే దన్నారు. నిత్యం ప్రజల సంక్షేమం.అభివృద్ధి కోసం ఆరాటపడే బోయినపల్లి వినోదన్ననే ఎంపీగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ,మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు జమీలోద్దీన్, కౌన్సిలర్లు మొండయ్య, వేణుగో పాల్, రాంబాబు, సత్యనారాయణ రెడ్డి,విజయ రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఫక్రోద్దీన్,ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు



గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ , ఎస్ కె. బాబా,సుధాకర్,వెంకట్ రెడ్డి, కొాము రయ్య, రుద్ర రాదా, మహేశ్వరీ, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**బండి సంజయ్ ఎంపీగా ఉండి బడి తేలేదు గుడి తేలేదు : బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్**

కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ బడి తేలేదు గుడి తేలేదని ఐదు సంవత్సరాలు ఎంపిగా నియోజకవర్గం అభివృద్ధి మాట దేవుడెరుగు ఆలయాల అభివృద్ధికోసం ఐదు రూపాయలు తేలేదన్నారు బిఆర్ఎస్ అభ్యర్థి బి వినోద్ కుమార్ విమర్శించారు.నేడు ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమారు కొత్తపల్లిలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా తీసుకోవల్సిన చర్యల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణకు 23 నవోదయ పాఠశాలలు రావల్సి ఉంటే పదేళ్ళ బిజెపి పాలనలో ఒకటంటే ఒక్క నవోదయ పాఠశాలకూడా రాలేదని విమర్శించారు. నవోదయ పాఠశాల ఎందుకు తీసుకురాలేదం టూఓట్లకోసం వచ్చే బండిసంజయ్ ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎంపి పదవి ఏమైన బండి కోసం తీసుకువచ్చారా ఎమ్మెల్యేగా ఓడిపోతే ఎంపిగా పోటీ చేసేందుకు కరీంనగర్ ఎంపి పదవి పునరావాసమా అంటూ నిలదీశారు. అయితే 2019లో ఓడిపోవడంతో ట్రిపుల్ ఐటికూడా రాకుండా పోయిందన్నారు. కరీంనగర్ఎంపీ గా వినోద్ కుమార్ గెలిస్తే ఎమ్మెల్యే తాను రాష్ట్రంలో ఎంపిగా వినోద్ కుమార్ పార్లమెంట్ లో పోరాడి డబుల్ ఇంజన్ లా పనిచేసి నిధులు తీసుకువస్తామన్నారు. దీంతో కరీంనగర్ అభివృద్ధి లో పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాజీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్ సీనియర్ నాయకులు బండ గోపాల్ రెడ్డి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.



## నన్ను ఓడించేందుకు

# కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

- అందుకే ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించలేదు
- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కారణం ముమ్మాటికీ బీఆర్ఎస్‌దే
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్




**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** తనను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై కుట్రలు చేస్తున్నాయని, అందులో భాగంగానే నామినేషన్ల పర్వం ప్రారంభమైనా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ఇంతవరకు ప్రకటిం చలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కారణం ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొన్న బండి సంజయ్ నాటి మంత్రి కేటీఆర్ తాను ప్రతిపాదించిన కొన్ని కంపెనీల వద్దే యార్న్ కొనుగోలు చేయాలని షరతు పెట్టడంతో అధిక ధరకు యార్న్ కొనుగోలు చేసిన నేతన్నలు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. యార్న్ కొనుగోలులో అక్రమాలపై విచారణ జరపాలని సవాల్ విసిరారు. ఈరోజు సిరిసిల్ల విచ్చేసిన బండి సంజయ్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నుండి టౌన్ మొత్తం తిరుగుతూ శాంతినగర్ హనుమాన్ ఆలయ సమీపం వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధూమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బండి సంజయ్ తోపాటు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపీ తదితరులు హాజర య్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. రాముడంటే భక్తి ఉండాలి తప్ప బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లకు రాముడి పేరు వింటేనే భయం పట్టుకుంది. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనేటోళ్లను ఏమనాలె వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. మహాలక్ష్మీ పథకం కింద మహిళల అకౌంట్లో నెలనెలా రూ.2500లు ఎందుకు వేయడం లేదు రూ.4 పెన్షన్, రైతు భరోసా, పేదలకు ఇండ్లు ఎందుకు ఇవ్వ లేదు? బీఆర్ఎస్ పార్టీ గుడిని మింగితే కాంగ్రెస్ గుడిలో లింగాన్ని కూడా మింగే టైపు కేసీఆర్, కేటీఆర్ జిల్లాకు వస్తుంటే బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేసి గృహ నిర్బంధానికే పరిమితం చేసేవారని, ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలు కు పంపినా వెనుకాడలే. గత ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై పోరాడి కేసీఆర్ మెడలు వంచిన. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడిన. వాస్తవాలు ఆలోచించండి. దేశం కోసం అహర్నిశలు కష్టపడుతున్న మోదీకి మద్దతివ్వండి. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని వంద శాతం పోలింగ్ జరిగేలా చూడండి. పువ్వు గుర్తుపై ఓటేసి బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నానన్నారు.

## అమలుకు సాధ్యం కాని హామీలిచ్చిన కాంగ్రెస్

### పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** అమలు చేయడానికి సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిండా ముంచిందని పెద్దపల్లి పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ఆదివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించి అనంతరం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ముందు గత ప్రభుత్వాలు విద్యా, వైద్యం, వ్యాపారం, ప్రయాణం, రైతాంగ వ్యవస్థలను పూర్తి స్థాయిలో భ్రష్టుపట్టించారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌లో గత కొన్ని సంవత్సరాలుగా కాక కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు.వేల కోట్లు ఉన్న పారిశ్రా మికవేత్తలను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే వీకెండ్ లో వచ్చి వెళ్తారు తప్ప వారి వలన ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం శూన్యమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,నాయకులు సిద్ధంశెట్టి సాజన్, సత్యనారాయణ, మోహిత్, శ్రావణ్, జిల్లపల్లి వెంకటస్వామి,ప్రమీలా గౌడ్,గణేష్ గౌడ్,7మండలాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రఘునందన్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం



**హైదరాబాద్ ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**పార్లమెంట్ మెదక్ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించాలంటూ పటాన్ చెరు లో బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 113వ డివిజన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కే సుజాత ఆధ్వర్యంలో ఆదివారం గౌతంనగర్ కాలనీలో భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. దేశానికి మరోమారు మోడీయో ప్రధానికావాలని దానికి గాను తమ అమూల్యమైన ఓటు కమలం గుర్తుకేవేసి బీజేపిని గెలిపించాలంటూ కరపత్రాలను పంచిపెట్టారు.

# ఆపరేషన్ చబుత్రా!

## పోలీసులు యువకులకు కౌన్సిలింగ్!




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం అర్ధరాత్రి పోలీసులు ఆపరేషన్ చబుత్రా నిర్వహించారు. ఇందులో భాగంగా అర్ధరాత్రి దాటిన తర్వాత పట్టణంలో రోడ్లపై బైకులపై తిరుగుతూ అసాంఘిక చర్యలకు పాల్పడుతున్న యువకులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. 75 మంది యువకులను అదుపులోకి తీసుకొని, ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సదయ్య మాట్లాడుతూ, అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరు కూడా అనవసరంగా రోడ్లపై తిరగవద్దని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎవరైనా మెడికల్ ఎమర్జెన్సీ ఉంటే తప్ప మిగతా సందర్భాలలో యువకులు బయటకి వస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చాలామంది యువకులు తమ బైకులకు నెంబర్ ప్లేట్ లేకుండానే వాహనాలను నడుపుతున్నారని అటువంటి బైక్లను అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. వాహనాలను స్పీడుగా డ్రైవ్ చేస్తూ ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అటువంటి వారిని నిరోధించడానికి ఆపరేషన్ చబుత్రా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సిఐ సతీష్ రబ్బేనా సీఐ చిట్టిబాబు,వాంకిడి సిఐ శ్రీనివాస్, ఆసిఫాబాద్ రెబ్బేనా,వాంకిడి, కెరమెరి ఎస్ ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా నినాదం

## ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్న...

# ఆరోజు వచ్చేసింది...

అందాల రాక్షసితో తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ లావణ్య త్రిపాఠి. అతి తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకుల దగ్గరై తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంది. అందం, అభినయంతో కట్టిపడేసింది. సహజమైన నటనతో ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత తెలుగులో పలుల్లో కనిపించింది. కానీ లావణ్య నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేదు. వరుసగా నిరాశ పరచడంతో ఆఫర్స్ కూడా రాలేదు. అందాల రాక్షసి తో తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ లావణ్య త్రిపాఠి. అతి తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకుల దగ్గరై తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంది. అందం, అభినయంతో కట్టిపడేసింది. సహజమైన నటనతో ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత తెలుగులో పలు ల్లో కనిపించింది. కానీ లావణ్య నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేదు. వరుసగా నిరాశ పరచడంతో ఆఫర్స్ కూడా రాలేదు. కొన్నాళ్లు లకు దూరంగా ఉండి వెబ్ సిరీస్ చేసింది. ఇక గతేడాది మెగా హీరో వరుణ్ తేజ్ తో తన ప్రేమ విషయాన్ని బయటపెట్టింది. దాదాపు ఏడేళ్లుగా ప్రేమలో ఉన్న గతేడాది నవంబర్ 1న ఇటలీలో ఇరు కుటుంబసభ్యుల సమక్షంలో వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత కూడా సినీ కెరీర్ కొనసాగిస్తుంది. ఇటీవల మిస్ పర్ఫెక్ట్ వెబ్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తుంది. తాజాగా లావణ్య షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. పింక్ కలర్ చీరకట్టి.. మ్యాచింగ్ చెవి దిద్దులు పెట్టుకుని చిరునవ్వుతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. చీరకట్టులో లావణ్య ఎంతో సంతోషంగా కనిపిస్తూ మరింత అందంగా కట్టిపడేస్తుంది. అలాగే ఆసక్తికరర క్యాప్షన్ రాసుకొచ్చింది. ఫోటోస్ షేర్ చేస్తూ చిన్ననాటి జ్ఞాపకాలు, అమ్మ పింక్ చెవి దిద్దులు ధరించాను. నేను ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు వచ్చింది. ఇక పై ఇవి నావే అంటూ చాలా సంతోషంగా లావణ్య త్రిపాటి కామెంట్ పెట్టింది. తల్లి చెవి దిద్దులు పెట్టుకుని మురిసిపోతుంది లావణ్య.





## 'గుంటూరు కారం'

# 100 డేస్..



సూపర్ స్టార్ మహేశ్ బాబు 'గుంటూరు కారం' సినిమా 100 రోజులాడింది. మీరు సరిగానే విన్నారు. ఈ సంక్రాంతికి థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం... మిడ్ నైట్ షో నుంచే మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. దీంతో అనుకున్న దానికంటే కాస్త జనాలు తక్కువగానే వెళ్లారు. ఓవరాల్‌గా యావరేజ్ అనిపించుకున్న ఈ చిత్రం.. ఏకంగా రెండు థియేటర్లలో 100 రోజుల పాటు ఆడింది. నిన్నటితో ఈ మార్క్ చేరుకుంది. సినిమా హిట్ అయితే చాలు, వీకెండ్ వరకు థియేటర్లలో ఉంటే చాలు అనుకునే ఈ రోజుల్లో.. మహేశ్ 'గుంటూరు కారం' 100 రోజులాడిందంటే గ్రేట్ అని చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్ చిలకలూరిపేటలోని వెంకటేశ్వర థియేటర్, కర్ణాటక ముల్బాగల్?లోని నటరాజ థియేటర్లలో ఈ మార్క్ చేరుకుంది. బ్లాక్ బస్టర్ మూవీకి తప్పితే మిగతా వాటిని జనాలు లైట్ తీసుకుంటున్నారు. అలాంటిది 100 రోజుల పాటు మహేశ్ చిత్రానికి ప్రేక్షకులు వచ్చారా అంటే సందేహమే. ఫ్యాన్సే ఈ సినిమాని బలవంతంగా ఆడించారనేది మిగతా హీరోల ఫ్యాన్స్ అంటున్నారు. 'గుంటూరు కారం' సినిమాలోని 'కుర్చీ మడతపెట్టి' పాటని కూడా రిలీజైనప్పుడు ఘోరంగా ట్రోల్ చేశారు. కానీ ఇప్పుడదే పాట 200 మిలియన్ల వ్యూస్ సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఇప్పుడు సినిమా కూడా 100 రోజులకు పైగా ఆడి అరుదైన ఘనత సాధించిందని చెప్పొచ్చు. ఒకవేళ డైరెక్టర్ త్రివిక్రమ్ ఇంకాస్త ఇంట్రెస్ట్ తీసుకుని సినిమా తీసుంటే మరిన్ని రికార్డులు బ్రేక్ అయ్యేవేమో?

# చెలివొంపులలో పడి అల్లాడే హృదయాలు..

## నెరజాణ నడుమందానికి అందమే దాసోహమే...

తెలుగులో స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తుంది వర్ష బొల్లమ్మ. తమిళంలో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో క్రేజీ ఆఫర్స్ వచ్చాయి. జాను లు మెరిసింది ఈ బ్యూటీ. ఆ తర్వాత మిడిల్ క్లాస్ మెలోడీస్ తో ఆకట్టుకుంది. అలాగే తమిళంలో విజయ్ సేతుపతి నటించిన విజిల్ చిత్రంలో చిన్న పాత్ర పోషించింది. తెలుగులో స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తుంది వర్ష బొల్లమ్మ. తమిళంలో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో క్రేజీ ఆఫర్స్ వచ్చాయి. జాను లు మెరిసింది ఈ బ్యూటీ. ఆ తర్వాత మిడిల్ క్లాస్ మెలోడీస్ తో ఆకట్టుకుంది. అలాగే తమిళంలో విజయ్ సేతుపతి నటించిన విజిల్ చిత్రంలో చిన్న పాత్ర పోషించింది. తెలుగులో మాత్రం వరుసగా హీరోయిన్ గానే కనిపిస్తుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే వర్ష... తాజాగా షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. బ్లాక్ కలర్ శారీ విత్ రెడ్ బ్లౌస్.. ఉంగరాల జుట్టుతో అందంతోనే మయ చేసింది. నడుమొంపు లతో ఈ సొగసరి అందరినీ కవ్వించేసింది. ప్రస్తుతం వర్ష షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట వైరలవుతుండగా.. క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.



తెలుగులో వర్షకు బాగానే ఆఫర్స్ వస్తున్నాయి. ఇటీవలే సందీప్ కిషన్ సరసన భైరవకోన తో సూపర్ హిట్ అందుకుంది. వర్ష బొల్లమ్మ.. రాజా రాణి లో నజ్రియా నజీమ్ డైలాగ్ తో డబ్స్మాష్ వీడియోలతో గుర్తింపు తెచ్చుకుంది. అలాగే ఈ బ్యూటీ కొంచెం నజ్రియా మాదిరిగానే ఉంటుంది.

# 'గిల్లీ' రీ రిలీజ్‌తో బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టిన విజయ్

సూపర్ స్టార్ దళపతి విజయ్, త్రిష కృష్ణన్ ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం 'గిల్లీ' . టాలీవుడ్ ఆల్ టైం బ్లాక్ బస్టర్‌గా నిలిచిన మహేష్ బాబు 'ఒక్కడు' సినిమాకు రీమేక్‌గా తమిళంలో ఈ సినిమా వచ్చింది. 2004 ఏప్రిల్17న విడుదలైన ఈ చిత్రం తమిళనాడులో బ్లాక్ బస్టర్‌గా నిలువడమే కాకుండా విజయ్ ఆల్ టైం బ్లాక్ బస్టర్ చిత్రాలలో ఒక్కటిగా ఈ సినిమా చోటు సంపాదించుకుంది. అయితే ఈ సినిమా విడుదలై 20 ఏండ్లు పూర్తయిన సందర్భంగా విజయ్ అభిమానులు రీ రిలీజ్ ప్లాన్ చేయలని కోరగా.. చిత్రయూనిట్ స్పందించి ఏప్రిల్ 20న తమిళనాడుతో పాటు.. ఓవర్సీస్‌లోనూ భారీ ఎత్తున రీ రిలీజ్ చేశారు. అయితే దాదాపు 800 థియేటర్లలో ఈ మూవీని మళ్లీ విడుదల చేయగా.. నిన్న ఒక్కరోజే రూ.10 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. దీంతో తమిళనాడులో విజయ్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. రీ రిలీజ్ సినిమాతోనే ఈ రేంజ్‌లో వచ్చాయి అంటే విజయ్ నటిస్తున్న తాజా చిత్రం గోట్ (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)కు ఏ రేంజ్‌లో కలెక్షన్లు వస్తాయో అని ఫ్యాన్స్ తెగ చర్చించుకుంటున్నారు. ఇక గోట్ సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాకు వెంకట్ ప్రభు ,దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇక రీసెంట్‌గా సినిమా తేదీని కూడా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను సెప్టెంబర్ సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741